SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

శేషగిరిరావు, ఆంధ్ర, 1903-

దుర్గావతి

కాకినాడ, 1927

Record no. 516

Śēṣagirirāvu, Āṃḍra, 1903-

Durgāvati

Kākināḍa, 1927

Record no. 516

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శేషగిరిరావు, ఆంధ్ర, 1903-

దుర్గావతి : చారిత్రక నాటకము / గ్రంథకర్త ఆంధ్ర శేషగిరికవి.- 1. కూర్పు.- కాకినాడ : స్కేప్ అండు కో., 1927.

3, 108 p. ;21 cm.

Record no. 516

Śēṣagirirāvu, Āṃḍra, 1903-

Durgāvati : cāritraka nāṭakamu / granthakarta Āṃḍra Śēṣagirikavi.- 1. kūrpu.- Kākināḍa : Skēp aṃḍu kō., 1927.

3, 108 p. ;21 cm.

Record no. 516

---

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB **Date filming began:**

సరస్వతీగ్రంథమాల, కాకరపఱ్ఱు. 14 వ పుస్తకము.

సంపాదకుఁడు
కాకరపర్తి సత్యనారాయణ.

శ్రీ

రామచంద్రాయనమః

యాజ్ఞవల్క్యగురువరబ్రహ్మణే నమః

దుర్గావతి.

చారిత్రక నాటకము.

పంచాంకము

[అయిదంకములు.]

సరస్వతీ గ్రంథమాల వారిచే

ప్రకటింపఁబడెను.

[illegible]

గ్రంథకర్త

ఆంధ్ర శేషగిరికవి కవితం.

[illegible] స్కేప్ అండు కో., లో కె. సుబ్బారాయుడువారలచే

ముద్రింపఁబడియెను.

1927.

వెల రు 1—0—0] [Cost Rs. 1—0—0.

FOREWORD.

I have much pleasure in writing the foreword to this romantic drama, "Durgavati," written by the amateur dramatist and an old pupil of mine, Mr. A. Seshagiri Rao, who is now working as a junior Telugu Pundit, in M. H. School, Palacol. Though this is the first attempt of the author, yet I am very much attracted by the excellence of plot and characterisation. Though an inexperienced artist, he has artistically introduced many scenes of thrilling interest which excite our curiosity and sustain it to a great extent. I hope that the drama, if enacted, will have a magical hold on the audience. The background is historical. The central action springs out of Akbar's commander, Mansingh's infatuation for Durgavati, the daughter of King Chandelu, who detests him and loves King Gondu, the ruler of Non-Aryan tribes living in Gadamandalam (Central Provinces). The incidents are highly thrilling, and the scenic division is happy. The first scene of the drama introduces us to the heroine and her waiting maid, and the former buys the photo of King Gondu, detesting all others; and shortly afterwards she makes a garland of flowers to decorate the photo, thus evincing her sincere devotion to King Gondu. In the second scene, we are introduced to the far-famed, yet jealous, Man Singh, who thinks high of himself and regards himself as the only towering personality in Akbar's Kingdom, may, in In-
Thus scene follows scene in quick succession, ar
sequently the interest is roused and maintained
flagging; thereby full play is given to the ir
Also the dramatist has taken great pains for th
ment of the characters introduced and, as far
their speeches have been clothed in suitable lar
few verses are to be found and prose is given r
in the drama.

Durgavati is a simple, pious and noble young princess, remarkable for her high accomplishments. She is a source of happiness to her old but zealous father. She loves Gondu above all, though he is the king of the Non-Aryans, fascinated by his noble and virtuous qualities. She has the finest chance to marry Man Singh; may, Man Singh places all his fortunes and even his power at her feet: She kicks them all along with Man Singh and does not change her mind. Though she is in prison, she still hopes that her lover would came to her rescue. Her daring and enterprising spirit is well evinced by her defient answers to Man Singh and by her attemt to save an unknown young prince when the Non-Aryans are about to offer him as a sacrifice at the altar of Kali. Thus she can be ranked with the great and pious women of India.

The next important character that has a powerful hold on the mind of the reader is Durmukha, the villian of the drama. He is by birth a Non-Aryan and a subject to Prince Gondu. The refined rule of Gondu prohibiting all human sacrifice, and the help rendered by King Chandelu to Gondu in this respect, are not to his taste: and he therefore deserts his king, and becomes a faithful confident to Man Singh, the bitter enemy of Prince Gondu. It is one of the divices of Durmukha to present the photo of -gavati to Man Singh, who gets highly enamoured of uty and therefore sends him to her father with a lemanding his daughter in marriage. Her father 'o so. The villain, then, putting his King in ı opportune moment, sends him to Delhi as a d, next, disguising himself as a Yogi, has in conveying Durgavati—after cunningly ɜr into a swoon—to the prison in Jaipur, where them was.

The most prominent character who plays a very important part in the drama and whose presence turns the otherwise tragic close into a comic or happy one, is Susarma, who is an intellectual giant and also at the same time a practical genius. A Brahmin by birth, he is the minister of King Gondu. He wonders in his country, in different guises to see whether the people are duly carrying out his master's behests. In the drama he appears as a minister, as a Fakir, and as a Rajaput Intellectually, he is more than a match for Durmukha. When his King does not return, he readily conjectures, and rightly that his King has been taken away by the villain as a prisoner to Delhi. He goes to Man Singh as a Fakir and talks to him and behaves in a peculiar manner defeating even the slightest cause for suspicion. Even in the presence of Durmukha, he encourages Man Singh to get King Gondu from Delhi to Jaipur and to kill him in order that Man Singh might look better in the eyes of Durgavati. While conducting the prisoner to Jaipur, Suserma, one night—unnoticed by the sleeping Durmukhi—Skilfully sets his King free, who, immediately afterwards hastening to the prison of Durgavati, (following the advice of his minister), rescues her. Thus we have a happy close, which is the outcame of Susarma's untiring and fertile mind.

I hope that this historical remance will be much favoured by the public, especially by the literate.

S. V.G . H. School,
Maruter,
8-2-1927. } **B. V. NARAYANA, B.A., L.T.,**

———

ఉపోద్ఘాతము

ఈనాటకము కేవలము చరిత్రాంశములను గుఱించి వ్రాయఁబడినది

భారతభూమియొక్క మధ్యరాష్ట్రమున నర్మదానదీతీరంబు నంగలజబల్‌పూరునకు నిరువది మైళ్ళ దూరమున నొకచిన్న నిర్జన ప్రదేశముకలదు. అచ్చటికి వెళ్లినబాటసారులందఱు నందుగలదుర్గాదేవిసమాధిని మహాభక్తితోఁ జూచి యాశూరవనితను గుఱించి పూజకభావమును వహించెదరు. ఇప్పటికిని చరిత్రాంశ శోధకులు అచ్చటికి పోవఁగనే పూతచారిత్రలగు లలనామణుల ధీరకృత్యములచే భూయిష్ఠమైన పూర్వకాలము వారిజ్ఞప్తికిరాకపోదు. ఈరసపుత్రరాణియగు దుర్గావతి స్వగౌరవాభిమానరక్షణమునకును, స్వజనమానసంరక్షణమునకును హిందూదేశ స్వాతంత్ర్య నిర్మాణమునకును తనప్రాణము లర్పించి వీరమాతయనియు, వీరపత్నియనియు, వీరవనితయనియు, ఖ్యాతివహించెను.

దేశచరిత్రలందు జోనాఫ్ ఆర్కు అనుపరాసుదేశపుస్త్రీయొక్క పరాక్రమమునెంతయో వర్ణించియున్నారు. మఱియు, రోమనుసామ్రాజ్యమునకు జేరినసైన్యముల నెదిరించి జయించిన బొడిసియా చైదములు ఆంగ్లేయదేశచరిత్రకారులు మిక్కిలియభినందించియున్నారు. కానిశౌర్యౌదార్య గుణభూషలగు రసపుత్రస్త్రీరత్నములు మన హిందూదేశమున నొనర్చిన మహత్కార్యముల మనదేశచరిత్రలందు వ్రాయకుండుట కడుశోచనీయము. ఇట్లురసపుత్రరాణులలో నగ్రగణ్యయయి తనయొక్కయు తనప్రజలయొక్కయు స్వాతంత్ర్యమును కాపాడుటకై వీరస్వర్గమలంకరించిన దుర్గావతీచారిత్రమునకు మనహిందుదేశచరిత్రయందు ప్రాముఖ్యత జూపకుండుట కడుంగడు శోచనీయము. అట్లు(యాంగ్లేయ) చరిత్రకారులు తమసంకుచితభా

వములవెల్లడింపుచు వ్రాయనంతమాత్రమున నామెఘనతకు లోపముగల్గునా?

నేను నాచేతనయినంతవఱకు మఱొకసారి యీమె యసమాన సత్కృత్యములనఁదగు మహాకార్యములను లోకమునకు వెల్లడి సేయనెంచి, అబలాసచ్చరిత్రరత్నమాల, మహమ్మదీయమహాయుగము మున్నగు గ్రంథముల నాధారణముగాఁగైకొని ప్రదర్శనార్హములగు స్వల్పమార్పులతో రెండుభాగములుగా వ్రాసితిని. దుర్గావతీపరిణయము వఱకును దుర్గావతియనుపేర మొదటిభాగమును మోదాంతముక్రిందను. మిగిలినకథాభాగమును. గఢామండలవినాశనము (Fall of gondvana) నామాంతరముగల వీరదుర్గయనుపేర రెండవ భాగమును విషాదాంతముక్రిందను వ్రాసితిని.

ఇది నాప్రథమ ప్రయత్నమగుటచే లోపంబులుండవచ్చును. వానిని ప్రాజ్ఞులు మన్నింతురుగాక యని వేడికోలు.

ఇట్లు,
గ్రంథకర్త.

మహారాజపోషకులు

1 మ,, రా,, రా,, శ్రీశ్రీ రాజా వెంకటాద్రియయ్యా అప్పారావుబహాదర్ జమీందార్ వారు మిర్జాపురం ఎస్టేట్సు నూజవీడు.

2 మ,, రా,, రా, శ్రీశ్రీరాజా వెంకటాద్రి అప్పారావుబహాదర్ జమీందారువారు, వుయ్యూరు ఎస్టేట్సు నూజవీడు.

3 మ,, రా,, రా,, శ్రీశ్రీ కర్రి చినవెంకటరెడ్డిగారు, రంగూన్ జనరల్ మర్చంటు అండు కమీషన్ ఏజంటు రంగూన్.

4 మ,, రా,, రా,. శ్రీశ్రీ నత్తి వెంకయ్యాగారి కుమాళ్ళు కామిరెడ్డిగారు మారికురు.

రాజపోషకులు

1 " శ్రీరాజా బొమ్మదేవర సత్యనారాయణవరప్రసాద్ బహాదర్ జమీందారువారు ఆఫ్ సౌత్ వల్లూరు.

2 " శ్రీజంపన సుబ్బరాజుగారుప్రొప్రైటర్ చినఎండ్రకాలను ఖండవల్లి

3 " శ్రీపెనుమెత్స సీతారామలాజగారు ల్యాండులార్డు, అలమూరు.

4 " శ్రీమత్ తిరుమల వెంకట శ్రీనివాసాచార్యులుఅయ్యావార్లంగారు సీనియర్ ప్రొప్రైటర్ పెంటపాడు.

5 " శ్రీమత్ కిలాంబి శ్రీనివాస వెంకట వరదాచార్యులయ్యావార్లంగారు సీనియర్ప్రొప్రైటర్ సంగాలఅగ్రహారం పెంటపాడు

6 " శ్రీమత్ యం. యస్. అవతారంగారు ల్యాండులార్డు పెంటపాడు

7 " శ్రీపెనుమెత్స సీతారామరాజుగారు ల్యాండులార్డు అజ్జరం.

8 మ॥రా॥రా॥శ్రీకొమ్ము కిరీటిగారు ల్యాండులార్డు ఏలూరు.
9 " శ్రీభారతం సూర్యనారాయణగారు. ఎల్. ఎమ్. పి. ఖండవల్లి.
10 " శ్రీఆనిమిళ్ళ చినవెంకటశాస్త్రిగారు. ల్యాండులార్డు కాకరపర్రు.
11 " శ్రీకోనాల బ్రహ్మన్నగారు ల్యాండులార్డు పెనుగొండ,
12 " శ్రీనందికోళ్ళ గోపాలరావుగారు, కాకినాడ.
13 " శ్రీపినిశెట్టి లక్ష్మణస్వామినాయుడుగారు మేనేజింగుప్రొప్రైటర్. మారుతి సినీమా పాలకొల్లు.
14 " శ్రీసముద్రాల చెంచయ్యఅండ్ సన్సువారు. జనరల్ మర్చంట్సు పాలకొల్లు.
15 " శ్రీటనూరి నారాయణస్వామిగారు జనరల్ మర్చంట్సు నర్సాపురం.
16 " శ్రీకానుమిల్లి సర్వారాయుడుగారు తాలూకాబోర్డుప్రెసిడెంటు, కొవ్వూరు,
17 " శ్రీఅల్లూరి చినసత్యనారాయణరాజుగారు. అప్పనపల్లి.
18 " శ్రీనక్కంటి దొరయ్యగారు, ఆచంట.

పోషకులు

1 " శ్రీవేపా కామేశంపంతులుగారు తహసిల్దారు, చింతలపూడి
2 " శ్రీమోతే గంగరాజుగారు. విస్సన్నపేట
3 " మోతేనారాయణరావుగారు, ఎం. ఎల్ .సి.
4 " మోతే నరసింహారావుగారు,
5 " మోతే కృష్ణారావుగారు,
} గుండేపల్లి జమీందార్లు, ఏలూరు
6 " గుడిమెట్ల వీరారెడ్డిగారు. మర్చంటు మార్టేరు.
7 " గుత్తా వెంకయ్య చౌదరిగారు. మేనేజింగు ప్రొప్రైటర్ శ్రీపాండురంగ సినీమా. ఏలూరు.
8 " శ్రీడాక్టరు కోకా అహోబలరావుగారు మసూలా.

9 మ॥రా॥రా॥ చింతా చినసోమిరెడ్డిగారు ల్యాండులార్డు. మార్టేరు.
10 " జవ్వాది వెంకయ్యగారి కుమారులు లక్ష్మయ్యగారు. యూనియన్ బోర్డు ప్రెసిడెంటు పెనుగొండ.
11 " తాడిమేటి విశ్వనాథంగారు l. m. p పెనుగొండ.
12 " సి. హెచ్ వెంకటసుబ్బారెడ్డిగారు మార్టేరు.
13 " మునమూర్తి శోభనాద్రిగారు. మర్చంటు ఆచంట.
14 " చిర్ల సుబ్బిరెడ్డిగారు. మునసబు మార్టేరు.
15 " మానెం కృష్ణమూర్తిగారు. పెనుగొండ.
16 " పెన్మెత్స రాజగోపాలరాజుగారు ల్యాండులార్డు అజ్జరం.
17 " కాకర్ల సత్యబ్రహ్మానందరావుగారు. నర్సాపురం.
18 " యర్రా చినరామయ్యగారి కుమారులు వీరరాఘవరావుగారు ల్యాండులార్డు ఉప్పులూరు.
19 " కలిదండి వెంకటరామరాజుగారు, ల్యాండులార్డు శృంగవృక్షం.
20 " కొచ్చెర్లకోట వెంకటరాయుడుగారు. ల్యాండులార్డు కలవలపల్లి.
21 " చుండూరి పానకాలరావుగారు మర్చంట్సు పాలకొల్లు.
22 " కొవ్వూరి భాస్కరరెడ్డిగారు. ప్రొప్రైటర్ రైస్‌మిల్లు సిద్దవోలు.
23 " కలిదిండి వెంకటరాజుగారు ల్యాండులార్డు వెదురేశ్వరం.
24 " వనారసగోవిందరావుగారు. మేనేజర్ సురభికంపెనీపోలసానపల్లి.
25 " కాకరపర్తి సుబ్బారావుగారు. కమీషను ఏజంటు తీపర్రు.
26 " పేరాబత్తుల నాగన్నగారు అంబాజీపేట.

27 మ॥రా॥ చిట్టూరి ఇంద్రయ్యగారు, ప్లీడరు. నర్సాపురం.

28 " గుడిమెట్ల వెంకటరెడ్డిగారు, ల్యాండులార్డు వెలగలేరు.

29 " శా కవరపు వెంకటచలం పంతులుగారు తహసిల్ దారు పెంటపాడు.

30 " చేకూరి జగన్నాథరాజుగారు నిడదవోలు.

31 " టి. జి. బంగారుస్వామి సెట్టిగారు. రాజమండ్రి.

32 " వి. నరసింహారావు నాయుడుగారు p. w. D Overseel మారుటేరు.

సహాయులు

---

1 " నల్లపరాజు వెంకట్రాజుగారు ప్రెసిడెంటు పంచాయితీకోర్టు శృంగవృక్షం.

2 " మథిర లక్ష్మీనరసింహంగారు క్లార్కు-సబ్ రిజిష్ట్రార్సుఆఫీసు ఉండి.

3 " కోడూరి సూర్రాజుగారు క్లాత్ మర్చంట్సు పెనుగొండ.

4 " వరదా పైడన్నగారు గోల్డు స్మిత్ పెనుగొండ.

5 " మన్నే సత్యనారాయణమూర్తిగారు ల్యాండులార్డు కోడమంచిలి.

6 " కొండూరి నారాయణరావుగారు మర్చంటు, ఏలూరు.

7 " భోగవల్లి సీతన్నగారు. తీపర్రు.

8 " పతానేని సూరయ్యశాస్త్రిగారు, వెలగదుర్రు.

9 " తాడి వెంకటస్వామిగారు. ల్యాండులార్డు పెనుగొండ.

10 " కొల్లూరి సత్యనారాయణగారు, ల్యాండులార్డు, పల్లంకుర్రు.

11 " పి. కోటప్పనాయుడుగారు. P. W. D ovarseel భీమవరం.

12 " చిర్ల జగ్గిరెడ్డిగారు, మార్టేరు.

ఇందువచ్చు పాత్రలు

పురుషులు.

1 గోండురాజు—కథానాయకుడు (గఢామండల సంస్థానాధిపతి)

2 సుశర్మ—గోండురాజుమంత్రి (బ్రాహ్మణుఁడు)

3 మానసింహుఁడు—జయపురమునకు రాజు. (అక్బరు సేనానాయకుఁడు)

4 దుర్ముఖుఁడు—మానసింహుని దుష్టస్నేహితుఁడు.

5 చందేలురాజు—దుర్గావతితండ్రి.

6 బుద్ధిసాగరుడు—చందేలునిమంత్రి.

7 భైరవుఁడు—అనార్యుఁడు.

8 సిద్ధీఖాన్—దుర్ముఖునినౌకరు

12 నలుగురు అనార్యులు.

13 రాజకుమారుఁడు—దుర్గాదాసు.

స్త్రీలు.

1 దుర్గావతి—కథానాయిక (గోండురాజుభార్య)

2 పద్మరాణి—దుర్గావతితల్లి

3 వనజాక్షి—వేశ్య

4 మధురిక—దుర్గావతిచెలికత్తె

5 చిత్రకారయువతి.

ఈనాటకమును ప్రదర్శింపఁగోరువారు నాలిఖితపూర్వకమైన యనుజ్ఞపొందనిదే ప్రదర్శింపరాదు.

శ్రీ

శ్రీరస్తు.

దుర్గావతి

నాంది.

శా॥ శ్రీరత్నాకరు కూర్మిపట్టిసరసన్ జెల్వారుచుండంగ నా
క్షీరాంభోధి తరంగమాలికలపై శేషాహిపై మేనునిం
పారం జేరిచియుండి భక్తులను న త్యంతంబునుం బ్రోవఁగాఁ
గారుణ్యంబునఁ జూచు శౌరి కృపతోఁ గాచున్ సభాస్థారులన్॥

ఉ॥ శ్రీరఘువంశవారినిధి శీతలధాముని దివ్యసుందరా
కారుని దీనరక్షకుని కంజదళాక్షుని దుష్టదైత్యసం
హారుని, నీలదేహుని గు ణాఢ్యుని రాముని ప్రీతితోడ నేఁ
గోరుదు నీసభాసదుల కున్ దయసేయఁగ నిష్టసంపదల్.

—•—

దుర్గావతి.

ప్రథమాంకము—మొదటిరంగము.

స్థలము:—పూలతోట, కాలము:—ఉదయము.

ప్రవేశము:—దుర్గావతిలతాగృహమున పూవులు గుచ్చుకొనుచు ప్రవేశించును.

దుర్గా—

ఉ॥ కమ్మనివాసనల్ నలుమొగంబులఁ జిమ్ముచు దామము న్విచి
త్రమ్మగు పెక్కువర్ణముల రమ్యతరంబయి చూచువారినే
త్రమ్ములకున్ వినోదమును దాల్చెడు వారిమనమ్ములందు మో
దమ్మును గల్గఁజేయును గ దా ప్రకృతిం బొగడంగ సాధ్యమే?

ఆహా! ఏమి? ఈవివిధవర్ణనవవికసితపరిమళబహుపుష్పశోభితదామము! ఎంతయు మనోజ్ఞమై యలరారుచున్నదే! ప్రకృతిసౌందర్యమే సౌందర్యము. వర్ణనాతీతము. ఎట్టికృత్రిమసౌందర్యమైనను సహజసౌందర్యమంత హృదయానందకరమై యింపుసొంపు నయనాంబుజములకు వెలయింపఁజాలునే? ప్రకృతి చిత్రకారుఁడు తనవసంతసుహృత్తిలకంబు ప్రోత్సహింప నవనీతలఫలకంబున నిట్లు చిత్రించుచున్నాఁడు. ఈతని

కళాభిరుచి యెంతయు కొనియాడఁదగినది. శిశిరగ్రీష్మహేమంతాదిఋతువులకు నీచిత్రకళాభిరుచి ముఖ్యమని బోధించుటకుఁగాను గాఁబోలును మిక్కిలివృద్ధిఁజేయుచున్నాఁడు. కళలను వృద్ధిబొందింపనిరాజు వివేకహీనుఁడుగాఁడా! వసంతుఁడే రాజు. అతనిచిత్రకళాభిరుచి యెంతయుఁగొనియాడఁదగియున్నది. అతనిరాజనీతియేనీతిరాజము. అతనిపరిపాలనాశక్తి యత్యద్భుతము. ప్రజలకుఁదగినంత స్వేచ్ఛనొసఁగి యనురాగఖడ్గమును హస్తమునధరించి ప్రజానురంజకుఁడై దుష్టనిరహ శిక్షణంబు నొనర్చుచుఁ బాలనమొనరించుచున్నాఁడు.

(మధురిక చిత్రకారయువతితోఁ బ్రవేశించును.)

మధు—చెలీ! యీమెయే మొన్న నేఁజెప్పిన చిత్రకారయువతి. ఈమెయొద్దఁ జెక్కుడుచిత్రపటంబు లున్నవి. యువతీ! మానెచ్చెలికి చిత్రకళాభిరుచి మెండు. నిన్నుఁ బిలిపింపుమని నన్నన్నిదినముల నుండియా యడుగుచున్నది. నీవు తెచ్చిన పటములను జూపుము. (చిత్రకారయువతి పటములను దుర్గావతి చేతికిచ్చును.)

దుర్గా—ఎంతయుఁ బాగుగాఁ జిత్రింపఁబడియున్నవి. (అనికొన్ని పటములను జూచును.)

మధు—ప్రస్తుతము సుందరులైన యవనీతలన్నృపనందనుల చిత్రపటములు లేవా?

చిత్ర—అమ్మా! లేకేమి. (అనికొన్నిపటములుతీసియిచ్చును.)

దుర్గా—(కొన్నిజూచి యందొకపటముఁదీసి) యువతీ! ఈచిత్ర మెవ్వరిది?

చిత్ర—అమ్మా! సకలరాజపుత్రకులాలంకారుఁడై, సమద చతురంగబల సమన్విత పరిపంథిచమూ భయంకరుఁడై, సమస్తదుష్టల భారతీయ స్వాతంత్ర్యపునరుద్ధారకుఁడై యశేషశేముషీవిభవసంప

న్నుఁడై చిత్తూరుపురాధీశుఁడై యలరారు ప్రతాపసింహరాణావారు.

దుర్గా—అవును. ఈతనికీర్తి యెంతయు నొప్పియున్నది. (అనిమఱియొక పటమునుదీసి) యువతీ! ఈపటము ఢిల్లీపురేశ్వరుఁడగు నక్బరుపాదుషాహిదా? (తలవంకించి యద్దానిక్రిందనుంచి మఱియొకపటముఁ దీసి) ఈపటమెవరిది చెపుమా!

చిత్ర—అమ్మా! మారిజనస్తవనీయుండును, నప్రతిమానసుందరరూప సౌకుమార్య విలసితగాత్రుండును, వైరిజనభయంకరుండును మహామహిమోపేతుండును, జయపురాధీశ్వరుఁడును నగు మానసింహరాణావారు.

దుర్గా—(మందహాసముతో) ఎట్టివాఁడైనను నెక్కువపర్ణించుట మీవారిలక్షణముగాదే? మానసింహుఁడితఁడేనా? (హేయభావముతో) తనసోదరీమణుల నామ్లేచ్ఛాధములకొసఁగి తానుమహమ్మదీయసేవకుఁగుదిరి యప్రతిమాన శౌర్యధైర్యగాంభీర్య యుక్తరాజపుత్రకుల గౌరవ విధ్వంసకుఁడగు నమానుషసింహుఁ డితఁడేనా? (అనిపటమును క్రిందఁబడవైచి వేఱొకపటమునుఁదీసి యెడమచేతఁ బట్టుకొనిపటము వంకఁజూచి) ఆహా! ఏమి? ఈతనిసౌందర్యము?

సీ. పూర్ణచంద్రునినైనఁ గేరగల్గఁగఁజాలు
ముద్దుఁగుల్కెడివీని మోముసాగు
కాదమతుమ్మెదదండు గదలింపఁజాలెడి
నిడుపగువీని పె న్నెరులకాంతి
తెలిదమ్మిదళములఁ జులకనఁజేసియుఁ
గొమరొందువీని నే త్రములతీరు
నిద్దంపుటద్దాల నెక్కునక్కములాడు
తళతళలాడు చె క్కులచెల్వ

గీ. అరుణబింబముఁబోలు నీ యధరమరయ
వలయుసింగిణివిండ్లగు వీనిబొమలు
ఔర! యిటువంటిరూపమెం దైనఁగలదె
మూఁడులోకంబులను ముంచు మోహవార్ధి.

ఓయువతీ! ఈపటమునందు లిఖింపఁబడిన సర్వాంగసుందరమైన చిత్ర మెవ్వరిది? యథార్థము వక్కాణింపుము.

చిత్ర—అమ్మా! సత్యము వక్కాణించుచున్నాను. ఈసకల సద్గుణసమన్విత సమస్త రాజ కులావతంసుఁడు, అప్రతిమానప్రతిభాశాలి, సకలవిద్వజ్జనస్తవనీయుఁడు, గడామండలసంస్థానాధీశ్వరుఁడునగు (గోండు) ప్రభువర్యుఁడు. ఇమ్మహనీయుఁడిప్పుడు విశేషబలసమన్వితుఁడై యశేషరసపుత్రసహాయుఁడై వెలుఁగొందుచున్నాఁడు.

దుర్గా—యువతీ! ఈచిత్రపటములలిఖించిన చిత్రకారునిహస్తనైపుణ్యమెంతయు కొనియాడఁదగి యున్నది. ఆచిత్రకారుఁడెవ్వఁడు చెపుము?

చిత్ర—ఆతండు నా...... (అనియర్థోక్తి)

దుర్గా—అటులా? ఇంతచిత్రకళాభివృద్ధి నొనరించినవానిని బహుమానించుట యెంతయు సమంజసము. మధురికా! నీవీమెనుదీసికొనిపోయి రొక్క కాసిచ్చి మా నాయనగారియొద్దకుఁ గొంపోయి యాయనచేతఁగూడఁ దగినబహుమాన మిప్పించి పంపివేయుము. యువతీ! నూతనముగా నేవిధమైన నిఁకపై వ్రాసిన నాయొద్దకుఁదెమ్ము. తగినబహుమాన మందఁగలవు.

చిత్ర—అమ్మా! మీదయ మాపై నుండుటదియే చాలును. సెలవు (అనినమస్కరించి మధురికతో నిష్క్రమించును.)

దుర్గా—(పటమునుపరిశీలింపుచు) ఆహా! ఏమి? ఈలావణ్యము!

మ. నగమా, శారదశుభ్రచంద్రికలనై నన్ గల్వగాఁజాలు నా
సొగసానుగ్గులఁదేరియున్నకురులా, నూడించుభృంగాళిన
మ్మొగమా, యిమ్ముగవిచ్చుఁ దామరను వే మించుచున్ శరీరంపుసో
యగమా, మించులకాంతిమించుఁ దరమే యందంబువర్ణింపఁగా?

ఏమి! ఈతనిసురూపలావణ్య వైభవము. గీర్వాణాంధ్రకవితా పితామహులందఱును సౌందర్యమందధికులని జయంతవసంతనలకూబరమన్మథాదులను వర్ణించుట చదివియుందుము గాని వారినెన్నఁడుఁ జూచియుండలేదు. ఈప్రత్యక్షప్రమాణమునుబట్టి యట్టివారుండుటలో నాశ్చర్యములేదు. ఈతనిమనోహరాకారము నెంతజూచినను తనివితీరకున్నది కదా? ఈతనిఁజూడఁగనే నామదియేలకో యాతనియందదృఢముగా నాటినదే! ఈతనినిజరూపసందర్శన భాగ్యంబున నయనాంబుజంబులెప్పటికి వికసించి ధన్యత గాంచునో?

ఉ. ఈసుకుమారుఁడీసదయుఁ డీజగదేకమనోహరప్రభా
భాసురమూర్తి యీయువని పాలకతారకరత్నమిట్టు బా
ణాసనుఁబోలుసుందరుఁ డనంతయశోవిభవాఢ్యుఁడీనృపా
గ్రేసరుఁ జెట్టఁబట్టియును గాంచెడు భాగ్యము నోచియుంటినే.

(కొంచెమాగి విముఖత్వమున) మనమా! నీవెంత యవివేకివి! (గోండు) నృపతియనార్యుఁడే? నీవార్యకులసంజనితవే? కులహీనునివరింప నిచ్చగింతువా? కులహీనుని వరించుట పరిహాసమునకు నపకీర్తికి మూలము కాదా? ఇట్టియకార్యము నీకేల? వేఱొకనివరింపరాదా? (ఆలోచించి నిట్టూర్పువిడచి) కులహీనుఁడే యగుఁగాక యీహిందూస్థానమున నుత్తమక్షత్రియులని పేరు వడసినవారిలో గుణరూప సంపదల నాతనిఁబోలినవారుకలరే? గుణంబులకన్నఁ గులంబుమిన్నయే? సత్కులజుఁడయ్యు గుణహీనుఁడు యశోహీనుఁడునగువానివరించి యిడుమలగుడుచుటకంటె గుణరూపశీల సంపదల నసమానుఁడగు నాతని నేవరించి సుఖంపరాదే? అనియనుకొనుచు పూలసరులు గుచ్చుచుండును.)

(చందేలుఁడు పద్యమును చదువుచుఁ బ్రవేశించును.)

చందే—అకటా! భారతమాత.

సీ. చాణక్యనీతిని | జగతి నేలినచంద్ర
గుప్తాదిమౌర్యుల | కూర్మితల్లి
పరహింసయఘమని | వర్ణించిదయ నేలు
నలయశోకాదుల | యనుఁగుమాత
జాతీయపరవిద్య | శాఖాభివర్ధనుం
డౌ హర్షవర్ధను | నరయుజనని
నిరుపమానస్వరాజ్య | నిర్మాణదక్షుఁడౌ
పృథ్వీరాజేంద్రుని | ప్రియతరాంబ

గీ. నీవుకటకటా! నేఁడట్టి | నీచమతుల
నెట్టిమూర్ఖులఁగులటల | నట్టిమాన
హీనులఁ గనినావుజనని | హేయమైన
యెట్టిదురవస్థగల్గె ని | న్నట్టునందు.

మాతస్థితియిట్టులుండ భారతీయసోదరుల దుస్థితి చెప్ప నలవిగాకున్నది. అయ్యో! భారతీయసోదరులారా! మీమూలమున మీదేశము, మీ జన్మభూమి యెట్టిస్థితిలోనికి వచ్చినదో గమనింపుఁడు. ఏదేశము మహాపరాక్రమ సంపన్నులగు రామబలరామాది సుక్షత్రియుల కాలవాలమో, ఏదేశము సకలశాస్త్రపురాణేతిహాసవిద్యాపారంగతులగు వ్యాసవాల్మీకాది ఋషిపుంగవులకు నిలయమో—ఏపుణ్యభూమి యనుపమానధీశక్తిసహితరాజ్యతంత్రకుశలులైన చాణక్యయుగంధరాది మంత్రిసత్తములకుఁ బుట్టుఁగొమ్మయో, అట్టిదేశ రాజమిప్పుడెట్టి హీనస్థితిలోనికివచ్చినదో చూచితిరా? ఆనాటిక్షాత్రతేజమేది? నశించె—బ్రహ్మతేజమా, క్షీణించె—భక్తియా, హృదయములఁగతించె—అన్యదేశములకు గురుస్థానమై విద్యలబోధించుశక్తియా పోఁగొట్టుకొని బుద్ధులు

గ్రహింపవలసివచ్చె—చూచుచుంటిరిగా మీసోదరులుచేయు నరహత్యలు. వానినిఁగాంచుచు మాన్పబోధింపరేల? నరబలినిచ్చినఁగాని దేవి సంతసింపదా? జీవహింసకా దేవి సంతసించునని తలంచితిరా? అదిపట్టి పొరపాటు—

చం. అరయక సర్వధర్మముల | యందు నహింస ప్రధానమంచుఁగా
వరమున మానవాళిపడి | బట్టికరంబును నిర్దయాత్ములై
ధర బలినిచ్చి మద్యమున | దత్పలలంబు నివేదనంబుగాఁ
జరుపుచునుండరే యకట! | శక్తిసమార్చన మూఢచిత్తులై.

"అహింసాపరమోధర్మః" యని కదాయార్యుల ముఖ్యాభిప్రాయము. అట్టియుత్కృష్టమగు ధర్మమును మరచి యనార్యసంపర్కదోషమున పాపజనకములైన దురాచారముల నవలంబించి యధోగతిపాలగుచుంటిరిగదా? (అనియించుక నడచి) అల్లదేయుద్యానము. సకలకళావిశారదయగు నభినవశారద నేటియుదయమున నీవనికివచ్చియుండును. ఆమెయేమిచేయుచున్నదో చూచియటువైపైన గృహంబున కరిగెద (అని కొంచెమునడచి పొదరింట దుర్గావతినిఁజూచి) అదె నాముద్దులతల్లి యీలతాగృహమునఁ బూలసరులు గ్రుచ్చుకొనుచున్నది. (అని సమీపించి) అమ్మా! నీవిచ్చటనొంటరిగా నుంటివమ్మా? నీచేతులుగందునే మా నీవే యీదండల గ్రుచ్చుకొననేల? నీచెలులు గ్రుచ్చిపెట్టమనిరా?

దుర్గా—నాయనగారూ! ఇది నాకుఁగ్రొత్తగాదు. ఎల్లప్పుడును నాదేవీపూజకుఁ గావలసిన హారములన్నియు నేనే గ్రుచ్చికొందును. పూవులుగ్రుచ్చినంతమాత్రముననే చేతులుగందిన శరచాపాదికముల దీర్ఘకరవాలంబుల ధరించుటెట్లు?

చందే—(ప్రక్కనున్న పటములనుజూచి) ఇవి రాజపుత్రులపటములే? చిత్రములు నీకెక్కడివమ్మా! (ముందుగలపటమును పరిశీ

లించి) దీనినిముందుబెట్టుకొంటివి. ఈచిత్రమందలి పురుషుఁడు నీకు నచ్చినా యేమి? ఈతఁడనార్యుఁడు.

దుర్గా—నాయనగారూ! ఒకచిత్రకారయువతి యిమ్మదెచ్చినది. ఈచిత్రకారుని హస్తనైపుణ్యమెంతయు కొనియాడఁదగినది. ఇటు చూడుఁడు (అనియొండు చిత్రముఁజూపును.)

చండే—తల్లీ! అదియే యడుగుచున్నాను. ఈచిత్రము నీమనంబుహరించెనా?

దుర్గా—నాయనగారూ! ఈచిత్రము తక్కుంగలచిత్రంబులన్నిటికన్న నతిరమణీయంబుగ చిత్రించుటంజేసి మీకుఁజూపితిని. ఆమెకు మీచే బహుమానమిప్పింపుమని మధురికనిచ్చి మీకడకంపితిని. ఆమె మార్గము వేరయినది కాఁబోలును. మధురిక మీకొఱకైయందు వెదకుచుండును. అప్పటికేగుదమురండు.

(అనియిద్దరు నిష్క్రమింతురు.)

రెండవరంగము-స్థలము:-విశ్రాంతిమందిరము.

కాలము:-సాయంకాలము-ప్రవేశము:-మానసింహుఁడు:

పుస్తకధారియై.

మా-చ. సకల జనానురంజనము సత్యము, శౌచము, మంత్రగోపనం
బు, కృపణవృత్తి దక్షత, ధనార్జితశీలత, భోగ,త్యాగి, నా
స్తికఖల సంగవర్జనము, శిష్టవిధేయత, దుష్టనిగ్రహం
బకుటిలభావ,మింద్రియజయంబు,గుణంబులుభూమిభర్తకున్.

ఇత్యాది రాజనీతియఁట !

చ. ధరణిపుచక్కఁగట్టెదుర దక్కిపిఱుందును గాని యట్లుగా
నిరుగెలనన్ దగంగొలిచి యేమనునో యెటునూచునొక్కొ యె
వ్వరి దెసనెప్పుడే తలపు వచ్చునొ యాతని కంచుఁజూడ్కి ను
స్థిరముగఁ దన్ముఖంబునన సేర్చుచు నుండుట నీతి కొల్వునన్.

ఇత్యాది భృత్యనీతియఁట ! అహాహా! ఇత్యాది నీతిరాజములట ! ఇట్లు భృత్యులు ప్రవర్తింపవలెనఁట ! రాజధర్మములయందలి న్యాయము పరిశీలించుట దుష్కరము. అత్యాది యేలికచిత్తవృత్తి ననుసరించియు, దేశకాల పాత్రానుకూలంబుగను సమర్థనీయంబైయుండు. అత్యాది శిష్టమో, దుష్టమో, న్యాయమో, యన్యాయమో, మాన్యమో, హైన్యమో—వంద్యమో నింద్యమో—యిట్టిదని నిర్ధారణము సేయుటకు యిప్పటి ధీవిశారదులకైన దుష్కరము,

ఇట్టి రాజనీతి నెఱింగి ప్రవర్తించుచునే తదీయకులానుశ్రుతంబగు నన్యమత ద్వేషమును విడనాడి, జాతిమతవైషమ్యముల ప్రజలలో నుండనీక, మది స్వకులాభిమానంబును జేరనీక, సమబుద్ధి హిందూ మహమ్మదీయ ప్రజానురంజకుండై యాసేతుహిమాచలపర్యంతంబు నుంగల హైందవసామ్రాజ్యమును నేకచ్ఛత్రాధిపత్యముగా నేలుచుండనే యీయక్బరు పాదుషా.

ఆ ! నాపినతండ్రిగారయిన భగవాన్‌దాసుగారేమిచేసిరి ? ఇట్టివాఁడు కావుననే యక్బరు, గోల్పోయిన హైందవస్వాతంత్ర్యబీజమును మరల నార్యావర్తంబున నాటుటకై హిందూమొగలాయి సమ్మేళనమవశ్యమని నామేనత్త నాతని కిచ్చి వివాహమొనర్చెనుగాదె. అప్పటినుండియే మేమన్నను నాపినతండ్రిగారనినను చక్రవర్తికి మిగుల గౌరవము. ఈసంబంధమువలననే నేననిన నాతండ్రియనిన రాజలోకమెల్ల గడగడ లాడుచుండును.

సీ. నాపేరు వినినంత ♦ నీపాదుషా భృత్యు
లందఱు గడగడ ♦ లాడుచుండ్రు
నన్ను జూచినయంత ♦ గ్రన్నసమంత్రులం
దఱు వందనంబులొ ♦ సర్చుచుండ్రు
ఏనుకనంబడిన ♦ నెదురుగాఁ జనుదెంచి
కడు పాదుషాయును ♦ గారవించు
నాజయంబుల గాంచి ♦ రాజబంధువులెల్ల
యీర్ష్యాభయంబున ♦ నెసగుచుండ్రు
గీ. ఏనొనర్చిన పనికడ్డు ♦ లెందులేవు
అరయ నాయాజ్ఞ కెందును ♦ తిరుగులేదు
ఇట్టిసన్మాన మెవ్వరు ♦ నన్నదైనఁ
బడయగల్గిరె యెవ్వరు ♦ ప్రభువువలన?

ఇట్టి మాగౌరవమును మాయధికారమును జూడలేకయే గదా పూరవపుత్రులలో ప్రతాపసింహాదులు గొందఱిందలి పరమార్థము నెఱుంగఁజాలక విపరీతవ్యాఖ్యాతలై మేమెల్లరము వర్ణసంకరము చేయుచున్నామని యెల్లచోట్ల చాటించుచున్నారు. వారు వదలినమాత్రమున మాకు లోపముగల్గునే! కుక్క మొఱిగిన మాత్రమున జంగము పరపతి పోవునా? విస్తారభారతభూరి సామ్రాజ్యశాసననిర్మాణధురీణుండగు నక్బరు చక్రవర్తి నంతవానిని మామకయుక్త్యనుసరణముగా పరచేత నిడికొని కీలుబొమ్మవిధంబున నాడించుచున్నానే. నాకీదండనాధపదవి వచ్చుటకుఁ గారణము యుద్ధములనేఁ జూపిన శౌర్యసాహసగాంభీర్యములే. ఈ నాశక్తికి కారణము వేరొండుకలదు. ఈరాజ్యములు పెక్కులు సంపాదించుట నాసాహాయ్యమువలననే.

ఇంత మహాధికారము నాహస్తములయందు కలదని మాత్రము సంతసింపరాదు. భృత్యుఁ డెన్నటికిని భృత్యుఁడే, ఎప్పుడు భూపాల

జలధరంబులు కరుణాపాంగ దృగ్వర్షంబు కురియకుండునో యానాఁడే యస్మదాదుల యధికారసస్యంబులు జీవనరహితములై నిర్మూలమై నశించును. పలుమాటలేల ?

గీ. ధనము ధాన్యముగలిగి సం ♦ తసమునొందు
దాసుఁడు విభునియలుకకు ♦ దానపాత్రుఁ
డై నిలచునేని చెడును; నిం ♦ పైన తరువు
అశనిపాతంబు నను దగ్ధ ♦ మావిధంబు.

అప్రతిహతపరాక్రమశాలినై—నిరంకుశచండశాసనుఁడనై— అసామాన్యప్రజ్ఞావంతుఁడనై—సకల నీతిశాస్త్రకోవిదుఁడనై— అనివార్యబలసమన్వితుఁడనై — జయపుర రాజ్యాధినాధుండనయ్యు దండనాధునిగ వీనినిఁ గొలువవలసి వచ్చెనుగదా— ఎప్పటికైన భారతమహాసామ్రాజ్యపట్టభద్రుని గావలె—అంతటి యదృష్టము నాకు గలదే ? నాకుటుంబము ఢిల్లీ రాజకుటుంబమగునే—ఏలకాకుండును. ఏలకాదో చూచెదఁగాక—ఇప్పుడు నావంటి వానికి స్వాధీనముగాకున్న మరెవ్వరికగును ? సామ్రాజ్యమెట్టులైన గ్రహింపవలయు—...—ఉపాయమేదిసెప్పుమా (అనియాలోచించుచు దృష్టిగోడపైకి సారించి) ఏమి ? ఇందెవ్వియో క్రొత్త చిత్రపటంబులున్నవి. వీనినే కాఁబోలును దుర్ముఖుఁడు నేఁటియుదయమున తెచ్చిపెట్టినవనినుడివియున్నాఁడు. (దగ్గరకు బోయి దుర్గావతి పటమునుదీసి) ఆహా ! ఈచిత్ర మేయువతీలలామదో గదా ? పహ్వా ! అందమున్న నీమె యందమే యందము. నేనెందఱి రాచకన్నియలనో గాంచితిఁగాని యిట్టి బంగారుజీవప్రతిమను, ఇట్టిచంద్రవదనను, సర్వాంగసుందరిని నేనెందునుఁ గాంచి యెఱుంగను. ఈమె యౌవనసౌందర్యములు నాకనులకు పండువసేయుచున్నవి—ఆహా ! ఏమి ? ఈనవలావణ్యసంపద.

సీ. నుగ్గునుగ్గు కురులా । ద్రువ్వివేసిన యర
విడిజారుచున్న వ్రే । ల్ముడియుదనర
ఆముడిచుట్టున । త్యంతసుందరమైన
పూలదామంబును । పొలుపుమీర
నిటలంబు పైఁబడి । నృత్యంబు సల్పుచు
కుటిలమౌముంగురుల్ । కొమరు మిగుల
ముఖచంద్రమండలం । బును నవ్వు వెన్నెలల్
కలయంగ నిలపైనఁ । గాయుచుండ
కలువరేకుల బోలెడి । కన్నులమర
కాంచనంబును నిరసించు । గాత్రమొప్ప
నప్పరోగణంబుల నెల్ల । నతిశయించు
నీమె సౌందర్యమును మది । నెన్నఁదరమె.

జన్మించినందుల కిట్టి యువతీమణినిఁ జేపట్టుటయే గదా సార్థకము. కావున, నీమెను జేపట్టి జన్మసార్థకతఁ జేసికొనెద. నేనిప్పుడే పోయి దుర్ముఖునివలన నీమె యెవ్వరో యెఱింగి తండ్రికి రాయబారమంపెద. (అని పోవుచు వినుట నభియించి) అదిగో ఫకీరు పాడుకొనుచు ప్రవేశించుచున్నాఁడు.

(సుశర్మ ఫకీరు వేషమున పాడుకొనుచు ప్రవేశించును)

మాన—ఫకీర్జీ! సలాం !

ఫకీ—సలాం.

మాన—అయ్యా ! సమయమునకు దయచేసితిరి. మీసంగతి నేటియుదయముననే, నామిత్రుని వలన విని మీకొఱకై సంప్రయత్నించుచుంటిని.

ఫకీ—మానసింగుసాహేబు ! నన్ను పిలిపించునంతటి కార్యమేమి వచ్చినది? సత్వరమున జెప్పుము. (కొంచెమూగి) ఆఁ ! అక్కఱ లేదు. అక్కఱలేదు! నేనే జెప్పెదను(తనలో) ఈతఁడు సార్వభౌమపదవి నంద ప్రయత్నించుచున్నాఁడని వింటినిగదా ! అదియునుఁగాక ఈతని చేతియందుగల యీచిత్రమును బట్టి యీతని కీదుర్గావతిపై ప్రేమగలిగి యుండవచ్చును. కావున వీని కనుగుణముగా నాప్రశ్నలుండవలయును (ప్రకాశముగా) రాజా ! నీమొదటి ప్రశ్న జెప్పెద వినుము) నీకు దుర్గావతియందు మోహముగలదు. నీకామ్యమచిరకాలంబులో నే స్వాధీనము కాఁగలదు. రెండవది—(ఆలోచన నభినయించి తనలో. ఈతని రాజ్యకాంక్ష కనుగుణముగా నీవు మహారాజ వగుదువని చెప్పి యాసపుట్టించి కోతినాడించురీతి నాడింపవలయును, ఖుస్రూకును వీనికిని విరోధము పుట్టింపవలయును. అప్పుడు గదా నాయుద్యమము కొనసాగును)—(ప్రకాశముగా) ఢిల్లీ సామ్రాజ్యము నీహస్తగతము కానున్నది. అందులకు కొద్దిగా ప్రయాసపడవలయును.

మాన—ఆహా ! ఏమి ! ఈతని ప్రభావము ! నామనస్సునం గలయుద్దేశములు తెలిసికొన గలిగెను. (ప్రకాశముగా) ఫకీర్జీ ! ఎట్టి ప్రయాసలు.

ఫకీ—నీమార్గము మొదటకంటకరహితము గావలయును.

మాన—ఆకంటకము లెవ్వి ?

ఫకీరు—రాజ బంధువులు.

మాన—ఎవరు ?

ఫకీరు—అది నేను చెప్పరాదు. అట్టివి వెల్లడిఁ జేసిన ప్రమాదము.

మాన—అట్లు తలంపకుఁడు. నాయాత్మసాక్షిగా ప్రమాణించుచున్నాను వెల్లడి చేయనని-దానిని సెలవిచ్చి నన్ను కృతార్థునిఁజేయ వేడుచున్నాను.

ఫకీరు—అట్లయిన వినుము. మొదట ఖుస్రూతో చెలిమిఁజేసి నలీమును జయించుట—పిమ్మట ఖుస్రూను నాస్థానమునుండి తొలఁగించుట, నీవు రాజభవనమందు ముఖ్యపాత్రివగుట.

మాన—అవశ్యము మీరానతిచ్చినటుల మెలంగెద.

సేవకుఁడు—(ప్రవేశించి) అయ్యా! దుర్ముఖుఁడు మీయింటి వద్ద నెదురుచూచుచున్నాడు.

మాన—ఫకీర్జీ! దుర్ముఖుఁడు నాకొఱకెదురు చూచుచున్నాఁడఁట. అతని కలసికొందము రండు.

ఫకీ—(తనలో) ఇతనితో నేగి యాతనితో నేమి యాలోచించునో యరసెదఁగాక.

(అని ఇద్దరును నిష్క్రమింతురు.)

ప్రథమాంకము సమాప్తము.

శ్రీ

దుర్గావతి

ద్వితీయాంకము.

మొదటిరంగము

స్థలము:- చందేలు సభాభవనము.

కాలము:-మధ్యాహ్న సమయము.

ప్రవేశము:-చందేలుఁడు, మంత్రిబుద్ధిసాగరుఁడు.

చందే—మంత్రీ! బుద్ధిసాగరా! ఏమీ! యీయనార్యులమూఢవిశ్వాసము! ఈవిశ్వాసమువలన దేశమెట్టి హీనస్థితిలోనికివచ్చినది! కానిమ్ము. అనార్యులకుత్తమధర్మములుపదేశింప నమకట్టి, రేపటియేకాదశిదినమున నాచేనేర్పాటుచేయింపఁబడిన సభకు ననార్యరాజులెవరైన వచ్చుచున్నట్లా?

బుద్ధి—మహారాజా! దేశభక్తి, సాంఘికోద్ధరణాభిలాషయు, పూజ్యమగు నిప్పటి మురకుల కట్టియుద్యమారంభమందానక్తి మొటులుండును. పైపెచ్చు సంఘోద్ధారకుల వీరుదూషింపకుండినఁజాలును! అదియేమి పదివేలు. చిత్తగించితిరా! దూతలకడ నీయనార్యులాడిన ముక్కిడిభాషణములు? వీఁడా మనకు నీతులునేర్పునంతటి ధీశాలి!

పీఁడా మనశాలి కాబలిదానాదిపుణ్యకర్మలువలదని బోధించువాఁడనియీ మమిక్కిలి పరిహసించిరి. గడామండలసంస్థానాధిపతియగు గోండు భూపతిమాత్రము ధీశాలి. కావున తమయాచారములు శాస్త్రసమ్మతములు కావనియును, నేలికవక్కాణించినదే యథార్థమనియును దెలిసికొని నేనువచ్చి మీ రాజానకిందుసహాయ మొనర్తు ననినుడివియుండెను.

సేవ—(ప్రవేశించి) అయ్యా! హజారంబున నెవ్వఁడో రాయబారి దేవరదర్శనమునకై వేచియున్నాఁడు.

చండే—ప్రవేశపెట్టుము.

రాయబారి—(ప్రవేశించి) మహారాజా! నమస్కారము.

చండే—ఓయీ! ఈయాసనముపైఁగూర్చుండుము. నీ వెందుండి? నీ పేరేమి? ఏమి రాయబారమును గొనివచ్చితివి?

రాయ—మహారాజా! నేను జయపురమునుండివచ్చినాడను నాపేరు దుర్ముఖుఁడందురు. రాయబారము జయపురాధీశ్వరులగు మానసింహ రాజావారియొద్దనుండి.

చండే—(ఆశ్చర్యముతో) మానసింహుఁడా! నాకు రాయబారమంపుటయా! ఇదిమిక్కిలి యక్కజముగనున్నదే! మాకును నాతనికిని వ్యవహారములంతగా లేవే? ఏదివినుపింపు మా రాయబారము?

బుద్ధి—(తనలో) మానసింహుని రాయబారమా! ఏదో కొంప మునిఁగినది. ఈతఁడు రాజపుత్రద్వేషి. రాజస్థాననాశనమునకై పలుపాట్లుపడుచుండునే! దండనాయకుఁడను గదాయని యగ్బరుచెంతఁజేరి కొండెములు పల్కి మాతేనిపై ద్వేషముకల్పించి. యుద్ధసన్నాహము జేయించుటలేదుకదా!

దుర్ము—రాజపుంగవా: మాతేని యానతిచేఁ దమ్ముదర్శింపవచ్చితిని. మాప్రభువు మీనమతంబునవదియింపుమని యానయిడి

నమాటలను వినుపించుచున్నాను. శ్రద్ధతో నాలకింపుఁడు. ఓచందేలుమహారాజా! బుందేలుకులజులు న్యాయప్రవర్తకులు. వివేకధనులు. రాజపుత్రులయందు ప్రతిమాన ప్రతిభాశాలురు. మీరు రాజమణిహారంబున నాయకరత్నంబురీతినలరారుచున్నారు. జాతిచేతను, నీతిచేతను విఖ్యాతిచేతను రాజులలో నెల్ల మేటిపై వాసిఁగాంచితిరి.

చండే—ఓయీ! ఈపలుకులు మానసింహుఁడు పలికినవే నా?

దుర్ము—ఓరాజేంద్రా! నిజము. మాతేనినోటనుండి వెలువడిన వాక్యములనే తూ-చ-తప్పకుండ చెప్పుచున్నాను.

బుద్ధి—(తనలో) వంచకుల పద్ధతులేయివి, తడిగుడ్డల బట్టి గొంతుకోత.

చండే—ఏమి! మానసింహుని నోటనుండి వచ్చిన వేనాయివి. ఆశ్చర్యముగ నున్నదే. ప్రజ్వలితాగ్నిహోత్రమునుధారసము వర్షించుచున్నదే! దారుణమగునగ్నిజ్వాలాసహితలోహగోళంబుల వెదజల్లు ఫిరంగి పుష్పగుచ్ఛంబుల వెదజల్లుచున్నదే! క్రూరమానసిమైన పెద్దపులి—సాధుత్వమును బయలుపుచ్చుచున్నదే? (అని మందహాసము చేయును.)

దుర్ము—ఓమహీరమణా! మాతేనిని మీరు లాతివిధముగాఁదలంచుచున్నారు. ఇంతుమీదిమిగుల పొరబాటని చెప్ప సాహసించి నందులకు క్షమింపుఁడు. మీరు పచించి సట్లాతఁడు వంచకులపట్ల నట్లేప్రవర్తించును గాని మీరనిన మాత్రమాతనికి మిగులప్రీతి.

బుద్ధి—దానికేమిలే! అది మేమెఱుంగనిది కాదు. నీరాయబారమును గానిమ్ము.

దుర్ము—ఓ రాజచంద్రమా ? "సకలసద్గుణసంపన్నుండవగు నీతో సంబంధము జేసికొనవలయునని నామనం బువ్విళ్లూరుచున్నది." మీకుమారీమణిని జయపురరాజ్యలక్ష్మికి సపత్నినిగాఁ జేతువుఁగాక, నీకుమారీరత్నము. తన లావణ్యవిలాసములచే నీమానసింహుని శుద్ధాంతము నలంకరించునుగాక ?"

చండే—ఆఁ! తెలిసె! తెలిసె! ఈతేనెమాటలు, ఈపొగడ్తలు నిందులకా. ఇఁక కట్టిపెట్టుము. మీమానసింహుఁడంతటివాఁడయ్యెనా? ఓరీ! క్షత్రియకులపాంసనా! కండ్లునెత్తిపైకెక్కెనవా! హానిసాధమా! అచ్చపుక్షత్రియకులమునకు మచ్చదెచ్చిననీవు హీనవృత్తిచే పరదేశస్థుల నాశ్రయించి వారిపంచ జేరి కమికెడు కూటికాసించు బక్కకుక్కవలె దుర్భరజీవనము నీడ్చునీవు ఇట్టికూతలుకూయుట కాశ్చర్యమేమి? హా! ఔరా! నీచకులోద్భవా! స్వకుల ధర్మాచార్యముల్ వీడి, న
న్నీరీతిన్ మదిసిగ్గులేక తగుదంచీవిట్టులీ నాకుమా
రీరత్నంబును సర్వసద్గుణ ఖనిం బ్రేమించి కోరంగ నే
సారంగేక్షణనిచ్చునే! పరిగనీ చందేలు; కామాంధుఁడా!

మీతేనికోర్కె యెన్నటికిని కొనసాగనేరదు. కొనసాగదు. హిందూమతమును మంటఁగలపి మ్లేచ్ఛసంబంధమొనరించినవానికి నాకుమారీమణి నొసంగుట కల్ల! కల్ల! అట్లొనరించి నచ్చక్షత్రియకులంబును సకళంకముగా నొనర్ప నీచందేలుఁడంత జ్ఞానశూన్యుఁడు కాఁడు. తన రాజ్యమును, తనస్వేచ్ఛను దనసోదరీమణులను తురకలపాలుగావించి మీదుమిక్కిలి తనశరీరమును గూడ వారలకే యమ్ముకొని తనక్షత్రియవంశమును కలుషితముగావించుకొన్న యీరాజాధమునకు నాపుత్రిక నెట్లు పరిణయమొనర్తును. పోయియీవృత్తాంతమును నీప్రభువున కెఱింగింపుము.

దుర్ము—దేవా! అల్లే విన్నవించెదనుగాని తమరతని యభిలాషముఁ జెల్లింపనిచో చెప్పుమన్న వాక్యములు కొన్ని మిగిలియున్నవి. వినుఁడు. "ఓ రాజా! నీవు మాకోర్కె నిష్ఫలముగావింతువేని నీరాజ్యమునకంతటికిని యకాలప్రళయము గల్గునని భావింపుము. ఈమానసింహుఁడొక కాలసర్పమని యెఱుంగుము. వీఁడు పగఁబట్టెనా యూరకవిడుచువాఁడుగాడు—అసంఖ్యాకంబులయిన చతురంగబలంబులతో వచ్చియవలీలఁ బుందేలుఖండును మంటగలపి మిమ్ముల ననాయాసముగా గెల్చి, జయలక్ష్మితోడను, రాజ్యలక్ష్మితోడను. నీకుమారీరత్నంబును బరిణయమాడి తీరెద. శత్రువులపాలిటి మృత్యుదేవతయగు నీమానసింహుని ధిక్కరించి బ్రతికిపోయినవాఁడెవఁడును లేడు. జాగరూకుఁడవై యాలోచించుకొనుము." ఇయ్యవి మాతేని కడపటివాక్యములు. ఏమయిన జీవితేచ్ఛగల్గిన నాతనితో బాంధవ్యమున కియ్యకొనుట మీకన్నివిధముల శ్రేయస్కరము.

చండే—ఔరా! నీరాయబారము నీవు నిర్వర్తించిపోక నీయనవసరమూర్ఖాలాపము లేలయాడెదవు? ఛీ! నీకును నీయేలికగుణములలవడినవి. నీదుర్ముఖుఁడను నామధేయమును సార్థకపరచుచుంటివి. నీవాగుడు గట్టిపెట్టుము—(నిరసనభావముతో) ఈచందేలునృపుఁడు మీతేని యాడంబరవచనములు విన్నంతమాత్రముననే గడగడ వడఁకుచున్నాఁడు......(కోపమున) చందేలుఁ డంతపిరికిపందగాడు. అంతబుద్ధిహీనుఁడుగాడు—ఆతనిశౌర్యమే పాటిదో యెఱుఁగనివాఁడును గాడు—మీతే దక్బరుపాదుషా సేనానాయకుఁడనుగదా? నాయొద్దననేక వేలమంది సైనికులుకలరు. నేనెవ్వరినైన నవలీలజయింపఁ జాలుదునని గర్వపడుచున్నాఁడుగాఁబోలును.

ఉ॥ మేటికి, సార్వభౌముఁడయి మించినయక్బరుపాదుషాకునీ
నాటికి సోదరీమణి నిమానముపీడి యొసంగి బావయై

మేటిచమూవిభుండవని మిన్నునుమన్నును గానకుండఁగా
యేటికిమానసింహుఁడను నీయభిధానము ధాత్రిఁగాల్పనే?

అతఁడక్బరుచక్రవర్తికి హితుఁడేయగుఁగాక, బంధుఁడేయగుఁగాక! చమూవిభుండేయగుఁగాక! యెవ్వఁడైననేమి? మాకులెక్కయా? ఈచందేలుని కంఠమున ప్రాణములున్నంతకాలము మీతని దుండగములుసాగ నేరవని వక్కాణింపుము.

(నవ్వుచు) ఈబానిసాధమునకు నీకులభ్రష్టునకు నాకూతు నిచ్చివివాహము సేయవలెనఁట. ఏమి! ఈమానసింహుని దుర్మదము. తానుబెదరించిన మాత్రమున భయమంది గడగడవడంకుచు నాపుత్రికను గొనిపోయి తనకాళ్ళకడఁ బడవేయుదునని తలంచుచున్నాఁడు గాఁబోలునే.

రాయ—అయిన మీరాతని కోర్కె నిరాకరించితిరన్నమాట?

చందే—ముమ్మాటికిని—సందియమేల?

దుర్మ—మీరు ముందురాఁబోవుననర్థముల గమనించియే మాటాడుచుంటిరా? మీరు కాలసర్పముతోఁ బగదలంచితిరి—బడబాగ్ని నిప్రజ్వరిల్లఁజేసితిరి—అగ్నిపర్వతమును భేదించితిరి. మీదుష్ప్రాప్తికి నేనేమిచేయుదును. కానిండు. వినాశముసిద్ధమైనది. (అని నిష్క్రమించును)

బుద్ధి—ఏమి? ఈనిరంకుశాధికారము! రాజునకేగాదు. వానియనుచరులకును గర్వము మితిమీఱియున్నదే?

చందే—అమాత్యవర్యా!—ఇంతటితో నేఁటికిసభఁజాలింతము.

(మంత్రులు సభికులు-నిష్క్రమింతురు.)

చందే—(ఆసనముదిగివచ్చి నిట్టూర్పువిడిచి) హృదయమెంతకలవరమందుచున్నది. ఇదివఱకనార్యులసంగతిం జరించు నార్యులదురాచారములకే మిక్కిలివరితపించుచుండ "గోరుచుట్టుపై రోఁకటిపోట"నుతి నిదికూడ సంప్రాప్తమయ్యెఁగదా? దీనినుండి బయలుపడుటకు మార్గములేదా? (ఆలోచించి) మానసింహుఁడటువంటివాడేయగును. ఆనిమునకు—ఆకులభ్రష్టునకు—ఆదేశద్రోహున కుచితానుచితములు, పాపపుణ్యములు, మానాభిమానము లనువివక్షతకూడనా?—ఈతఁడిప్పుడు తప్పక నక్బరుపాదుషాతోఁ జెప్పును—ఏలచెప్పకుండును—చెప్పిన జెప్పినట్లెల్లయాఁతడు చేయకయుండును.—ఆలివంకవారాత్మబంధువులుగారా? అసమాన శౌర్యధైర్యగాంభీర్యయుక్త చతురంగబలసమన్వితరాజాధిరాజగు నక్బరుపాదుషాతోడపా వైరముఁబట్టినపట్టుఁ జెల్లించుకొనుటలో నాతనికిఁగల పట్టుదల యితరులకుండుటరిది. అట్టియక్బరుతో వైరమూనుట పులితోఁ జెలగాటముఁగాదే. అతిభీషణరోషపూరిత మృత్యుదేవతావక్త్రదంతంబు లూడఁదీయ బ్రయత్నించుటఁగాదె—అల్లయిన జయముకలలోనివార్త—అట్లని నాపుత్రికామణి నాతనికిచ్చియుద్వాహ మొనర్తునా?—అదివట్టినగుబాళే?—అదియట్లుండగా విశేష రాజరాజ్యాంగనీతివిశారదయగు నాతనయ యిట్టివానిని వరింపయమాడుటకంగీకరించునా? భారతమాతృగర్భమున నుద్భవించి పౌరుషవంతుఁడని పేరువడసిన సుక్షత్రియాన్వయసంభవుఁడనగు నాకుసంపూర్ణనాశనము రానున్నను నట్టినీచకృత్యమున కిష్టపడుదునా? వంశక్రమాగతయగు బుందేల్ ఖండ్ రాజ్యగము, నాతరముననే మ్లేచ్ఛశత్రుహస్తగామినియైన యగుఁగాక—పుత్రకళత్రమిత్రబంధుసమేతుండనై సైన్యసమూహములతో సంగరముఖంబున ప్రాణములర్పింపవలయుదనుగల్గినను గల్గుగాక. గుణరూపవైభవంబుల నపరరమాదేవియై వెలుగొందునాకుమారీమణిని హిందూమతధ్వంసకుఁడైనయామానసింహునకొప్పగించి పరమపవిత్రమగు హిందూమతము నపవిత్రమొనర్తునా? అటులెన్నటికి నీ చందేలు నృపతి సేయఁజాలఁడు! చేయఁడు! (అని నిష్క్రమించును.

ద్వితీయాంకము. రెండవదృశ్యము.

స్థలము.—మానసింహుని యుద్యానవనము

కాలము—సాయంసమయము.

(ప్రవేశము. మానసింహుఁడు.)

మాన—(విరహముతో) హా! ఆ చెలువల చెలిఁ గాంచక నేనీయిలననువుల నిలువఁగలనా? నాడెంద మమ్మందయానయగు దుర్గయందుఁ గ్రిందుకొనియున్నది. ఆపసిఁడిబొమ్మ నవలావణ్యతారుణ్యశృంగారం బప్రతిమానముగదా! కాంచన ప్రభాభాసమానగాత్రము నభాసిలునామె మెలప్రాయంబు లాజలుపొంగలమున వేపినరీతిని విరహాగ్ని పాల్సేయుచున్నది. పూవిల్తుని నిశితాంబక ఘాతలకుఁజిక్కి బాధపడఁగలనా? ఏమి సేయుదును. (అనియాలోచించి) దుర్ముఖుఁడింకను చేరలేదు, వెళ్ళినపని యేమైనదో?-ఏమగుటకేమున్నది. సర్వవిషయంబు లెఱింగినచందేలుఁడు తనపుత్రికామణిని సగౌరవముగా నాకర్పించుటలో నెన్నటికిని వెనుకంజవేయఁడు. ఆహా! అప్పుడుగదా నాజన్మము ధన్యమగును. అడుగో దుర్ముఖుఁడు. ఏమి? ఇతనిముఖము విన్ననై క్రోధవిస్ఫులింగములఁ జూడరాకున్నది.

దుర్ము—(ప్రవేశించి) (జనాంతికముగా) చందేలురాజు సభాభవనమున పదుగురిలో నన్నుఁగూడఁ దిట్టెగా! దానికిఁ దగినశాస్తి చేయవలయును. నేను సార్థకనామధేయుఁడనా? నాకు నేలికదుర్గుణములలవడినవా? సరేకానిమ్ము; మానసింహునకిట్టులైన వీనిపై నలుకఁ గల్పించి—యసూయవృద్ధిపొందించి—రాజ్యభ్రష్టుని గావింతునుపాయమాలోచించెద. (సమీపించి) మహారాజా! వందనములు.

మాన—మిత్రమా! నీవుపోయినపని సానుకూలమా?

దుర్ము—ఏమిసానుకూలము?

మాన—(ఆశ్చర్యముతో) దుర్ముఖా! అదేమట్లనుచున్నావు? ఆనీచుఁడంగీకరింపలేదా యేమి?

దుర్ము—అన్నమాటయే.

మాన—ఏమి! ఏమి! ఆతుచ్ఛుఁడు తనకుమారీమణిని నాకిచ్చుటకు నిరాకరించెనా? నిరాకరించెనా?

దుర్ము—నిరాకరించుటయేగాదు.

మాన—మరేమిఁజేసెను?

దుర్ము—ఏమిచెప్పుదును! చెప్పుటకు నోరాడకున్నది.

మాన—నన్ను బాధింపక యాక్రూరుఁడు నన్నేమనెనో చెప్పుము?

దుర్ము—బాధఁబెట్టువాఁడను నేనుగాను.

మాన—నీవుగానిచో నాచందేలునృపాధముఁడా! నన్ను బాధించునంతటివాఁడా! నన్ను బాధపెట్టెదనని నుడివెనా? లేక యట్టియభిప్రాయమును వెల్లడించెనా? సత్వరమునఁ జెప్పుమా? అట్లే నుడివియున్న నీప్రపంచమున జీవములతో నుండఁగలఁడా? సత్వరముగఁ జెప్పుము.

దుర్ము—బాధఁబెట్టెదనని నుడివినదియుఁ గొంతమేలే.

మాన—అదియుఁగాక (ఆతురమున) దుర్ముఖా! ఏమనెను, ఆతులువయేమనెను. సత్వరమునఁ జెప్పుమా! దాపక? దూషించెనా? తూలనాడెనా?

దుర్ము—అదియునుజరిగినది. మిమ్మే కాదు.

మాన—పాదుషానుగూడదూషించెనా? మదాంధుఁడు, వాఁడెవ్వరిని నిందింపఁడు?

దుర్ము—మిమ్మును, పాదుషావారిని, నన్నునుగూడ దూషించెను.

మాన—ఓహో! వాఁడు నిందించెనా? యాద్రోహి నిందెంచెగా ఏమి యాప్రమత్తునికండకావరము. అంతసాహసమా?—అంతనిర్భయమా? అతనికి వినాశకాల మాసన్నమైనది. లేనిచో నిట్టిదుర్బుద్ధి వొడమదు. దుర్ముఖా! వాఁడేమనినిందించెను?

దుర్ము—చెప్పుటకునోరాడకున్నది. చెప్పకతప్పకున్నది. నిండుసభామధ్యంబున సభవారెల్లరు వినుచుండఁగా బొబ్బరించుచుమీమాటయటుంచుఁడు. మీతల్లిదండ్రిలను మీదుమిక్కిలి మీబాంధవులను పాదుషావారిని నొకటిగాదు రెండుగాదు మూఁడుగాదు నోటికివచ్చినట్లెల్లఁ దిట్టెను.

మాన—ఏమని?

దుర్ము—మీది సంకరజాతియఁట—మీరు మతధ్వంసకులఁట. అభిమానహీనులఁట. క్షత్రియపాంసనులఁట—ఆపాపికినోరెట్లువచ్చెనో గాని యింకను నేమేమియోతిట్టెను.

మాన—ఏమి? ఆయధమాధముఁడట్లు ప్రేలెనుగా! మాది సంకరజాతియా? వానిది మహోత్తమజాతియా?—నేను మతధ్వంసకుఁడనా? అతఁడుమతోద్ధారకుఁడా?—నేనభిమానహీనుఁడనా—అతఁడభిమానసహితుఁడా?—ఏమి యాతనిక్రుళ్లుపాటు. తరువాత! తరువాత

దుర్ము—మీదుమిక్కిలి మీవంగడమున స్త్రీలకు పాతివ్రత్యమే లేదఁట! పురుషులకు పౌరుషమే లేదఁట!

మాన—ఆఁ! ఆఁ! ఏమి? మాస్త్రీలకు పాతివ్రత్యమే లేదా? పురుషులకు పౌరుషమే లేదా? కండ్లునెత్తిపైకెక్కెనా? ఇంతనిర్లక్ష్యమా? ఎంతకుఁదెగించె నీతుచ్ఛుఁడు, నాకుపౌరుషముకలదో లేదో

వాస్తవముచిరకాలంబులోనే స్వయముగానెఱుంగఁగలఁడు. అన్నా! ఎట్టిమాటలాడెను. ఎంతకర్ణకఠోరముగఁబల్కెను.

దుర్ము—సావకాశముగ నంతయువినుఁడు.

మాన—అక్కరలేదక్కరలేదు! తెలిసె! అతనిపేరు వినినంత నాయొడలంతయు భగ్గున మండిపోవుచున్నది. ఆదుర్మార్గుని కండక్రొవ్వడంచినఁగాని నాకు మనశ్శాంతికలుఁగదు.

దుర్ము—రాజేంద్రా! ఇంచుకవినుఁడు వానిదుర్భావముల, "ఆ నీచునకు నాకుమారిమణి నొసఁగుదునా! వాఁడేమిచేయునో చూచెదఁ గాక—అతిక్రూరుఁడును, జారుఁడును, కపటచిత్తుఁడును, మూర్ఖుఁడును నైన నీయేలికకుఁ జెప్పుము. పొమ్ము" అని నిండుపేరోలగంబున దూషించి సభికులచేనవ్వించి మనల హేళనకుఁ బాత్రులుగఁ జేసెను. ఏమిసేయుదును. ఆపరిభవంబును నేనే సహించుకొనలేకపోయితిని. తత్క్షణ మాతులువకంఠము నాకత్తికెఱలు జేయనెంచితినిఁగాని అసహాయుఁడను. కాలమెఱిఁగి వర్తింపవలసివచ్చినది.

(తెరలో) దుర్ముఖా! దుర్ముఖా!

(అని కేక వేయుదురు)

దుర్ము—చందేలుని సభామండపమున జరిగినసంగతులివియే?

మాన—నిన్నెవరో పిలుచుచున్నారు చూచిరమ్ము.

దుర్ము—చిత్తము. (అని నిష్క్రమించును)

మాన—మాది సంకరజాతియా! నేనభిమానరహితుఁడనా? పౌరుషహీనుఁడనా? మాస్త్రీలు పాతివ్రత్యదూరులా? ఛీ! ఛీ! రాజ్యగర్వాంధా! గర్వించి, మదించి, పోతరించి, తెగించి, యిట్లునిందింతువే? ఒకవేళ నీకుమారీమణిని పరిణయముగావింపక పోవుదువుగాక, నన్ను దూషింపనేల? నీవట్లు నన్నుదూషింపుచుండ సభవారు నవ్విరిగా?

పరాభవము—పరాభవము—దుర్మార్గము—దుర్భరము—ప్రతిక్రియ—దీనికి ప్రతిక్రియయేది—యుద్ధమునకుఁబోయి జయించి పదభ్రష్టునిఁగావించుటయా—నాబలముచాలదే-లేక యక్బరునొద్దకుఁబోయి యుద్ధమునకుఁ బురికొల్పుదునా?—హిందూమొగలాయి సమ్మేళనమునకై పాటుపడు నక్బరుచక్రవర్తియు కారణముగ నామూలాలమునవానితో రాజీఁ జేయఁజూచునుగాని పగఁబూనునా? పూనఁడు. అట్లయినజయించుమార్గము లేదే?

ఎంతటిపరాభవము—ఎంతటిపరాభవము—దుస్సహము- దుర్భరము—అనన్యసామాన్యప్రతిభాశాలినైన నాకు, ననంతకోటిమ్లేచ్ఛసైన్యపరి రక్షితదుర్గమజయపురరాజ్యాధినాథుండ నగు నాకు, వివిధకాంచనరత్నవస్తువాహనాంబర దాసీజనాద్యనేక పరిధానములతో హరిణశాబకనయ నోపమానతరళతరాపాంగ దృక్ప్రేక్షితనవయువ్వనాంగిని బరిణయముగావించి గౌరవించుటకు మారిట్లుపరిభవించునే! ఆహా! ఈపరిభవంబెట్లోర్చుకొందును. దుర్భరసంతాపకారణాస్మన్నిర్లక్ష్యకరుషభాషణజనిత పరిభవక్లేశము ప్రజ్వలితదారుణహుతాశనకీలాజాలంబులట్లు మామకహృదయజనితగుణంబుల నెల్లదహించుచున్నదే? వివిధసామంతామాత్యపురోహితాప్తబాంధవాది బుధజనోపదిష్టంబగు సభామధ్యంబున పరివేషభానుమండలచండఖద్యోతద్యోతమానసముద్యద్దేహుని. నసమానబాహుబలసమన్విత భూరితరవిపక్షవిక్షోభక్రియావిచక్షణ భీమబలాఢ్యుని, తృణీకరించి బ్రతుకఁగలఁడా? ఏమి? ఈనిర్లక్ష్యము. ఈదురహంకారము. ఈనిర్భయము. ఈమదోన్మత్తత. నేఁడిఢిల్లీసార్వభౌమునంతవాని నరచేతినిమ్మపండువలె మదీయేచ్ఛానుసరణముగ నడపించుచున్న యప్రతిమాన ప్రజ్ఞావంతుఁడనని యెఱుంగఁడో? వికటామర్ష కుటిలచటుల భృకుటీప్రకటలలాటతటనికటపటీయస్స్వేదోదబిందుసమవ్యక్తీకృతరోషావేశమామక వీక్షణమాత్రంబున

సకలభారతీయులును గడగడలాడుచుందురే. అట్టియెడ వీఁడనెంత్క రాజపుత్రులెల్లరేకమై యొక్కుమ్మడియుద్ధమున నిల్చిపోరినను క్షణమాత్రంబులో నిజచతురంగబలంబులతోఁ బోయి యుక్కడంపలేనా? నావరపరిపంథిసైన్యమహారణ్యదావానలంబగు పరాక్రమటోపాయమా యాప్రయోగపరిపాటీపాటవం బెందుఁబోయినది?

అయ్యో! తుదకు సామాన్యసామంతరాజాధమునిచే తిరస్కారణముగా వంచింపఁబడితినిఁగదా! మానసింహా! తుదకు నీవెట్టిపరిహాసపాత్రుఁడవైతివి? లోకులిదివిన్న నిన్నుచులకఁజేతురే! ఇఁక నీకేదారి? సిపునలుగురిలోన తలనెత్తుకొని తిరుఁగుటెట్టు. ఈపరిభవదుఃఖసాగరంబునమునింగి దరిఁగానక విలవిలదన్నుకొని చావలసినదేనా? అపక్రరాక్రమయుతుఁడై. యని వార్యధైర్యగాంభీర్యయుక్తుఁడై. నానానేకసామంతనమ్రశిరః కిరీటమండితనవరత్నకాంచనప్రభాభాసమానపాదాంబుజుండై. సర్వజనస్తవనీయుఁడై, యలరారినవానికిట్టి భంగపాటు రాజెల్లునే? ఆనాఁడా చిత్రంబును జూడవలె ననువాళ యేలపుట్టవలె. బుట్టెఁబో, దుర్గావతిపై నామనంబుదగులనేల. దగిలెఁబో, నేనేలదుర్ముఖునిరాయబారమంపినాఁడ-అంపితినిబో, నన్నుగణింపక నానీచుఁడీవిధముగా పరిభవింపనేల? ఇట్టిపరిభవమునుబొంది సాటివారిలోఁ దలయెత్తుకొని జీవించుటకంటె చచ్చుటయుత్తమము (అని కైజారుతీసికొని పొడుచుకొనబోయి కైజారుఁబారవైచి) ఆహా! ఆత్మహత్య కడుపాపకరము. అపకీర్తికి కడుమూలము. లోకులిదివిన్నవీఁడు ప్రతీకారమాచరింపలేక దుర్బలత్వమున నబలయట్లుప్రాణములఁ బాసెననునింద కలకాలము భూమిపైనిలచిపోవునే? అట్లని యీనిందకువెరచి యీపరిభవమును సహింపవలసినదేనా? సహింపవలసినదా? కాదు, అట్లుఁగాదు ఎట్లయినను ప్రతీకారముచేసి యేతీరవలె- ఆచందేలునృపాధముని దుర్గము నఖండవాహినీసమేతముగాబోయి ముట్టడించి సాధించి యా

డించి-వేధించి, యెవతెమూలమున నాకీకరిభవము సంప్రాప్తమైనదో యామెనుగ్రహించి వివాహమాడితీరవలె.

(అని ప్రస్థానము)

ద్వితీయాంకము.

మూఁడవదృశ్యము. స్థలము దుర్గాలయము

కాలము.—జాముప్రొద్దు వేళ.

ప్రవేశము.-భైరవుఁడు కృపాణధారియై రాజకుమారుని నరకుటకుసిద్ధముగానుండును. దుర్ముఖాదులు మద్యపానమత్తులై యల్లరిచేయుచుందురు)

రా—కు—గీ॥ తండ్రి నేనుజేసిన గొప్ప । దప్పదేమి
నన్ను నిట్టుల బాధింప । న్యాయమౌన
నేఁడు మీఁదగు కాళ్ళంట । వేఁడువాఁడ
పరమకరుణాత్ములౌచు కా । పాడుఁడయ్య.

అయ్యలారా? మీకు నేనేమియపకృతిఁ జేసితిని. నన్నేలవధించెదరు. మీ కాళ్ళంటి వేడుకుందును. నన్ను రక్షింపుఁడు తండ్రులారా!

భైర—బాలకా! నిన్నిప్పుడే యీదేవికి బలినీయవలయును. నీవే నేరమును చేయలేదు! చేయనక్కరలేదు. తెలిసినదా?

రా—కు—మీరు పెంచిన శరీరమును మీరే యీవిధముగా నేల పాలుగావింతురే.

భైర—ఔఁ. నిన్ను ప్రేమించి పెంచినది నీపై వాత్సల్యముచేఁ గాదిందులకే.

రా—కు—అయ్యలారా! మీపాదదాసుఁడనై వర్తింతును. మీకు నమస్కరింతును, మీకిష్టమువచ్చినరీతి మెలంగెదను. నాపైఁజాలి వహింపుఁడు. కరుణింపుఁడు. హింసపాతకమని మీమతము బోధించుటలేదా? నరబలి హింసగాదా? అందులకిశుహత్య పాపకరముగాదా?

గీ॥ సతతము మీకు దాస్యమొనర్చి । బ్రతుకువాఁడ
మీకునిష్టమయినరీతి । మెలఁగువాఁడ
నవని నరబలిపాపమ । టంచుచాటు
చుండలేదేమి మతము తు । సుగుణవర్య!

భైర—ఓరీ! బాలకా! నీవాగుడుగట్టిపెట్టుము. నీవా నాకునీతి నేర్పువాఁడవు? నీయుపన్యాసముఁ గట్టిపెట్టుము. పాపమఁట, మాదేవికి దియిష్టమఁట. మాదేవికిష్టమగునది పాపమేయగుఁగాక, నరకదాయకమే యగుఁగాక యెట్టిదైనను మేమాచరించుటకు వెనుదీయము. ఇయ్యది మా కాత్యాయనియాన!

రా—కు—తండ్రీ! వధయనుమాట చెవులసోకఁగనే దేహము గడగడవడంకుచు కంపించుచున్నది. నాలుక తడబడుచున్నది. నోట మాటరాకున్నది, నన్ను వధింపక మన్నించి పుణ్యముగట్టుకొనుఁడు.

భైర—కాలవిలంబనమగుచున్నది. నీకిదితప్పదు, తప్పదు. కాళికాదేవికి నమస్కరించి వేడికొనుము.

రా—కు—(గద్గదస్వరముతో) హా! పాపవిధీ!

చ॥ ధరణిని నెట్టిదుష్టమును । తారనుజన్మమునందినాఁడనో
నరులనెవ్వరిన్ వెనుక । జన్మనుహింసను బెట్టినాఁడనో
కరుణయొకింతలేకఁ జాలి । కాండ్రకు ద్రోహము సల్పినాఁడనో.
యరయఁగ దప్పత్యలంబి పుడ । యక్కట నాకను భూతమయ్యెగా?

నాదురవస్థకేమని చింతింతును.

ఉ॥ ఆకలిబాధచేఁ దిరుగు వ్యాఘ్రము వాతను జిక్కఁ బోయగా
లేక, కరంబుఁ గొట్టుకొను లేడివిధంబున క్రూరకర్ముఁడౌ
యీకలుషాత్ముచేతఁ బడి యెంతయు దుర్మరణంబు నొందఁగా
నాకు లిఖించితే నొసట నా యొనరించిన పాపమెట్టిదో.

హా! పరమేశ్వరా! నన్ను కాళికాదేవి బలికై యే సృజించితివా? ఇప్పుడు నన్ను కాపాడువారెవరు। ఆర్తరక్షణా! నన్నీ విపత్సముద్రమునుండి దరిజేర్పవా? ఈదాసునిఁ గాపాడరావా? ఓయార్తజనరక్షకా!

సీ॥ మొసలిమోమునఁ జిక్కి మొరపెట్టవే వచ్చి
కరిరాజు దరిజేరి కావలేదె.
తండ్రిపెట్టు బలు బా ధలఁ జిక్కి వేడ నా
ప్రహ్లాదుఁ బ్రీతిఁ గాపాడలేదె.
దుస్సాసను బారి తొలఁగింప ప్రార్థింప
నెలమిఁ బాంచాలి రక్షింపలేదె.
తనయుఁడు చనిపోయి నిను వేడ విప్రుఁడు
పుత్రునొసఁగి వాని బ్రోవలేదె
ఆర్తరక్షణబిరుదాంక! యరసి నన్ను
వారిచేతులనుండి త ప్పింపరాదె
ఇంచుకైనను జాలి వ హింపరాదె
యేను జేసిన పాపం బదేమి దేవ.

ఆపన్నరక్షకుఁడవను బిరుదమును వహించిన నీవిప్పుడు దాని నిర్వ్యర్థముగావింపకుమా? నీకును నాపై కోపమా? వలరక్షింపరావు?

భైర—నేనిఁక జాగు సేయరాదు. ఆగొంతుకఁ గట్టిపెట్టి మా హైమవతికి నమస్కరింపుము.

రా-కు—అయ్యో! తల్లీ! కాత్యాయనీ! ఓజగజ్జననీ! ఓకాళి

కాంబ! ఈసమస్తజీవరాసులను సృష్టిజేసి, పెంచి, లయింప పాల్గొందువా

(అని నమస్కరించును)

అందఱు—జై. భవానీ! జై, కాత్యాయనీ

(భైరవుఁడు కుమారునిజంప ఖడ్గము నెత్తును. పురుషవేషమున దుర్గావతి వచ్చి కత్తి బట్టుకొనును)

దుర్గా—ఈహత్య యేమి! సోదరులారా! వలదు వలదు.

(చందేలుఁడు ప్రవేశించును)

చందే—కుమారా! యిటురమ్ము (అని రాకుమారుని దగ్గఱకుఁ దీసికొని) అన్నలారా! యీఘోరకృత్యమేమి?

భైర—(సరోషమున) మామాతయాజ్ఞ యిట్లున్నది.

దుర్గా—యిది ఘోరకృత్యమే! దీనిని మీమాత యెట్లుసేయుమనెను? చేయకపోయిన కోపగించునా? యిట్టిబలులనిచ్చిన నీకు సర్వసంపదలొనఁగూర్చునా? యేమిచిత్రముగనున్నది?

చం॥ కనికరమింత లేక బసి కందుల నీగతి కాళికాంబకున్
గొనిచని యిట్టులం బలులఁ గ్రూరతనిచ్చుట న్యాయమయ్య మీ
మనమున నెంచి చూడఁగను మంచిదటంచును దోఁచెనయ్య! ధా
త్రిని శిశుహత్యపాతకము దేవియు మెచ్చునె యిట్టి కృత్యముల్.

చందే—అనార్యసోదరులారా! మీకిది కడుపాపప్రదము నుఁడీ? హింస కీమతమును సమ్మతింపదని యెఱుంగరా?

రాకుమా—నామొఱ విని నను గాపాడవచ్చిన నావేల్పులారా! నమస్కారము (అని చందేలుని పాదములు పట్టుకొని) తండ్రులారా! ననురక్షింప వేడుకొనుచున్నాను.

చందే—కుమారా! చింతిలకుము. నీకు నా ప్రాణములున్నంత కాలమును యేభయమును లేదు.

దుర్మ—(తనలో) శాబాష్! ఎంతయదృష్టము. వెదకెడు తీవ కాళ్లం దగులుకొన్నట్లయినది. ఈతని బలుకులంబట్టిచూడ తప్పక చందేలు నృపుఁడే అవశ్యకమున్న వాఁడాతని కుమారుఁడై యుండును. వీరి నిరువుర నిప్పుడు నీవు పట్టిరా, నేనంతగఁ బ్రయాసపడనక్కర లేదు. కానిమ్ము. పట్టుకొనునట్లు హెచ్చరించెద.

చందే—చం॥ ధర,బలి గారమంచును మతేతంబులు ఘోషిలుచుండ [నెట్టులన్

నరబలిసేయ బూనుదువు కే న్యాయవిరుద్ధము కాద, దీని శం
కరిమిము జేయుచున్నద యొకార్యము లామెకు సమ్మతంబులా
నరగునమాను, వీనివయితేజాలి వహింపుము,ధర్మమెంచుమా॥

అన్ని మతములు "అహింసాపరమో ధర్మః" అని బోధించుటలేదా? అట్టియెడ హింసకు మీ భవాని యెట్లంగీకరించును. అదియునుఁ గాక, నీవలె జననమొంది చాలకాలమువీవలె సృష్టివైచిత్ర్యంబులఁగాంచవలెనను కుతూహలమున నుండు వారి యాసలకు భంగముగలుగఁజేసి చంపుట న్యాయమా?

భైర—(కోపమున) ఇది న్యాయమా, న్యాయమా యనివది మాట్లు రెట్టించితివే. న్యాయమో అన్యాయమో, ధర్మమో అధర్మమో, దుష్టమో యియ్యది శిష్టమో, యిదియిట్టిదని నిర్ధారణచేయుటకు మీరు దేవులా? మిమ్ముల నెవ్వరైన దెలుపుమని కోరిబొట్టు పెట్టి పిలచిరా? యేటికి నోటికి వచ్చినట్లెల్ల ప్రేలెదరు. మాదేవికోరినది. మాకిష్టమైనది. కావున మీరు మాటాడక వెడలిపొండు. పోకున్న మీకుకూడ యీగతియే పట్టఁగలదు.

దుర్గా—మీరు వట్టిమూర్ఖులవలెఁ గన్పట్టుచున్నారు. రోగికివైద్యుఁడు చెప్పిన పథ్యము రుచించని విధమున మీకు సాహితము వెగటాయెఁగా?

భైర—వీరల విధము కృతిమించి రాగమునఁ బడుచున్నది. మీరలు మీవాగుడు కట్టిపెట్టెదరా లేదా? బాలకా! కాలవిలంబనమగుచున్నది. రమ్ము. (చేయిఁబట్టుకొనిలాగును)

చందే—నాకంఠమున బ్రాణములుండ నాబాలకుని విడువను. కావలసిన నాశరీరమిత్తును గైకొనుము.

దుర్మ—మిత్రమా! భైరవా! వారట్లు వదరుచుండ నింకను యుపేక్ష జేసెదవేల. వీరలను బంధింప యీమనమిత్రులకు నాజ్ఞాపించి స్వేచ్ఛగ నీపనిని నీవు నిర్వహింపుముఁ

భైర—మిత్రులారా! సత్వరమున వీరిని బంధింపుఁడు. వీరికి కేపీగతియె పట్టగలదు,

(అనార్యులు పైఁబడ నుంకింతురు. దుర్గావతియు చందేలుఁడును కత్తులఁదూయుదురు.)

దుర్గా—శా॥ మందప్రజ్ఞులుమీరునన్ను నెదిరింపంజూచుచున్నారయే
మందా! మీకును జీవితాశగలమే యెవ్వం బోలు లేకున్ననీ
చందంబేమిటి యేలనాకరములన్ చావంగనుంకింతురే
సందేహంబును లేకవే మరలుఁడీ చాల్పాలు ధీరాత్ములే॥

మీకు జీవితాశలేదా? యేల మీప్రాణములపైకిఁ దెచ్చుకొందురు. మానుఁడు మానుఁడు.

అనార్యులు—మీబెదరింపులకు మేముజడియు వారముకాము, మీరొక లెక్కయా మాకు. సరే; కాచికొనుఁడు (అని యుభయపక్షములు యుద్ధముఁ జేయుదురు. యుద్ధరనార్యులు క్రిందపడి చత్తురు. మిగిలినవారు చందేలును దుర్గను పట్టుకొని చేతులు కట్టివైతురు.

రా—కు—(తనలో) ఆహా! నేనెంతటి పాపాత్ముఁడ నొకదా!

ఏమి నా ప్రారబ్ధము నాకు సహాయ్యముఁ జేయవచ్చిన వీరుకూడ పట్టుపడిరే. ఎంతగల్గినది నామూలమున.

భైర—(కుమారుని నరుకనుద్యుక్తుఁ డగును.)

దుర్గా—భైరవా! ఇది నీకు తగదు. నరహత్య ఘోరపాప ప్రదముసుమా! కావున నా బాలుని మాత్రము వదలుము.

భైర—అనుచరులారా! వీరి నిందుంచరుఁడు. బసను గొని పొండు.

అనార్యులు—(చందేలును దుర్గను లాగుచు) రండి.

చందేలు—వీరికి బుద్ధిగరప బ్రయత్నించిన తుదకెట్లు పరిణమించెను.

(అని తాను దుర్గ, అనార్యులు నిష్క్రమింతురు)

రా—కు—అయ్యో! నాకెట్టి దురవస్థ సంప్రాప్తమైనది. (భైరవుని కాళ్లు పట్టుకొని) తండ్రీ! నాపై జాలివహింపుము.

భైర—(బాలకుని లేవదీసి) బాలకా! నిన్నింక కాపాడు వారెవ్వరును లేరు. నీవీ కాత్యాయనికి నమస్కరింపుము. జాలము సేయకుము.

రా—కు—అయ్యో! (అని గడగడ వడఁకుచు) కాత్యాయనీ! నాపై నీకింత కినుక యేల? నన్ఁగాపాడ నీకును భారమాయెనా? తల్లీ నమస్కరింపుచున్నాను (నమస్కరించును)

భైర—సిద్ధముగ నుంటివా!— జైభవానీ! (ఖడ్గము నెత్తును. సుశర్మ ప్రవేశించును.)

సుశర్మ—(ఖడ్గమును బట్టుకొని)

మ॥ ఖలులారా! మదమెక్కి ప్రాణి వధలం కే గావింతురే మూర్ఖ కాత

బలులఁగా మానుఁడటంచు నాజ్ఞనిడఁడే కే పాలించు మీరేము, మీ
రిలనా యాజ్ఞలనే రహస్యముఁన నేఁడే కే లాగునఁగా మీరంగాఁ
దలఁగా నిల్వగ నిచ్చునే తనువుపై కే ధాత్రీశుఁడుగా చెండగా!

ఓరీ నీచులారా! త్రాగుబోతులారా! మీకిదియేమి పనిరా? మీరు మదించి కన్ను మిన్నుగానక రాజశాసనము నుల్లఘింపుచున్నారు మీకును గాలమాసన్నమైనది.

రా—కు—తండ్రి రక్షింపుము (సుశర్మకాళ్లపైఁ బడును)

సుశర్మ—మీకొకపర్యాయము శాస్తియైనగాని మీపని మీరు మానరు—నీవు వీరలకు నాయకుఁడవై మదించి, గర్వించి, తెగించి, రాజాజ్ఞనుల్లంఘించుటయ గాక మీదు మిక్కిలి మీకిదితగ దనిబుద్ధిఁగరపవచ్చిన వారిని బాధింపుమని యాజ్ఞాపింతువా? సరే కానిమ్మల్లదే వారి సందడి సచ్చట వినిపియున్నాఁడు యేలిక, అందులకు బోవుదము రండు. (అందఱు నిష్క్రమింతురు)

దుర్మ—(సమ్మతిగ దప్పించుకొని) అమ్మయ్యా! వీని కంటఁబడకుండ దప్పించుకొంటిని. కాని వీరి చర్యలన్నియు చాటున నుండి కాంచవలె— (నిష్క్రమించును.)

నాల్గవ రంగము.

స్థలము—ఆవనమందలి మఱియొక బాట-సమయము జాముప్రొద్దువేళ ప్రవేశము-చందేలుఁడు, దుర్గ, గోండు నృపాలుఁడు కూర్చునియుందురు.

గోండు—సరే! మీరిద్దఱు కాశికిపోయి వచ్చుచున్నారన్నమాట. మహాత్మా! మీ యుద్యమము నిర్విఘ్నముగా కొనసాగుచున్నదా?

చండే—గోండు సార్వభౌమా! మీవంటి వారి యంతరాత్మలఁ జేరి నా భగవంతుఁడు కొనసాగించుచుండఁగా నేమి లోపము కలదు. ఆధారమంతయు నా భగవంతుని దే.

గోండు—చండేలు సార్వభౌమా! మీ దేశభక్తి, మీ మహాత్మభక్తి, మీ మతాభిమానము, మానవసేవయు నెంతయు కొనియాడఁదగినవి. ఇట్టి మీ మార్గమునకు మధ్య రెండవరోధములు కలవు. అందొకటి మహమ్మదీయమతము. రెండవది మీ యనార్యుల శాక్తేయమతము. రెండవది మీ వచనముల వినినప్పటి నుండియు నా రాజ్యము నట్టి రహస్యపు నరహత్యలు పనికిరావనియు, అట్టిది జరుపవలదనియును రాజ్యమున శాసించి విధించియున్నాఁడను. కాని, యిట్టి వింకను రహస్యముగా జరుగుచునే యున్నవి. చూడుఁడీ వీరి మూర్ఖత! మహాత్ములైన మీకే యెగ్గుఁగావింప నుంకించిరి. ఇది యెంతయు నాలోపము.

చండే—నీకు తెలియకుండ రహస్యముగాఁ జేసిన లోపము నీదెట్లగును. మా మాట కేమి లే. ఆకుమారుఁడు రక్షింపఁబడిన నంతియే చాలును. దానికై నీవు ఆలోచింపవలదు.

గోండు—రహస్యమున రాజాజ్ఞ నుల్లఘింతురా? ఇట్టి వారి నుపేక్ష సేయఁజనునా? మిగిలినవారికి బుద్ధివచ్చునటులఁ దగినశిక్ష విధింపవలదా?

(సుశర్మ భైరవునితోను, రాకుమారునితోను కొందఱనార్యులతోను ప్రవేశించును.)

సుశర్మ—మహారాజా? వీరిదర్శనమువలన మనమెంతయు ధన్యులముగదా, ఈ మూర్ఖులు దుర్మార్గమున నా మహాత్ములను కష్టపెట్టనుంకించిరి. వీరి నుపేక్ష సేయఁ జనునా?

గోండు—ఓరీ భైరవా? నీచా! నీకింత కండకావరమా? నా యాజ్ఞ నుల్లఘింతువురా? నీవు చెడుటయేగాక వీరికి నాయకుఁడవై వీరిని కూడ పాడుచేయుచుంటివి గా? తగినశిక్ష ననుభవించెదవు లే. మంత్రిసత్తమా? ఈ మూర్ఖునకు శిరచ్ఛేదంబు గావించి యా మొండెములను కోటగుమ్మములకు వ్రేలాడఁగట్టుము. మిగిలినవారికి జన్మాంతము కారాగృహవాస శిక్ష విధింపుము. ఇయ్యది కాంచిన మిగిలిన వారికైన బుద్ధిరాగలదు.

చండే—గడామండలాధీశ్వరా? మొదటి నీయాజ్ఞ కూడ హింస గాదె.

గోండు—ఔను! ఇయ్యది దండనీతివిధానము.

చండే—కాదనను! హింసవలదని బోధించుచు హింసవిధించుట మన యుద్యమమునకు సాధ్యమైనంతవఱకు సద్దానిని తప్పించుట యుచితము. కావున మొదటివానికి మీ రెండవశిక్షయు, మిగిలి వారికి పశ్చాత్తాపము కలుగువఱకు కారాగృహవాసమును విధింపుము.

దుర్గా—(కీకంటితో గోండురాజును జూచుచు జనాంతికముగా) ఆహా! యేమి యీతని యందము నాఁటి చిత్రమున నున్న దానికంటె నిప్పటి సౌందర్యము పదంతలెక్కువగా నున్నది.

గోండు—మంత్రివరా! ఈ రాజేంద్రుఁడు వచించినదే సమంజసమని తోఁచుచున్నది. అట్లనే కానిమ్ము. చూచితివా వీరియౌదార్యస్వభావము. వీరిచే మనగృహము పవిత్రము కావలదా?

సుశర్మ—అవశ్యము!

గోండు—వీరిని తీసికొని సత్వరంబునఁబోయి యశ్వముల నూడింటి వాయత్తము జేసికొనిరమ్ము.

దుర్గా—తనలో నా యదృష్టము పండినది. తనివిదీర నీతని యానందామృతమును గ్రోల నదను కలుగును.

సుశర్మ—చిత్తము. ఓరీముష్కరులారా! యిప్పటికైన మీగర్వము డంగినదా? రాజాజ్ఞ రహస్యముగ నుల్లఘించిన తెలియకపోవునని తలంచితిరా? సరే! నా వెంటరండు.

రాకు॥—మహారాజా! నమస్కారము! (అనిగోండురాజునకు నమస్కరించును)

గోండు—విప్రవతంసమా! ఈబాలుని నీవెంటఁగొనిపోయి నా మేనమామ కప్పగింపుము. కుమారా! నీకేమియుభయములేదు. ఆతనికి కుమారులు లేరు. నిన్నేకుమారునిగా ప్రేమించిపెంచును. కావున నీవాతనివెంట నేగుము.

రాకు—చిత్తము—మీసెలవు—(అనిభైరవసుశర్మయనార్యులతో నిష్క్రమించును.)

గోండు—(తనలో) ఆరాకుమారుఁడట్లుతొలఁగి కూరుచుండుటకు కారణమేమైయుండును యాతని క్రీగంటిచూపులకు కారణమేమైయుండును ఒక్కమాటనైన మాటలాడఁడే! ఈసిగ్గునకు కారణమేమి? సెపుమా!

దుర్గా—(తనలో) ఈతనిపరిక్కఁజేరి చెక్కిలితనివిదీర ముద్దుగొందునా? బిగియారకౌఁగిలించుకొందునా? ఏమియా చిరునగవు.

గీ॥ కువలయా[illegible]దముఁగను ♦ గూర్చునంద
మా వదనశశిమండలం ♦ బౌరగాయ
సకలదిక్కులయందున ♦ జాలవరకు
సర్వ్వదరహాసచంద్రిక ♦ లుర్వ్విలోన.

వీనింగాంచుటం జేసి నా నేత్రంబులు సఫలమైనవి.

చండే—(ఇరువుర మోములవంకనుజూచి తనలో) రావలోకనంబులు చూడ వీరికొకరిపై నొకరికి ప్రేమ జనింపనోపుఁ గావుననిందు తడవునిలచుట యుక్తంబుకాదు. (ప్రకాశముగా) రాజా! సాయంకాలమగుచున్నది. మేము పోవలయును. నీవు నేసినమహో-

కారమునకు మేమేమి ప్రత్యుపకారముఁ జేయఁగలము. ఈ యుద్యమమున మాత్ర మేమరకుండుము, నాకు సెలవొసంగుము.

దుర్గా—(తనలో) అయ్యో? తనివిదీర మోమైనఁ జూడలేదే? నా యాశలు నిష్ఫలములయ్యెను. నాతండ్రికిట్టి తలంపుఁగలుగుటకును నా దురదృష్టమే కారణము.

గోండు—అయ్యా! మీరట్లు పలుకుటధర్మమా? మాయాతిథ్యమొకపూట స్వీకరించి మాయింటవసియించి, పావనముగావించి, నన్నుంధన్యుంజేసి, యేగుట యుత్తమమని నాభావము.

దుర్గా—(తనలో) దుర్గాదేవీ? ఇప్పుడైన నాతండ్రిని యాతని వేడికోలున కంగీకరించునట్లు చేయుము?

చండే—రాజా! మేమిందు తడవు మసలరాదు, ఇప్పటికే కాలహరణమైనది. మేము నిన్నటికే వత్తుమని వర్తమానమంపితిమి. మేము రాలేదనిబుద్ధిసాగరుఁడెంతయు నాందోళనపడుచుండును. కావున మఱియొకతెన్నునఁ దలఁపక మమ్మిప్పటికి వదలుడు.

గోండు—(దుర్గావతివైపునకుఁజూచుచు) అట్లైన తమ చిత్తము.

చండే—(నిష్క్రమించును.

దుర్గా—(తనలో) విడువవలసివచ్చెఁగదా...(అని వెనుకకుఁ జూచుచు నిష్క్రమించును.)

దుర్మ—(వేఱొక వైపునుండి వెలికవచ్చి) (జనాంతికముగా) తులసివనమున గంజాయివలె మా కునార్యకులమునందీతఁడుద్భవించినాఁడు. ఛీ! యిట్టిరాజున్న నేమి? చన్న నేమి? ఈతఁడట్టివాఁడని యెఱింగియుండియే యీతని కొలువుమాని, మానసింహుఁడు తగినవాఁడని వానికొలువుచేరితిని, వీఁడు పోయినగాని మాకులమునకు శాంతిలేదు.

కాన వీనినిప్పుడే సుశర్మకలిసికొనులోపుగా యీసమీపమున నేవిడదివచ్చిన నాసోదరులనురప్పించి, వీనినిపట్టించి బాధనివారణజేసికొందును. అటుపైన దుర్గావతీ చందేలులపట్టెద. (అనినిష్క్రమించును.)

గోండు—వీరికొఅకే యశ్వముల తెప్పించితిని. కాని, యయ్యది వ్యర్థమయ్యె. నాఁడలచిత్రఫలకంబున గాంచిన దుర్గావతీముఖపద్మ సౌందర్యమును, నేఁడీదుర్గాదాసుని ముఖసౌందర్యమును పోల్చిచూడ నొకేతీరున గన్పట్టుచున్నవి—వీరిద్దరును నేకగర్భసంభవులగుటచే నయ్యది సహజమే(ఆలోచించి) చందేలునకెవ్వరును కుమారులు లేరని వినియున్నానే? అట్టియెడ యీపుత్రుఁడెటువచ్చెను. నేనువిన్నదియసత్యమా—లేక యీచందేలుఁడే యనృతమాడెనా?—తప్పక యాతఁడే యనృతమాడినాఁడు—ఔను! నాకుమారుఁడని చెప్పునప్పుడుగూడ తడబడినాఁడు. ఆ! తెలిసె! తెలిసె! దుర్గావతి తండ్రితోడ పురుషవేషమున జనుచు సహాయము చేయుచుండునని వాడు సుశర్మవచింపలేదా? ఈమెతప్పక దుర్గావతియే. కావుననే యీమెసిగ్గుచే నాతో బలుకనైన వలికినది కాదు. ఏమి! యీమెసౌందర్యము?

సీ. ఘనసారమో చంద్రి ॥ కాపరిసారమో సుధా
　　పూరమో పారమో ॥ పాలతీనగవు
తొలదేటి బృందమో ॥ యింపైనకందమో
　　కాటుకయందమో ॥ కలికి కురులు
కలువలో కారుణ్య ॥ నెలవులో వలరాజు
　　చలువలో తొంచ ని ॥ చెలువకనులు
మధురనదీవిరో ॥ సుధలకు బావిరో
　　విరహసంజీవిరో ॥ తరుణిమోవి
గీ॥ రామరో సుకుమార ॥ ధామరో శృంగార
సీమరో గనంగ ॥ భామరూపు

ఈమెలోలువారలీ ॥ పృథ్విలోన నం
దైనఁగలరె యెన్న ॥ దైనఁగాని.

వెనుకనుండి దుర్ముఖుఁడు అనుచరులువచ్చి గట్టిగపట్టుకొని పెనఁగులాడుచుండు గోండురాజును బలవంతముగ చేతులు కట్టివేయుదురు.

గోండు—(బాధింపఁబడి) అయ్యో దైవమా! నాకెట్టియిడుమపాటు దెచ్చితివి (కోపముతో) ఓరీ మూర్ఖులారా! త్రాగుఁబోతులారా? దొంగపని చేయఁబూనితిరా?

దుర్ము—సోదరులారా! వానిని సత్వరంబున గుఱ్ఱముపై నెక్కించి తీసికొని పొండు-జాగుసేయకుఁడు.

అవాఁర్యులు—చిత్తము(అనిరాజును తీసికొని నిష్క్రమింతురు.

దుర్గావతి.

తృతీయాంకము

ప్రథమరంగము.

స్థలము:- వనమునందలి యొక బాట.

సమయము:- సాయంకాలము.

ప్రవేశము:- సుశర్మ.

సు—(నిట్టూర్పువిడచి) అబ్బా! ఎంతవెదకినను జాడుగాన్పింపకుండెఁగదా? పురప్రవేశ మొనరించెనేమో యనుకొందమనిన వేఱొకదగ్గరిమార్గము లేదే? సాయంకాలమగుచున్నది. మఱియొక చోటికేగు నగత్యమేమియుఁ గాన్పింపదు. అగత్యమే యున్న మొదల నాతోఁ జెప్పకుండునా?

సేవకుఁడు—(ప్రవేశించి) అయ్యా! దన్నాలండి (అని నమస్కరించును.)

సుశ—సేవకా! ఏమయినదిరా? మన యేలికజాడ లేమయినఁ దెలిసెనా?

సేవకు—నే నీ కానొంతా మెతికానండి బాబయ్యా! కాని యేలొన్నరిజాళ్ళే తెల్నదండి బాబయ్యా! కొందరిల్లాసొప్పేరండి బాబయ్యా.

సుశ—ఏలాగునరా?

సేవ—జయ్‌పుర మోళ్ళంట, ఓరోరాజభటులంట, ఏలొన్నర్ని కాళ్ళుసేతులుకట్టితీసుకు పోయేరంట బాబయ్యా.

సుశ—ఎవరు? జయపురరాజభటులా? మానసింహునిభటులా? బంధించితీసికొని పోవుచుండిరా?

సేవ—అవునండి బాబయ్యా—అంతేనండి.

సుశ—ఆహా! నేఁడట్టిమాట వినవలసివచ్చెను! వారుమన రాజ్యములోని కెట్లు కాలిడఁ జాలిరి. ఇంతలో నెట్లు రాగలిగిరి.

సేవ— అదినాకు దెల్దండి బాబయ్యా.

సుశ—(ఆలోచించి) ఆఁ! తెలిసె! తెలిసె! అవార్యుఁడై—మ్లేచ్ఛసహాయుఁడై—మానసింహుని స్నేహితుఁడై యుండి చేసిన దుర్ముఖుని కృత్యమై యుండవలెను. సేవకా! వాఁడితోఁ దుర్ముఖుఁడుండెనేమో తెలిసికొంటివా?

సేవ—దురుముక్కుడో గురుముక్కుడో నాకు తెల్దు. కానండి ఆరివాయకోడంట, ఎత్తరంట, లావంట, నల్లగానుంటాడంట, ఆనుముందర, తరోతరాజా!, తరోతమఁగిలొన్నళ్ళంతాంట.

సుశర్మ—అదిగో! తప్పక వాఁడే! మువ్మాటికి వాఁడే? ఆకృతకర్ముని—ఆవాఁడు మానసింహునితో చందేలున్నపాలును దుర్గనుఁబట్టియిచ్చెదనని బాసచేసినకలుషాత్ముని—కంటబడినతోడనే కటారిపాలుగావింపక విడచినందులకింతకలిగె. ఆనందడినసమయమున తప్పించుకొని పారిపోయి వాఁడిందుల కేగాఁబోలును. కానిమ్ము వృద్ధుడైన వాఁడెందుపోగ

లేదు? ఇప్పుడు మనము వారి వెనుక నశ్వములపై బోయిన జయపురము ను వారు చేరులోపల పట్టుకొనలేమా?

సేవకు — అబ్బా అదిమనొల్లగాదండి బాబయ్యా? ఆరు మంచి మంచిగుఱ్ఱాలెక్కి పోతున్నారంటండి. అరీపుత్తరానికి పోతున్నారంటండి బాబయ్యా!

సుశర్మ — అట్లయిన ఢిల్లీకి గొనిపోవుచున్నారన్న మాట! చీఁకటి పడుచున్నది. ఇట్టిసమయమున వారి వెంట నేఁగుటయు వ్యర్థమే! సేవకా! సత్వరముగ నీవేగి యాసరోవరతీరంబున కట్టి వచ్చిన యశ్వంబును తీసికొని మిగిలిన వానిని గూడ వెంట బెట్టుకొని రమ్ము. ఇంటికేగుదము.

సేవ — సిత్తమండి బాబయ్యా (అని నిష్క్రమించును.)

సుశ —

మ॥ విపరీతంబగు నీవిచారకర మా వృత్తాంతమే సత్యమా
యిపుడా దుర్ముఖుఁడెట్లు వచ్చె త్రుటిలో నేనెట్లుగ వెన్వెంటనా
నృపతిన్ గైకొని దీనికెంత మదిచింతింపన్ ప్రతీకారమే
యిపుడే యొక్కటితోవదే విభుని నా కేరీతి రక్షింపనా.

ఆహా! గోండునృపాలచంద్రమా! నీకెట్టి పాటుఁ గల్గినది. ఇన్ని దినంబులు సముదంచిత విఖ్యాతిమై, రాజ్యశాసనము నెల్లకొన వేలనిడికొని, నానానేక రాజాధిరాజకోటీరఖచితనవరత్నప్రభాభాసమాన పాదారవిందుండవై నిఖిలవందిమాగధ ప్రస్తూయమానపరమపవిత్రచరిత్రుఁడవైన నీకు కర్ణకఠోరమగు బందెయను రెండక్షరములు వినవలసివచ్చెగదా? నీకిట్టి పాటురాఁజెల్లునే? ఎట్టి బాధలకుఁ గుఱియగుదువో గదా?

దీనికంతటికిని యాకపట వ్యూహనిర్మాణ హృదయుఁడు — అనిరంతర నారీజనలోలుఁడు — కుటిలమార్గప్రవర్తకుఁడు — హిందూమత ధ్వంసకుఁడు, దయావిహీనుఁడు — ఆమానసింహాంతకుఁడే కారకుఁడు.

దీనికేగా దప్పరు చేయు దుష్టకార్యముల కన్నిటికిని కారకుఁడు వీఁడే, అట్టి వీనిఁ వంగదొక్కవలసినదే గాని యుపేక్ష సేయఁజనదు. నాకెన్ని కష్టములు రానున్నను మత్కార్యసాధనమును వదలను. నారాజచంద్రుని గాలించి, సాధించి, బంధవిముక్తునిగావించి తీరెద —

కలియుగంబున కరుణాదాక్షిణ్యప్రేమలు మానవుని యభ్యుదయలతాలవిత్రములు. ఈతుచ్ఛభావత్రయంబును సునిశితధైర్యవిజ్ఞాన ఖడ్గంబున ఖండించి, కార్యసాఫల్యసంతోష రాజ్యపాలనము హాయిగా జేతును. పిరికపట్ల — ఈమానసింహదుర్ముఖులపట్ల శౌర్యసాహసపరాక్రమంబుల గరతలామలకముగ నుంచుకొని వానినే యుపాసనఁ జేసెద. ఆహా! నేను మంత్రినని యాదుర్ముఖుఁడెంచుంగఁడా? బ్రాహ్మణుఁడనని తలచుచుండెను గాఁబోలు — బ్రాహ్మణుఁడనంతబలహీనుఁడా? అంతచేతఁగానివాఁడా? మహాభారతయుద్ధరంగమున వైరిరాజలోకభయంకరుఁడై శస్త్రాస్త్రవిద్యావిశేషబలసంపద్విరాజితుఁడగు నాయశ్వత్థామ యెవఁడు? బ్రాహ్మణుఁడుగాఁడా? ఇరువది యొక్కమారు విశేషబలసమన్విత కార్తవీర్యార్జునాది రాజన్యులఁ గూల్చి నిర్మూలముగావించిన పరశురాముఁడెవఁడు? బ్రాహ్మణుఁడు కాఁడా? నందవంశనిర్మూలనైక ప్రతిజ్ఞాపరిపాలనదక్షుఁడై యరిజనభయంకరుఁడై యలరారిన చాణక్యుఁడు బ్రాహ్మణుఁడు గాఁడా? అనివార్యవిశేష చతురంగబలసమన్విత మ్లేచ్ఛనృపాధముల మట్టిగరపించిన యుగంధరుఁడు బ్రాహ్మణుఁడు కాఁడా? వారిమాట మరచెను గాఁబోలును. ఇప్పుడు మాత్రమెక్కడికిఁ బోవును. బ్రాహ్మణశక్తి యనుభూతముగావింతును. మిక్కిలి కాంతివంతములై యొప్పు దీపికాంచలములు మెల్లగా కనుపు మలయపవనుని వడువున నప్పటివిధమున ఢిల్లీప్రాంతమునుండి సమయము వచ్చినప్పుడొక్కసారిగా ప్రళయకాలఝంఝామారుతంబుఁబలె విజృంభించి, మానసింహాదిమాతృద్రోహుల మతధ్వంసకుల నశింపఁ జేసెద — హైందవనిశితకరాసిధారల

చే మ్లేచ్ఛాధముల కళేబరములనుండి రుధిరము స్రవించి ప్రవహించి గంగాయమునానదులతోఁ గలసి పారువఱకు నోటికన్నము పోవునా? కంటికి నిదుర పట్టునా? అప్పుడుగదా యీబ్రాహ్మణుని పౌరుషము. ఇదియే నా ప్రతిజ్ఞ. ఇది కొనసాగించుకొననేని నాబ్రతుకు వ్యర్థము—ఓరీ దుర్మార్గా! దుర్ముఖా! నిన్ను ముక్కముక్కలుగ నఱికెదను పాపమున్నదా? (ఉద్రేకమున కత్తి నెడీసి) ఓనాప్రియ కరవాలమా? నిన్నాభూతత్రయమూ వహించి నీసామర్థ్యము లింతవఱకు మెఱుగుపరచినవి. ఇప్పుడాభూతము పదల్చితిని రమ్ము (అని యొఱనుండి కత్తి నిడీసి) నీసామర్థ్యమును జూపుము. నీరాజభక్తి—నీమతాభిమానమును వెల్లడింపుము. చిరకాలమునుండి నినుపీడించు నాకలిదప్పులను వైరిశిరచ్ఛేదనానంతరగళితరుధిరధారల గ్రోలియు, తత్పలలంబు భుజించియు, దీర్చికొనుము.

(అని నిష్క్రమించును.)

తృతీయాంకము—రెండవరంగము.

స్థలము—ఉద్యానమునందలి పొదరిల్లు. సమయము—ఉదయము.

ప్రవేశము—దుర్గావతి సాలోచనమున.

దుర్గా—అహా! నామూలమున నాతండ్రి యెట్టియాపదలకు గురియగునో కదా? హతవిధీ! నావంటి నిర్భాగ్యురాలిని యీయనకుఁ గలుఁగఁజేయుటకంటె నొక్కవీరశిఖామణియగు కుమారుని ప్రసాదించిన నెంతయు బాగుగనుండెడిదే! సౌందర్యమఁట—ఛీ! ఏటిసౌందర్యము—ఎందులకిట్టిసౌందర్యము నంతలుఁగలిగించుటకుఁగాక! జ్ఞానసంపన్నులై ముక్తిమార్గాన్వేషులగు మహర్షులు సహితము నీసౌందర్యాధిదేవతకు దాసులై తమమహాత్త్వమును గోలుపోవుచుండ నిఁక సామాన్యమానవమాత్రుల విషయ మాలోచింపనేల?

సీ. నీకతంబునగదా? నెలతసీతాసాధ్వి
దశకంఠుచేతబా ధలనుబొందె
నీకతంబునగదా నీచకీచకుచేత
సైరంధ్రితొల్లి క ష్టములఁగుందె
నీకతంబున నహ ల్యాకాంత భర్తచే
పాషాణమైపడి బాధలొందె
నీకతంబున పద్మి నీబాయిభర్తను
విడనాడిపడరాని యిడుములందె

గీ. కటకటా! నీమహిమసరి కలదెభువిని
ధరణినీవాశ్రయించి యెందరిని ఘోర
కష్టములముంచితివి నన్ను కరుణ కావ
వలయు సౌందర్య దేవతా! వందనంబు.

ఈమానసింహున కేటికి నాపై వలఁపుగలుగవలె. కలిఁగెనుపో తనమనోరథమును, సామర్థ్యమును గలవాఁడైన నయవినయముల సాధించుకొనక భేదభావమున కేలఁ జోటీయవలయును. అట్లయినఁగానిమ్ము. నీకిదికూడదని ధారుణీవలయమునంతను నిరాఘాటముగ పరిపాలించు నక్బరుసార్వభౌముఁడైన యేల మందలింపరాదు? ఛీ! సౌందర్యమా? లోకమును నీమాయాసముద్రమున ముంచుచున్నావుగదా? ఓనాశనదేవతా! నీకు నాయందింత దయకల్గుట నాజనకునకుఁ బాధఁగలుగఁజేయుటకా? అయ్యో! నేనుకురూపినైన నాతండ్రికిట్టి యిక్కట్టు ప్రాప్తించకపోవుడిదే. చతురంగబలసమేతుఁడై నేలయీనినట్లు దండుతో నక్బరుపాదుషా వచ్చినయెడల నాతండ్రియతనిఁ బ్రతిఘటింపఁ గలుగునా? ఇట్టి వేయిచందములైన నక్బరు నాపుట దుష్కరమే? హా! విధీ! ఇప్పుడు నేనేమిసేయుదును. వివాహేచ్ఛవిడనాడి బ్రహ్మచర్యవ్రతమవలంబించి

నాతలిదండ్రులకుఁ బుత్రులు లేరను కొదువదీర కత్తినిగ్రహించి రాజ్యాంగతంత్రములందును దక్షులగల సర్వవిషయములయందును బుత్రునివలెఁ బ్రవర్తింతునా? కాదు! కాదు! దాన నాతలిదండ్రుల కవమానముఁ గలుగఁ జేసినదాన నగుదు. లోకవిరుద్ధము. నాతండ్రియనంతరము సింహాసనము నధిష్ఠించుటకు నేనర్హురాలనుగదా? ....మఱి నేనేమి చేయవలయు, నాతండ్రికి విషమసంకటము గలిగించిన నాయీసుందరసుకుమారగాత్రమును నగ్నిదగ్ధముఁ గావింతునా? ఆత్మహత్యగర్హమని గురువులునుడివి యుండిరే? కట్టా! దైవమా? నన్నిట్టి విషమసంకటములకుఁ బాల్జేసితివి.

(తెరలో) చెలీ! దుర్గావతీ! ఎక్కడనున్నావు?

దుర్గా—ఎవరది! నన్ను బిలుచుచున్నారు? ఆఁ—మధురికా?! ఇక్కడ, ఇటురమ్ము.

(మధురిక పూలసజ్జతో ప్రవేశించును.)

దుర్గా—చెలీ! ఇంతయాలసించితివేల? తల్లితండ్రులు నేను దుర్గాలయమునకు వెళ్ళివచ్చుటకు ననుజ్ఞనిచ్చిరా? ఏమి! నచ్చెలీ! మాటలాడవు.

మధు—(తలవంచి ఆలోచనతో) సాధారణముగా నొకవ్యక్తి తానిదివఱలోఁ బొందిన యనుభవమును మరలజ్ఞప్తికి దెచ్చికొనినపుడది స్వప్నమువలె గోచరించును. నాకునిది స్వప్నముగానే తోచుచున్నది.

దుర్గా—ఏమది? స్వప్నమువలెఁ దోచునదేమి?

మధు—ఏమియు లేదులే?(ఆలోచించి) కడుపారఁగని వ్యామోహముఁ బెంచి తల్లిదండ్రులు తమసంతానము వృద్ధినే కోరుదురు.

దుర్గా—మధురికా? ఈవిషయము లెవ్వరికిఁ దెలియవు? సంగతియేమో చెప్పుము.

మధు—ఏమో! నేను నమ్మఁజాలకున్నాను. ఇట్టి యపూర్వసంఘటనము జరుగుట యసంభవము—అట్లనుటకు వీలు లేదు—వారియిష్టము. వారు సర్వస్వతంత్రులుగదా?

దుర్గా—(తనలో) దానివ్యాపారమేమియో దురూహ్యముగానున్నది. ఇదియెద్దియో వినియో కనియో వచ్చి యిట్లు వితర్కించుకొనుచున్నది. (ప్రకాశముగా) మధురికా! ఏమంటివి? మరలచెప్పుము?

మధు—(చూచి) నేనేమంటిని? సజ్జనిండపూలు తెచ్చితినంటిని. మనము దేవాలయమునకు పోవచ్చునంటిని.

దుర్గా—అది కాదే! ఇంతకుపూర్వమేమియు ననలేదా?

మధు—ఇంతకుపూర్వమా? నేనేమియు ననలేదే? అమ్మా! నిన్ను వేలుచూపి యనువ్యక్తి ప్రపంచములోఁ గలదా? నీచెలినైన నే నా నిన్ననుట.

దుర్గా—ఈచెలి! (తనలో) అబ్బా! తన్నుతానే మఱచి నను బాధించుచున్నది. పోనీ! దానివితర్కముఁబట్టి వృత్తాంతమేదియో నేనే యాలోచించుకొందును. ఇది అంతఃపురమునకుఁ గదా పోయినది. అచట నాజననీజనకులను గలసికొనియుండును. వారు నన్ను గుఱించి—అనగా నావివాహమును గుఱించి ప్రస్తావించియుందురు. ఆవచనముల నీమె వినియుండవలయును—తల్లిదండ్రులు తమసంతానము వృద్ధిని కోరుదురఁట. ఔను. నాతలిదండ్రులట్లు చేయరా!—అపూర్వసంఘటనమఁట—సంఘటనమేమి—నాకును మానసింహునికి నా? ఆఁ—నాతండ్రి నన్ను మానసింహునకీయనెంచునా? ఛీ! ఆదుర్మార్గుని మానసింహుని మోమైనఁ జూతునా? కాదు. వట్టిపొరబాటు. ఒకవేళ నాతండ్రికట్టి తలంపు గలిగిన జరుగుట యసంభవమేలయగును. ఈమధురిక నామనంబెఱు

గుటచే కానీ యీమాట వలికెనేమో? (ప్రకాశముగా) అపూర్వ సంఘటనమేమి?

మధు—ఎవరనిరి?

దుర్గా—నీవే కదా యంటివి.

మధు—నేనా? అనుటయా!-పట్టిపోరపాటు. దుర్గా! నీవు కలఁగని కలలోపల కలవరించుచున్నావా?

దుర్గా—అదినేనుగా. దు నీవే? జరిగినవృత్తాంతముఁ జెప్పవా?

మధు—ఏమి వృత్తాంతములు? సూర్యుఁడు తన తేజమున వృద్ధి పొందుచున్నాఁడు. పక్షులు తమగూండ్లవదలి మేతకై పోవుచున్నవి. కలువలు ముకుళించుచున్నవి. పద్మములు వికసించుచున్నవి. దీనికై జారచోరులు విచారించుటయు, లౌకికులు సంతసించుటయు జరుగుచున్నది. ఇంతకంటె వేరే సంగతులేమి కావలయు?

దుర్గా—అబ్బబ్బా! ఈమె నన్ను వేపుకొనితినుచున్నది. (చెంతఁజేరి) చెలీ! నన్నునాతలిదండ్రులు మానసింగునకు నీయఁ దలకొనిరా?

మధు—ఆవిషయము నన్నడిగిన నేమి తెలియును-నేనట్లు వినలేదే?

దుర్గా—నీవెట్లు వింటివో చెప్పుము నెచ్చెలీ.

మధురి—(నాలుక కరచుకొని) నేనట్లును వినలేదు?

దుర్గా—ఇప్పుడేగాదా వింటిననిచెప్పితివి?

మధురి—నేనువిన్నది-మనదాసి భువని వంటయింటిలోనికిఁ బోయి యచ్చట దొంగతనముగాఁ బాలనుఁ ద్రావుచున్న పిల్లినికొట్టి యాపాలచే ద్వారముకడనున్న సింహళపుపిల్ల కడుపునింపుచున్నదని-

దుర్గా—(విసువుతో) మధురికా? నీతోనేమి! దేవాలయమునకుఁ బోవ తల్లిదండ్రులాజ్ఞనిచ్చిరా?

మధురి—ఆఁ- ఇచ్చిరి. కాని, నెచ్చెలీ! యేకోరికలుకలవని నీవు దేవాలయమునకుఁ బోవలెను?

దుర్గా—ఓసి! వెఱ్ఱిదానా? కామేచ్ఛతోగాని యచటకుఁబోఁగూడదా? నిష్కామకర్మమే ప్రధానమని మనగురువు లెన్నిపర్యాయములనలేదు.

మధు—ఓహో! సఖీ! ఇన్నివేదాంతము లెచ్చట నేర్చుకొంటివే అట్టి కామేచ్ఛయే లేనియెడల వివిధదేశనృపాలకులపటములను గొని నీగదియందిడుకొని యర్ధరాత్రంబున నెవరునుజూడకుండఁ జక్కఁగఁ జేయిఁజేర్చి చూపులనుద్రిప్పక ప్రతిరాకుమారునిపటమును పరిశీలనముచేయుటయెందులకు? నానావిషయాధీశ్వరులు నీకరగ్రహణమునకై యింతయాందోళనపడుటయేల? తుదకు నీజననీజనకులు కులరూపసంపన్నుఁడు, బలసమన్వితుఁడు, వైభవోపేతుఁడు, నగు రాజకుమారుఁడెవఁడాయని యాలోచించుటయెందులకు, మానసింహునకీయ నిరాకరించుటయెందులకు, కుసుమపేశలశరీరమును శౌర్యధైర్యపరాక్రముఁడు, ధీరోదాత్తుఁడు, దేశభక్తిపరాయణుఁడు నగు గోండునృపాలునిపాలెబ్బంగిఁజేయుదునాయని చెలినైన నాకైనఁ దెలియకుండ నీవాలోచించి దేవాలయగమనోన్ముఖవై యుండుటయెందులకు? ఇది యంతయు నిష్కామకర్మమే కాఁబోలునేమి?

దుర్గా—ఓసి! ఎంతచదివితివే? ఇప్పటికి నీ స్వప్నవృత్తాంతమేమిటో బయలుపడినదిలే: సరియేగాని నాతలిదండ్రులు నావిషయములో నేమనుకొనుచుండిరి?

మధురిక—ఏమనుకొనిరి? త్వరలోచక్కనివానిఁదెచ్చి కనులపండువుగ నీకువివాహము చేయుదమనుకొనిరి.

దుర్గా—ఆచక్కనివాఁడెవరు?

మధు—నీవువరించిన గోండుప్రభుఁడు కాఁడు. మానసింహుఁడు కాదు, గోండుప్రభుఁడనార్యుఁడఁట, మానసింహుఁడుమతధ్వంసకుఁడఁట.

దుర్గా—(తనలో) వృత్తాంతమిప్పటికి బోధపడినది. ఈమాత్రపుమాటకిది తలప్రాణముఁదోకకుఁ దెచ్చినది. (ప్రకాశముగా) నెచ్చెలీ! మధురికా? నీవుసత్వరముగఁబోయి విశ్రామ మందిరముకడనున్న పందిరిపైఁబూసినసన్నజాజిపూలను మాలతీపుష్పములను గోసికొనిరమ్ము. (అనమధురిక నిష్క్రమించును.) నాకోరికఫలించునా? నాతండ్రిసాహసించి యాయనార్యునకు నన్నువివాహము సేయునా? ఎంతవిషమ సంకటము వచ్చినది. నేనేమిసేయుదానను. (అనియాలోచించుచుండును.)

మధురిక—(పరుగుపరుగునవచ్చి) అమ్మా! అమ్మా!

దుర్గా—ఎందులకే?

మధురిక—ఒకసిద్ధుఁడీదారినే పోవుచున్నాఁడు. అతఁడుత్రికాలవేదివలెఁగన్పట్టుచున్నాఁడు.

దుర్గా—తీసికొనివచ్చెద ననియెదవాయేమి?

మధురిక—మీసెలవైనయెడల నట్లనే జేసెదను.

దుర్గా—సాధుసందర్శనము సర్వపాపహారమనికదా పెద్దలు వక్కాణింతురు. సరే! తీసికొనిరమ్ము?

(మధురిక నిష్క్రమించును.)

దుర్గా—ఈసాధువలన రాఁబోవుకష్టములెట్టివో, నాకాగోండుభూవిభుఁడు భర్తగాలభించునో లేదో తెలిసికొనవలయును.

(మధురిక సాధుతోఁ బ్రవేశించును.)

దుర్గా—(లేచి) సాధుసత్తమా! నమస్కారము. (అనినమస్కరించును.)

సాధు—దీర్ఘాయుష్యమస్తు. మనోవాంఛాఫలసిద్ధిరస్తు. శీఘ్రమేవ వివాహమహోత్సవ ప్రాప్తిరస్తు.

దుర్గా—మహాత్మా! మీరెఱుంగని యర్థంబులు లేవుగాన కావలసినయర్థంబు కరతలామలకము సేయుదురని నమ్ముచున్నాను. ఆయర్థమెట్టిదనిన నా (అనిఅర్ధోక్తి)

సాధు—అఁ! అఁ! అఁ! చెప్పనక్కఱలేదు. నీయడుగఁబోవునర్థం బెఱింగితిని. చెప్పెదవినుము. రాకుమారీ! నీకుగోండురాజుపై మక్కువ గలదు. అతనికిచ్చుటకు నీతండ్రికంగీకారము లేదు. కాని యాతనినే వివాహమాడగోరిన మొదట సకలకష్టంబుల కోర్వవలయును.

దుర్గా—ఆకష్టములెట్టివి మహాత్మా!

సాధు—(ఆలోచననభినయించి) తెలిసె చెప్పుచున్నానువినుము నీపై వైరిజనభయంకరుఁడైన మానసింహుఁడు మరులుకొనియున్నాఁడు. అతనికోరికను నిరాకరించినాఁడు నీతండ్రి. అందులకాతఁడు కోపించి నిన్నేవిధముగానైనను వివాహమాడ చూచుచున్నాఁడు. కావుననతనివలన నీతండ్రికిని నీకునుగూడ కొన్నియిడుములు రాగలవు.

మధురిక—అయ్యాపాయమునుపాయములేదా?

సాధు—కలదు.

మధురిక—దానినిసెలవిందు నాయనా?

సాధు—మధురికా! ఈవనంబున నేదయిన సకలఫలసంపంగిపూవుదొరకునా?

మధురిక—దొరకును. గాని చాలదూరముగ నుండుటచేఁగొంత తడవగును.

సాధు—అయినను దానిని సత్వరమున తీసికొనిరావలయు. దానిని మంత్రించి యిచ్చెదను. దాననది వాడదు. అయ్యది చెంతనున్నపరులెవ్వరు దరిచేరలేరు.

(మధురిక నిష్క్రమించును.)

తృతీయాంకము.

మూడవరంగము.

కాలము—సాయంకాలము.

ప్రవేశము—చందేలురాజు.

ప్రదేశము—అంతఃపురము.

చందే—(విచారమున) హాతల్లీ! ముద్దుబిడ్డా! హా నాప్రేమనిధానమా? హా దుర్గావతీ, కుమారీ! నానిష్కల్మష హృదయ మాకపట జడదారికుచ్ఛితము నెఱుంగఁజాలదయ్యెనా? ఆక్రూరుఁడు–అయ్యో! నిన్నుఁగొనిపోవునపుడు మాకొఱకై నీవెంతఁగాఁ బరితపించినావో కదా! క్రూరకర్మకుఁ గపటహృదయుఁడగు నాజడదారికిఁ జిక్కితివా? కుటిల కామకవంచనా వాగురులందగులుకొంటివా? అయ్యో! నాముద్దుల తల్లీ! నాప్రేమంపుపెన్నిధానమా? నీవాతనియిష్టంబున కనుగుణంబుగాఁ బ్రవర్తింపనిచో నెట్టిబాధలకుఁ గుఱియగుదువో కదా? నీమృదులమృణాళ సదృశమైననీతనువు–హంసతూలికాతల్పములనైన నొత్తిగఁగందునీశరీర మాబాధలకు సహింపఁగలదే? నాకు కుమారులు లేరను చింత లేకుండ రాజ్యకార్యనిర్వహణకుతూహలాయత్తచిత్తవై వలసినప్పుడు అఖిలప్రతిపక్షదుర్భేద్యమగు సలహాలనొసంగుచుంటివే! అట్టి సలహానిఁకపై నాకొసంగువారెవరు.—అయ్యో! కుమారీ?

సీ. శారదరాకా ♦ శాకరునివతిశ
యించెడునీమోము ǀ గాంచకున్న;
పదియారువన్నెయౌ ǀ బంగారుకాంతుల
సొంపారునీమేను ǀ చూడకున్న
నిద్దంపుటద్దాల ǀ నెక్కనక్కెములాడు

నునుచెక్కులనుముద్దు ǀ గొనకయున్న
తేనెలొల్కెడునీదు ǀ తియ్యనిపల్కులు
వీనులవిందుగా ǀ వినకయున్న
గీ. జగతి నాబ్రతుకేల? నా ǀ జన్మమేల!
పరగనీవులేనట్టిరా ǀ జ్యంబిదేల?
పట్టిరో! నాదునోముల ǀ పంట!— నాదు
మురిపెములదొంతి! దుర్గమ్మ! ǀ ముద్దుతల్లి!

అనవరతమును నన్నెడఁబాయక నాయుద్యమంబునఁ దోడ్పడుచు "నాయనగారూ! మనయుద్యమము నిర్విఘ్నముగా కొనసాగునండి" అని మనస్సునకానందము గలిగించెడుదానవే—ఇంక నాకట్టి ధైర్యముఁ జెప్పువారెవరు? నావియోగంబొకనిమిషమైనను సహింపనోపవుకదా? అయ్యో! అక్కడ దేవి యీమాటవిని యెంతగా పరితపించునో కదా? యీసురులు భరింప కలదో? లేదో? పోయిగాంచవలె.

(అని నిష్క్రమించును.)

నాలుగవ రంగము.

ప్రదేశము—అంతఃపురమునందలి గది.

ప్రవేశము—పద్మరాణి, మధురిక.

కాలము—సాయంకాలము,

పద్మ—(విచారించుచు) అయ్యో! నాజీవనజీవనమా! నాప్రేమంపుసర్వస్వమా! ఆతుచ్ఛునిచే! నాహీనునిచే! నాబాలికాధమునిచే దొంగిలింపఁబడితివా! అయ్యో! అట్లేలజరిగె? అట్టి సమయమున

నిన్ను రక్షించువారొక్కరును లేరా? వాఁడట్టి బాములఁ బెట్టుచుండెనో కదా నిన్ను—ఇప్పుడీదుఃఖమును సహింపఁజాల—నీవు నరబలిని మాన్పఁ బోధించుచున్నావని వారలదూషించుచున్నావని యలుకవహించి శాక్తేయులెవరైనవచ్చి యట్టివేషముతోఁ దీసికొనిపోయి కాళికాదేవికి బలియిచ్చుటలేదుగదా? హృదయమా! యింకను నేలబ్రద్దలుకావు—కొట్టుకొనుచుంటివేల— నాయందువర్తించు పంచప్రాణములారా? నాజీవధనము లేనితరి మీరేల? నన్నుఁ బాసిపొండు. ఓశరీరమా? పుత్రికావియోగకారణమునకుల్లి నీరైమంటగలియనున్నావా? అదివలదు. వలదు. శీఘ్రముగఁ బొమ్ము:—ఓదుర్గా! నేఁడు నన్ను బాసితివా? చందేలువంశభాగ్యలక్ష్మీ! నేఁడుతొలఁగితివా? నీకుతల్లినైననాతో నొక్కమాటాడరావా—ఒక్కముద్దియ్యరావా? నిన్నువిడచి మనఁగలనా? హా తల్లీ! పుత్రికామతల్లీ—సకలసద్గుణకల్పవల్లీ! నీకు మేముభారమైతిమా? హా! సైపఁజాల! ధరింపఁజాల—తాళఁజాల! దుర్గా! నిన్నుఁ గాంచు భాగ్యము లేదా? జీవింపఁజాల! అయ్యో! ఈవిచారమెవ్వరితోఁ జెప్పుకొందును. అయ్యో దుర్గా! దుర్గా! దుర్గా!

(అని మూర్ఛిల్లును.)

మధురిక—(విసరుచు) ఆహా! ఏమి దైవవైపరీత్యము. తనొకటి దలచిన దైవమొకటి తలచు నందురిదియేకాఁబోలును. ఈమెస్థితి యిట్టులుండగా దేవరస్థితిచెప్ప నలవికాకున్నది. వీరి విధముచూడ నా కడుపే చెరువగుచుండ నేనేమి వారినోదార్పఁగలను?

చందేలు—(ప్రవేశించి) అయ్యో—ఈదేవి పుత్రికామరణ వార్తవిని మూర్ఛచెందియున్నది. నేనట్లీమెనోదార్తును. పుత్రికావియోగమును సంస్మరించుమాత్రాన నావిర్భవించు దుర్భరదహనోపమానదుఃఖమునకోర్వనోపను. నాడెంగమును డిందుపరచుచు బెల్లుగఁ బొంగియుబికి వెలికివచ్చి వెల్లువయైపారు నీశోకప్రవాహము నెట్లు తరింతును?

సీ. పిలచినయంత నే ॥ వేడ్కతో నేతెంచి
పలుకరింపఁగఁజూచు ॥ వారలెవరు;
నాయుద్యమంబున ॥ సాయంబుఁ జేయుచుఁ
బాయకఁజరియించు ॥ వారలెవరు.
రాజకార్యములని ॥ ర్వర్తింప మంత్రియై
ప్రక్కనండగనుండు ॥ వారలెవరు,
శ్రమచెందియున్న నా ॥ సరసఁ జేరియపూర్వ
పద్యములఁజదువు ॥ వారలెవరు
గీ. నాదుసజ్జనగూర్చుండి ॥ నయముతోడ
భక్తిదుర్గనుబూజించు ॥ వారలెవరు
వచ్చినావగపునుదీర్చు ॥ వారలెవరు
ఎట్లుభరియింతు! శోకాబ్ధి ॥ నెటుతరింతు.

పద్మ—హా! దుర్గా! దుర్గా! దుర్గా! (కన్నులవిప్పిచూచును) హా తల్లీ! దుర్గా! దుర్గా! (చందేలుని యొడిలో వ్రాలును.)

చందే—(దుఃఖము సడంచికొని) దేవీ! నీవిట్లుదుఃఖింపనగునా? దుర్గనువిడిపించునుపాయ మరయుదము. చింతిల్లకుము. గతించినదానికి వగచినలాభముకలదా! విపత్కాలమందు విస్మయము కాపురుషలక్షణము. కావున ధైర్యము వహింపుము.

పద్మ—ఇంకెక్కడిదుర్గ-ఆతల్లి మరలకానుపించునా? కల్ల! కల్ల! ఆయభిమానధన యప్పుడే ప్రాణత్యాగము చేసికొని యుండును. ఎట్లుధైర్యము వహింతును. ఈఘోరదుఃఖసాగరంబున మునింగి దరిగానకుంటినే? అయ్యో! కుమారా! నీవు నేఁడా తోటకేగితివేల? ఆకపటచిత్తుఁడు నినుబలాత్కారముగఁ దీసికొనిపోవునపుడు నీజననీజనకుల కొఱకెంతగా నఱచియుంగలార్చితివో? నన్ను గన్నతల్లీ! ఎందున్నావు!

ఎట్టి బాధలఁ గుందుచున్నావు—నన్నుఁ జూడరావా? నాతో నింక హృదయానందముగ ముచ్చటించువారెవరు? నాకిఁక భారతాదిగ్రంథములఁ జదివి వినిపించువారెవరు—అమ్మా యని నన్నింక పిలుచువారెవరు? నాయొద్దఁ జేరి యొద్దికమీఁగ గీతికలఁ బాడి వీణవాయించి సంతోషపెట్టువారెవరు? నాభాగ్యనిధానమా—నన్ను విడనాడితివా? మరలరావా? నీవులేని నాకీలోకములేల? ఈభాగ్యములేల? ఈవైభవములేల? ఈసుఖములనెట్లు భరింతు- శోకాగ్నినెట్లు హరింతును- ఈదేహమునెట్లు ధరింతును- హా! తల్లీ!

(పునర్మూర్ఛనొందును)

చండే—ఈమెకు ధైర్యము జెప్ప నావలనుగాకున్నది- ముందు కర్తవ్యమాలోచింపవలె—ఉద్యానవనంబున మధురికా! ఏమిజరిగినదో సవిస్తరముగాఁ జెప్పుము. ఆజడదారిలోని కెట్లు ప్రవేశించెను?

మధు—దేవా! అదియంతయు నాపొరపాటువలననేఁ జరిగినది.

చండే—ఎట్లు.

మధు—మేముద్యానవనంబున సంచరించుచుండ నాకీ కపట జడదారి యుద్యానవనంబునకు వెలుపలి భాగంబునఁ బోవుట పొడకట్టినది—అద్దానిని నాచెలికెఱింగించితిని. సాధుసందర్శనము సర్వశ్రేయములకు మూలముగదా యని లోనికిఁ గొనిరమ్మని చెప్పెను. వెంటనే నేనుబోయి నిక్కంపు జడదారిగా భావించి దోడ్కొని వచ్చితిని. అంత నతండు కొంతసేపటికి నొక సంపంగిపూవును తెమ్మని నన్ను దూరముగఁ బంపివేసెను. అందులకు నాచెలియు సమ్మతించెను.

చండే—పుష్పమెందులకని యడుగకపోతిరా?

మధు—అడుగకపోవుదుమా? అడిగితిమి. అతఁడు దానిని మం

త్రించి యిచ్చెదననియు నద్దాననది వాడదనియు నది యెవ్వరికడనుండునో వారికి యిష్టార్థములు కరతలామలకముగ నుండుననియును చెప్పెను.

చండే—తరువాత నేమిజరిగినది?

మధు—నేను మరల వచ్చి చూచుసరికి నెవ్వరును గానుపింపలేదు. అప్పుడాకానన మంతయు వెదకితిని. కాని, యామెజాడ నాకావంతయైనను తెలియదయ్యెను.

చండే—మధురికా! దాపక చెప్పుము. ఆమె కెవరిమీఁదనైన ప్రేమగలదియా? నేనేమియుఁ గినియను.

మధు—కలదు—

చండే—ఎవ్వరిపైన.

మధు—గోండునృపాలునిపైన.

చండే—తనకట్లాతనిపై ప్రేమగలదని యొకనాఁడైన నాతోగాని తల్లితోగాని చెప్పనైనఁ జెప్పలేదే?

మధు—చెప్పకుండుటకు కారణమొకటిగలదు.

చండే—ఏకారణమయ్యది?

మధు—మీరు తన్నాతనికిచ్చి వివాహము సేయరని.

చం—గోండు మహీపాలుఁడనార్యుఁడందులకు మొదట సమ్మతింపలేదు. కాని, యింతబద్ధానురాగులైయున్న సంగతి తెలిసిన నంగీకరింపకుందువా? ఆ తీసికొనిపోయినవాఁ డాగోండుప్రభువు. కాని యాతనిసేవకులు గాని కాదుకదా?

మధు—గోండుప్రభుఁడు మాత్రము కాదు, ఆజడదారి ముఖవర్చస్సంత సుందరమైనది కాదు— అంత మంచిశరీరసౌష్టవమును లేదు.

చందే—అతఁడు కాకున్న నాతని భృత్యులేమో?

మధు—అదినాకు తెలియదు.

చందే—నీకేమియు భయములేదు! అతనికెవరిచేతనైన వర్తమానమంపిన సంగతి తెలియునా?

మధు—మహారాజా! ఆమెను. బూర్తిగా మీరెఱింగియు మీరిట్లూహింపఁ జెల్లునా? మీకయిష్టమగు వానిని వరించుటయే గాక మీయాజ్ఞ లేనిదే భర్తకు వర్తమానమంపి వానితో లేచి పోవునంతటి బుద్ధిహీనురాలా? అంత తెలివితక్కువదా? సకలసద్గుణఖనియగు నామె యట్లకార్యమునకు గడంగు ననుమాట విశ్వాసపాత్రముగ లేదు.

చందే—అట్లైన్నటికి తలంపకుము. మోహమెంతటివనినైనఁ జేయించును. ఎంతటివివేకమునైన సడలించును.

చం. జలరుహనేత్రి రుక్మిణివి ♦ సంకటవృత్తి రహస్యలేఖనుం
జలమున వ్రాసి కృష్ణునకు ♦ చయ్యన, నన్నకు దెల్పకుండఁగా
వలపులదీవితోఁ జనదె ♦ వచ్చినయంతనె, అట్లుగూడదో
"తలఁపనిరంకుశంబులుగ ♦ దాజవరాండ్రతలంపులెయ్యెడన్"

పోనీ నీవు చెప్పినట్లు పరులువచ్చి గొనిపోయినట్లె నిశ్చయింపుము. అట్టిసమయమున నిన్ను కేకవేయదా? లేక కావలివాండ్రను కేకవేయుదా?

మధు—మాటాడిన వారు బాధించెదమని భయపెట్టిరో లేక మాటలాడకుండఁ జేసిరో వాఁడు మనవిరోధులపక్షము వాఁడైయుండునని నాదృఢవిశ్వాసము,

చందే—ఎవ్వరైయుండురు. (ఆలోచించి) విరోధియైన మానసింహుని భృత్యుఁడు కావలె. మనమాతనికి దుర్గనియ్య నిరాకరించితిమని మాయోపాయంబున బంధించి తీసికొనిపోయి యుండవలె. మధురికా! నీవుపోయి- బుద్ధిసాగరామాత్యునిఁగొనిరమ్ము?

మధురిక—చిత్తము (అని నిష్క్రమించును.)

చందే—ఎక్కడనున్నను జీవించియున్నను. తీసికొనిరావచ్చును. మానవతియగు నామె మానసింహునకుఁ జిక్కిన మానసంరక్షణార్థమై యసురులఁబాయకుండునా? (ఆలోచనతో) నేనెప్పుడు గోండునకు నిచ్చి వివాహము సేయుదనని చెప్పలేదే? చెప్పనిదే యామె స్వతంత్రించి లేచి పోవునగత్యమేమికలదు? ఆమెయు నంతజ్ఞానశూన్యురాలు కాదు. సర్వవిధముల పరికింపనామె నామానసింహహతకుఁడే తన సేవకులచే బందె చేయించనోపు. అందుకు సందేహము లేదు. సరే యేమిజరుగునో? కానిమ్ము. జరుగనున్నది జరుగక మానునా?

మధు—(ప్రవేశించి) మహారాజా! బుద్ధిసాగరామాత్యులవారు వచ్చియున్నారు.

చందే—నేను పోయి యాతనిఁగలిసికొని ముందు కర్తవ్యమాలోచించెదను. నీవీమెకు పరిచర్య చేయుచుండుము. నేను మరల వచ్చెదను. (అని నిష్క్రమించును.)

మధు—(చేతనురటిని గైకొని విసరుచుండును.)

(తెరవ్రాలును)

తృతీయాంకము సమాప్తము.

దుర్గావతి

చతుర్థాంకము—ప్రథమరంగము.

స్థలము:—చెఱసాల. సమయము:—సాయంసమయము,

ప్రవేశము:—విచారముతో నొకచోట దుర్గావతికూర్చుని యుండును.

దుర్గా—(నిట్టూర్పువిడచి)

చం. కటకట తెల్విహీననయి ♦ కానను బాధలఁజిక్కుకొంటినా?
కటువగు నీచ భాషణల ♦ కర్ణములారవినంగనయ్యెనా?
ఇటులను తల్లిదండ్రిలను ♦ నెంతయు నీతరిబాయనయ్యెనా?
ఎటులమనంగఁజాలుదును ♦ నెట్టులబాధల నోర్వఁగల్గుదుఁ.

అక్కటా? ఎట్టి యాపత్సముద్రమున మునింగితిని. కటకటా! ఈపాషాణ హృదయుఁడు ఇక్కటికరక్కసుఁడు. ఈకుచ్ఛితమానసుఁడు— అబలయని భావింపక—పరస్త్రీయని పరిగణింపక— నెత జాలిమైన వహింపక-లోకనిందకైన లెక్కింపక నన్నిందులకేల తెప్పించియుండును? అయ్యో! నామతి కాల్ప, కారణమునకై విచారించెదనేల? కామాంధులైన కుమతులు కన్యాత్వభంగమొనరింప వెరువరని నీతికోవిదులు పలుకరే? అయ్యో! అను క్షణము నన్నెడబాసి యుండఁగని నా తండ్రి యెట్లు దుఃఖించుచున్నాడోఁగదా? తన పంచప్రాణంబులును నాపైఁ బెట్టుకొని నన్ను పెంచి పెద్దఁజేసిన నాతల్లి యన్నపానాదులు

మాని నాయెడబాటున కోర్వక యేమగునోకదా? నామూలమున నాతల్లిదండ్రిల కెట్టియిక్కట్టులు గల్గినవి. అయ్యో! తల్లిదండ్రులారా! ఈయదృష్టహీనురాలి నేల కంటిరి? సఖులారా! నన్నిక మఱచిపొండు. ఓదైవమా! నాకెట్టి యిడుమపాటు దెచ్చితివి. నన్నీయాపద నుండి దప్పింపవో యనంతశయనా? దయాస్వరూపా! భక్తపోషణా! నీవుగాక మఱెవరుదిక్కు—

అంద మష్టకష్టములు దెచ్చునను నది యథార్థమయ్యె- నేనీవిపత్సముద్రమునుండి దరిఁజేరుదునను మాట కల్ల. ఈయుచితాయుచితజ్ఞానశూన్యుఁడు, ఈయభిమానరహితుఁడు, కుటిలమానసుఁడు, ఈదుర్మోహాంధుఁడు, వీఁడా నన్నూరకవిడుచువాఁడు. వీఁడు విడచుటయు, నాకంఠమున ప్రాణములుండగా వీనికి నేను లోఁబడుటయు నీరెండు నసంభవములే?

మానసింహుఁడు—(ప్రవేశించి జనాంతికముగా)

సీ. కలఁగకుడెందమా? ♦ కులుకులాడిలభించెఁ
బడసితే చిరకాల ♦ వాంఛఫలము
ఎదిరింపకుముమార! ♦ మదమెల్లనడగింతు
జలజాక్షిమామర్గ ♦ సరసఁగలఁదు,
చిలుక! నీపలుకులు ♦ ములుకులు కలవాణి
మంజులాలాపముల్ ♦ మదిఁగలంచు
పికమ! నీకాయిాల ♦ లిఁకయేల మాచెలి
గానంబువిందిదు ♦ కర్ణములకు

గీ. కోర్కెలెల్లను ఫలియించె ♦ గోరనన్య
మేమి, నేను ధన్యుఁడ, నిఁక ♦ నింతిఁగూడి
పంచశరుకేళిసుఖమును ♦ బడయువాఁడ
లేరు నావంటిపుణ్యులు ♦ లేరు! లేరు:

సాధు—(తనసంచి నుండి మరియొక పుష్పమును దీసి) రాకుమారీ! ఇదియొక సిద్ధకుసుమము. ఇదియెంత రమ్యముగా నున్నదో చూడు. దీని నాఘ్రాణించిన వారికి కోరికలన్నియు నచిరకాలములోనే సఫలమగును. ఇయ్యది నాగురువుగారగు వీరభార్గవచిదానంద యోగిగారొసంగినారు. అప్పటినుండియు నియ్యది వాడక, నూతనముంబువలె నున్నది. దీని నాఘ్రాణింపుము.

(అని ఇచ్చును.)

దుర్గా—(మహా ప్రసాదము) అని తీసికొని యాఘ్రాణించును.) అమ్మా! (మూర్ఛిల్లును)

సాధు—(ఈలవేసి) ఇప్పటికి దుర్గావతికూడ స్వాధీనమైనది. ఇంక చందేలున్నృపుఁడున్నాడు. అది మాత్రమెంత. ఇక్కడ తడవు మసలరాదు. (అని దుర్గావతిని సందిట నెత్తుకొనిపోవును.)

ఆహా! దుర్భరప్రద్యుమ్ననిశితపుష్ప కాండవ్యథాసంకుచితస్వాంతమా? నీదుస్సహాభరంబు తొలంగినది—నీకోర్కె ఫలించినది—భాగ్యము పండినది— సకలయువజనమనోజ్ఞనవలావణ్యతారుణ్యసంపద్విరాజిత యగు వాసారసాక్షి మారుకేళిని నిన్నిదే తేల్చు—హా! డెందమా ఎందులకు చలనమందెదవు? ఆకురంగనయన యనంగక్రీడ నినుఁదేలింప వదను సంశయమా—వలదు—వలదు—ఇప్పుడుగూడ తిరస్కరించునను భయమా! తిరస్కరించి యిప్పుడే చెరువునీరు త్రావఁగలదు—నిన్ను చూడనిదగుటచే యానాఁడు నిరసించెఁగాక—ఇప్పుడు నీయసామాన్యసౌందర్యసంపద్విరాజితావయవములఁగాంచిన యనంగుశారి కగ్గలముకాదా? ఇన్నియెందులకు నావచనామృతమును వర్షించి యామెహృదయమును కరగించి నీసంపూర్ణానుభవంబున కొసంగెద (దుర్గావతినిఁజూచి) ఆహా! ఏమి? ఈమెసౌందర్యము. త్రిజగన్మోహనమే

సీ. ఆహా! సతీమణి ♦ యాననాబ్జంబును
గాంచినకన్నుల ♦ కఱవుదీర

కోర! యౌవనజాక్షి ♦ యాలోకనమునను
తనువునకెల్లచై ♦ తన్యమబ్బె
అహహా! ఈతన్వి ప్రి ♦ యమయినపల్కులు
వినినంతవీనులు ♦ విందునయ్యె
భళిర! యీతన్వియిం ♦ పైనరూపంబును
జాలింపమదిమోద ♦ వార్థి దేలె.

గీ. గాని నాశరీరం బామె ♦ గాత్రమునకు
దాకి యెపుడు సాఫల్యతఁ ♦ దనరఁగలదొ
నాదుకరద్వయి నెప్పుడీ ♦ నాతిఁ గౌఁగి
లించిబిగి యూరధన్యత ♦ గాంచఁగలదొ.

ఈసుందరాంగి యేమిచేయుచున్నదో యీచాటుననుండి వినియెదఁగాక.

(అని ప్రక్కనొదిగి నిలుచుండును.)

దుర్గా—(రోషమున) మంచిది! కానిమ్ము! నామానభంగకాలంబునగూడ విచారసాగరంబున మునింగి యబలానామంబు సార్థకపరచుటతగదు. బాహ్యార్థ బలంబులు లేకున్నను కులశీలబలంబులుకలవుగదా? విశేషధనము లేకపోయినను, మానధనములేదా?-అట్టిమానంబుకంటె నీతుచ్ఛప్రాణంబులధికంబులా? మానముగల్గినగదా స్త్రీ మానవతి యనిపించుకొనును— మానములేనిబ్రతుకు మానినికి వ్యర్థము. చూచెదనుగాక-అట్టితరుణము రానిమ్ము.

మాన—(జనాంతికముగా) ఎట్టి తరుణము రావలయును? మానభంగమగుతరుణమా? నన్ను వివాహమాడిన నీకుమానభంగమెట్లగును? పాపము. నీకునన్ను వివాహమాడునిచ్ఛలేదు కాఁబోలును-ఇది యేయుభా

ర్థమైనచో నయ్యది తప్పదు. వచ్చిన నీ వేమి చేయఁగలవు. నీ వబలానామం బును సార్థకపరుపక నెట్టు వ్యర్థము సేతువో చూతునుగాక.

దుర్గా—మనోహరా! నన్నీ తరుణమునందు కాపాడరావా? నీకును నాపై నింత రామదియేలఁ గలిఁగె.

మాన—(తనలో) ఈమెచే వరింపఁబడిన యా నిర్భాగ్యుఁ డెవఁడు చెపుమా?

దుర్గా—సుందరాంగా! ఆనాఁడు నను రక్షించినవాఁడవు నేఁడేల రావు.

మాన—(జనాంతికముగా) నాచేఁ జిక్కినవారిని హరిబ్రహ్మాదు లైనను విడిపింపశక్యమా?

దుర్గా—గోండుసార్వభౌమా! నీకు నాదురవస్థ నెఱిఁగించువారు లేరే?

మాన—(జనాంతికముగా నీర్ష్యతో) గోండు సార్వభౌమా! గోండునా—ఈమె వరించెనా? అనార్యకులాధము నీమె వరించినదా? ఔరా! సాటిసుక్షత్రియకులసంభవుఁడనగు నన్ను నిరాకరించి హీనకుల జుని స్వకులాభిమానవర్జితయై వరించునా? శ్రీరంగనీతులు పల్కు నా చందేలుఁ డెల్లు సమ్మతించెను. ఆనీతులన్నియు నన్ను నిరాకరించుటకే కాఁబోలు నేమి? గోండుఁడు సార్వభౌముఁడఁట. ఆయడవిమృగమునకు సార్వభౌమత్వము కూడనా? తాను వరించిన మాత్రాన వాఁడు సార్వభౌ ముఁడవ్వనేమి? అయిన నేను కావలె. ఆసార్వభౌముఁ డిప్పుడు కారా గృహమును పరిపాలించుచున్నాఁడని యెఱుంగదుగాఁబోలును. (మోహ ముతో) ఈ శాతోదరి నీఁగాంచినప్పటినుండియు మరుండు తన వాడి శరం బుల నాయురంబున నేయుచు గరంబు నన్ను బాధించుచున్నాఁడు. ఈత న్వంగిని బిగియారఁ గౌఁగిలించి యనంగక్రీడఁ దేలినం గాని యీ బాధ యుప

శమించునట్లు లేదు— (కొంచెము నడచి వెనుకకు తగ్గి) ఈమె చెంతకుఁ బోయి ప్రార్థించిన నిరాకరించునేమో గదా? .... మానసమా! నీవెంత యవివేకివి. ఈమె మాత్రము మానవస్త్రీ కాదా? స్త్రీసహజ గుణంబగు చాపల్యమునకుఁ గట్టుపడకుండునా? అట్టియెడ సకలయువ జనమన్మథుండనగు నా సౌందర్యముఁ గని లోఁబడకుండునా! (అని సమీ పించుచు) యువతీలలామా?

దుర్గా—(ఆతురమున నులికిపడి) ఎవరది?

మాన—యువతీలలామా! నీకీ తత్తరమేల?-నీవు నన్నన్యునిఁగా భావింపకుము. వీఁడు నీప్రేమ కాసించి నీపొందుఁ గోరివచ్చిన జయపురా ధీశుఁడు మానసింహుఁడు.

దుర్గా—(భయముతో) హా! హా! హా! (లేచి దూరముగ తొలఁగి ఈ క్రూరునిచే నింకెట్టి యిడుములు సంభవించునో కదా? (అని తలవంకిం చును.)

మాన—ఆహా! సారసాక్షీ! నా చెంత నీకింత భయమేల? అదిగో యా సిగ్గేల? నీదర్శనభాగ్యంబున నేనెంతయు ధన్యుఁడను—నా భాగ్య ము పండినది. పద్మవదన?

దుర్గా—(తనలో) వీఁడు మొదలుపెట్టినాఁడు- ఇట్టిసమయమున నేనేమి చేయుదును. ఆపదలందు ధైర్యము బుద్ధిశాలుర లక్షణమని గదా పెద్దలు చెప్పుదురు. అట్టి ధైర్యమును వహించి సమాధానమీ యవలయును.

మాన—పద్మవదన! నీశారదరాకాపూర్ణసుధాకరసదృశ సుందరదరహాసాంచితమైన ముద్దుమోమునించుక చూపవేల? మృగశా బనయన-జలశకునాకులచ్ఛకులజాల విలోలవిలోకనంబుల ననుఁ గాంచ వేల? నీ మృదుమాధుర్య కలకంఠకంఠనాదశృణీకృతవచనామృత

ధారలచే నాకర్ణపర్వ మొనరింపవేల? నీపురుషమానసపయువ్వన సౌకుమార్యసౌందర్య కలితవనియు, నిజలావణ్యతారుణ్యవిజితరతీలలామవనియు విని నినువలచి నాహృదయము నీవశముఁగావించియున్నాఁడనే?

దుర్గా—(తనలో) హరిహరి! ఈదుర్భాషల వీనులారవినవలసి వచ్చెఁగదా? కానిమ్మీయుపన్యాసమెంతవఱకు పోవునో?

మాన—హంసగమనా? నీయప్రతిమానవనీతకోమల సువర్ణప్రభాభాసమానమైన నీదేహము- సకలయువజనమానసాపహారియైన నీసౌందర్యము- నాఁడాచిత్రఫలకంబునఁ జూచినది మొదలు ప్రత్యక్షముగ నెన్నఁడుగాంతునాయని కన్నులు కాయలుగాయ నిరీక్షించుకొనియున్నాఁడనే? వేదండయానా! నినుగాంచినప్పటినుండియుమదనుఁడు గాటముగ తనవాడిపువ్వుసాయకముల నాయెదనాటి దుర్భరముగ బాధించుచున్నాఁడు-మందయానా! నీప్రేమ నాకీబాధ లేకుండఁ జేయునే? నీకరుణాపాంగవిలోకనంబున నాహృదయమును దహించువిరహాగ్ని జల్లార్పవా? నీయాశ్లేషసౌఖ్యంబునొసంగి యానందవార్ధిం దేల్పవా?

దుర్గా—మానసింహా! ఇది యేటియుపన్యాసము. ఈకలియుగంబున మానవతుల మానధనాపహరణప్రవీణులును, కామాంధులును నీవంటివిటులెల్ల రట్టి కైతవవిద్యాపాటవంబు కలవారుకారె. నీవు నేర్చిన శాస్త్రములెల్ల యిట్లా సహజభీరువులగు నబలల మానభంగముగావించి బాధించుటకేనా? మానినీమణులబలవంతముగ పట్టి ధర్మంబెచ్చటనేర్చితివి?

మాన—(నవ్వుచు) ఓకాంచనాంగీ! పంచబాణవిలాసప్రపంచశాస్త్రంబున నేర్చితిని.

దుర్గా—అచ్చపుక్షత్రియకులమున నుద్భవించిపరులవలన గ

లుగుసోదరీమణులమానభంగరక్షణముగావించుటకు మారు నీవేయిప్పనికిఁబూనిన వలదని వాక్రుచ్చువారెవరు. ఇయ్యది నీవంటివానికి తగదు—నీ వంటి సోదరీమణులు లేరా?

మాన—వారు సోదరీమణులున్నారు. అయిన

దుర్గా—వారికి మానభంగము తటస్థించిన నాయపమానము నీది కాదా?

మాన—ఔను! వాదియే?

దుర్గా—అట్టిదానను కానా నేను?

మాన—అట్టిదానవు నీవెట్లగుదువు? నిన్ను నేను ప్రేమించితెచ్చుకొనుటచే భార్యవు.

దుర్గా—పరస్త్రీలుతల్లులు, సోదరీమణులని శాస్త్రములుగ్గడించుటలేదా? పరస్త్రీధనాపహరణము పాపప్రదముసుమా? పరమపాతివ్రత్యనిధియగుసీతామహాసాధ్విని యపహరించిన రావణహతకుని చరిత్రను జ్ఞప్తికి తెచ్చికొనుము.

సీ. అలరాముభార్యను ♦ బలిమిగోరంగఁ
కట! రావణుఁడుకుల ♦ క్షయము గనఁడె
పాండవపత్నిని ♦ బడయఁదలంచిన
కురురాజవంశంబు ♦ కూలిపోదె
గౌతమమునిపత్ని ♦ గలసినయింద్రుండు
ఘోరశాపమునకు ♦ గుఱియగాఁడె
నలునిభార్యనుబల్మి ♦ గలయనెంచిన కిరా
తుండు నిలువున ♦ దగ్ధుండుగాఁడె.
గీ॥ అట్టివారలస్థితి చెవు♦లారవినుచు
వడిగదుర్మార్గమున కిట్లు♦గడఁగినావు

ఇంక చెడుకాలమును దా♦పురించె నీకుఁ
గానిచో నిట్టిదుర్బుద్ధి♦గలుఁగు నెట్లు.

మాన——యోషామణీ! (నవ్వుచు) పురాతనగ్రంథములలోని కథలయందలి విధములాదర్శకప్రాయములా? అవి జరిగినవని నమ్మవచ్చునా? పోనీ; యయ్యవి నిజమేయని నిశ్చయింపుము. నీవా సీతాద్రౌపదులవలె పరస్త్రీవి కావే?

దుర్గా——నేను పరస్త్రీనే? ఏలయంటివేని; నేను మనోవాక్కాయకర్మంబులఁ గోండుభూవిభుని వరించియుంటిని——కావున నతని విడచి యన్యుని వరింపనొల్లను. వరింపను.

మాన——కులుకులాడీ! నీవంటి సత్కులసంజాత అనార్యకులాధముని వరింపవచ్చునా? ఇది విన్న నవ్వు వచ్చుచున్నదే? నీ వాతని నెట్లు వరించితివి. అధికబలసంపన్నుఁడనియా? రూపధనసంపన్నుఁడనియా? మాన్యచరిత్రుఁడనియా?

దుర్గా——సద్గుణసంపన్నుఁడని.

మాన——అతఁడెట్టిగుణవంతుఁడో నే నెఱుఁగకపోలేదు? దానికేమి యాతనిభర్తగాబడసిన నీ వేమిసుఖంబనున్నావు? రమ్ము. నన్ను వివాహమాడుము. నన్ను పరిణయంబాడితివా యీయఖండోత్తరహిందూస్థానమునకెల్ల రాణివయ్యెదవు. సాటిలేని వైభవంబుల విలసిల్లెదవు. అక్బరుచక్రవర్తి నామమాత్రమునకే రాజుగాని రాజచక్రమెల్ల నాచేతనున్నదని యెఱుంగుము.

సీ॥ విజగజ్జేతని ♦ జయపతాకముల్
ఎగురుచునుండునో ♦ యెల్లచోట్ల
విజయపురవరా ♦ ధీశుభాగ్యగరిమ
యలకుబేరునినైన ♦ నడపగలఁడా

ఏపరాక్రమశాలి ♦ యెలమిగాంచినకీర్తి
సర్వదిక్కులనిండ ♦ సర్వగనెనో
ఏమహీరమణుని ♦ నామముభీతిజ
నింపఁజేయును వైరి ♦ హృదయములను.
గీ॥ అట్టియసమానజయశాలి ♦ యట్టిధైర్య
వంతుఁడట్టి భయప్రదు ♦ డింతి! నీదు
చెంతకరుగుదెంచి బనుగోర ♦ నింత మొరకు
దనము నూనియుండుట నీకు ♦ తగునె చెపుము,

దుర్గా——నాకీరాణిత్వము వలదు ఈవైభవము నీయైశ్వర్యము నాకు వలదు. నీ వెంతటివాఁడవైన యగుదువు. కాదనను నన్ను వదలుము.

మాన——కులుకులాడీ! కలకంఠకంఠనాదముల నిరసించు నీమృదుమధురాలాపంబులు పైకి మదబంభరముల ప్రలాపసదృశమే యైయున్నను దాని యంతరామృతరసబిందువర్షంబున నాకందర్పవిశిఖాయుధబాధితమైన నాహృదయము నవనీతోపమానమై వెలికివచ్చి నీయందు లీనమైనది. నాయంతరంగమును నీసౌందర్యమపహరించినది. అంతరంగరహితమైన యీకాయమేల? నీమేనితోఁ జేర్చికొనుము.

ఉ॥ కాంచనవర్ణపద్య వరి ♦ కల్పితచారుచిరత్న నూత్నరే
ఖాంచితదివ్యసౌధములఁ ♦ గల్గుమనోహరపుష్పశయ్యలన్
మించిసుగంధద్రవ్యముల ♦ మన్మథపాలితరాజ్యలక్ష్మివై
చంచలనేత్రి! గూడుమను ♦ జయ్యననీ విఁక మోటమేటికే.

నీమృదుమాధుర్యమగు వచనమొక్కొక్కటి నా చెవిసోఁకఁగ నే మారుఁ డొక్కొక్కశరంబున నన్ను బాధించుచున్నాఁడు. మఱియు నిన్నుగల

యపేక్షించుచున్నాఁడు. రమ్ము. మారకేలిం దేలింపుము. జాగుచేసిన ప్రాణములు నిలువవు. నాశరీరము నీవశమొనర్చుచుంటిని. పాలముంచి నను నీటముంచినను నీదియే భారము (అని కౌఁగిలించుకొనఁబోవును)

దుర్గా— (తప్పించుకొని) పరస్త్రీమానధనాపహరణకుతూహలాయత్తచిత్తా! ఉచితానుచిత శూన్యహృదయా— కామాంధా! మూర్ఖా! తొలఁగి మాటాడుము. ఈదుర్గావతి నీవనుకొనినట్లూరక చిక్కునది కాదు. బలముగలందులకు అబలల బాధించి మానభంగము గలుగఁజేయుటయా ఫలితము. సాధుజనంబుల బాధించుట శ్రేయమా? పాపము కాదా? ఈమె యబల కాపాడువారెవ్వరని తలంచితివేమో జగదంతర్యామి భగవంతుఁడున్నాఁడు సుమా?

మాన— భగవంతుఁడు లేఁడేమి? యున్నాఁడు.

దుర్గా— ఉన్నాఁడని తెలిసియే యిట్టిపనికి సాహసించితివా?

మాన— ఆభగవంతుఁడు నన్నేమి దండించునా? దండింపగల వాఁడైన నిన్ను విడిపింపగలవాఁడైన నిదివఱకే చేసి యుండును. అయిన నిప్పుడు వేగమువచ్చి నిన్ను రక్షించుట యెంతనిజమో భగవంతుఁడువచ్చి నన్ను దండించుటయు నంతనిజము.

దుర్గా— ఛీ! నాస్తికుఁడా? దురాత్మా! నీమోముఁ జూచిన పంచమహాపాతకములు జుట్టికొనును, ఓరీ! నీచా! యాగోఁడున్న పాలరత్నమేడ; నీచాతినీచుఁడవగు నీవేవ ఆలేఁడనార్యుఁడేయయినను తక్కుంగల సల్లక్షణములన్నియు వానియందే మూర్తీభవించియున్నవి. ఎందులకు నీనక్కులకు! తగులఁబడనా? ఓక్షత్రియకులపాంసనా? మాతృద్రోహీ! బాలిశాధమా! హిందూమతధ్వంసమూంకారణా? నన్నంటరాకుము. దూరముగ, పొమ్ము. సిగ్గులేక యభిమానము లేక నగునమ్మాయని నిన్ను నీవు పొగడుకొనుచుంటివా?

మాన— ఓవగలాడీ! నీమాటకాఠిన్యమునకు కాలముగాను.

చం॥ అరయఁగ నగ్నినిన్నురక ♦ మంటినొ వార్ధిని మున్గమంటినో,
గరళము మ్రింగమంటినొకొ ♦ కంటకభూమిఁ జరింపమంటినో
సరిసరి చాలనేర్పరివె ♦ చక్కనిమాటలె మానసింహునిన్
బరిణయమాడి సౌఖ్యపడు ♦ మార్గముకూడను భారమాయెనే.

నిన్ను ప్రేమించి వరించి సాధించి తెచ్చుకొన్న నన్నువదలు మనినంత మాత్రమున వదలువాఁడనా? రెండుమూఁడుదినంబులలో నిన్ను బలవంతముగ నైన వివాహమాడి తీరెద.

దుర్గా— ఓరీ బాలిశాధమా? క్షత్రజాతుల నంత పౌరుషహీనలని తలంచితివా? ఈమగువలు తెగించిన ప్రాణములు తృణప్రాయంబుగఁ బాటింతురు సుమా?

చ. అనుపులదీతువో- యొడలి ♦ నంటిన చర్మమునొల్చివైతువో
కసిగొని గండ్రగొడ్డలిచె ♦ కాళ్ళును సేతులు గొట్టివైతువో,
నిశితకరాసిచే శిరము ♦ నేడధరంబడ ద్రెళ్ళనేతువో,
పశువ! యొనర్పు, నీతరమ ♦ బల్మిని సేయఁగ మానభంగమున్.

నీవు బలాత్కరించిన నొకవేళ నీకులోఁబడునది నాయీతుచ్ఛశరీరము గాని నాయంతరంగము గాదు. చివరకు లభించునది స్త్రీహత్యాదోషము. అయ్యది దారుణదావాగ్నివలె నీవంశవృక్షమును నిర్మూలము గావించును. ఈదుర్గావతిని సామాన్యస్త్రీవలె తలంచుచుంటివేమో ప్రత్యక్షదుర్గయని తలంపుము.

మాన— ఓసీ కులుకులాడీ! నీప్రణయ కలహోక్తులకు నేను కోపించువాఁడను గాను. ఎందులకు నన్నింత సేపు పరిశీలించెదవు. నీయందు నేను బద్ధానురాగుఁడనై యున్నాఁడను. నీకును నాయందనురాగము గలదని యెఱుంగుదును,

దుర్గా—ఓరీమూర్ఖా! తల్లి కలిపోసి పెట్టినను పుట్టివంకే చూచెదనునట్లు నేను వేఱొకని వరించితి నని చెప్పినను తెలియకున్నాఁడవుగాం మరలనొకసారి త్రికరణశుద్ధిగ బలుకుచున్నాను. నాకంతయును ప్రాణములుండ శ్రీగోండుభూవిభుని దక్క యన్యుని చేపట్టనని యెఱుంగుము.

మాన—నీయడియాసలు గట్టిపెట్టుము. నీకదియెట్లు సాధ్యమగును?

దుర్గా—చెరవిముక్తి కలిగిన తరువాత.

మాన—ఆవిముక్తి యెట్లు కలుగును, నీతండ్రియైన నాయనార్యకులాధముఁడైన వచ్చి రక్షించు ననుకొనుచుంటివో అది కల్ల.

దుర్గా—ఏల! రక్షించిన రక్షింపఁగూడదా?

మాన—నీతండ్రి సామర్థ్యము మేమెఱుఁగనిది కాదు. ఆయడవివాఁడన్న నొనా చెరసాలనున్నాఁడని యెఱుంగుము.

దుర్గా—హా మనోహరా? (అని విచారించుచుండును)

మాన—అతఁడేటిమనోహరుఁడు. నేనే నీమనోహరుఁడను రమ్ము. కౌఁగిలినిమ్ము? (అని కౌఁగిలించుకొనఁబోవును)

దుర్గా—(పొరలివచ్చు దుఃఖము నడంచుకొని) ఓరీ! నీచా! కామాంధా!

ఉ. పుట్టితి వీవు గొప్ప రస ♦ పుత్రవిశుద్ధకులంబునందు, చే
పట్టితి వీవు కూర్మి ఘన ♦ భారతరాజ్యరమాలలామమున్.
ఎట్టుఁ నిట్టినైచ్యమున ♦ కీవు గడంగితి సిగ్గు లేద, నీ
పుట్టినయుద్దిగాంచ మగ ♦ పుట్టువ కాద తొలంగియుండుమా?

నన్ను తాకితివేని (మొలనుండి కైజారుదీసి) దీనికి బలియిచ్చెదను, మారుమాటాడక యావలికిఁబొమ్ము. తెలిసినదా?

మాన—ఓసీపగలమారి (చిరునవ్వునవ్వి కైజారుతీసి జడిపించి నంతమాత్రమున జడియుటకు వీఁడంత భీరుఁడు కాఁడు. మానసింహుఁడని తలంపుము. నేను (ఖడ్గముతీసి) దీనిచే నిన్నంత ఖండింపఁగలను. కాని పరులువిన్న నాడు దానిని చేయిఁజేసికొనుట యపకీర్తిదాయకము. అదియునుంగాక నీయందలి ప్రేమ నన్నీపనికిఁ బురికొల్పుటలేదు.

సేవకుఁడు (ప్రవేశించి) ఏలినవారి తండ్రిగారువచ్చినారు. మరల ఢిల్లీకి సత్వరముగాపోవలయునఁట. మిమ్ముల నొకసారి రమ్మనుచున్నారు.

మాన—సరే! సేవకా! ఈమెను తీసికొనిపోయి యాచీకటికొట్టులో బంధింపుము. నారీమణీ! నీకు నాలుగుదినంబులు గడువిచ్చితిని ఈలోపుగ నీమనస్సు మరలఁగలదని నానమ్మకము. జాగరూకతతో నాలోచించుకొనుము. (అని ప్రస్థానము)

దుర్గా—హా! నాథా! నామూలమున నీవెట్టికట్టడిపాటునకు గురియైతివి. నాపాటునకంతగా వగవను గాని నీదురవస్థకెంతయు నా మనంబు కుందుచున్నది,

సేవకుడు—తల్లీ! జాగుచేయకుము! మారాజుగారాగ్రహింతురు.

దుర్గా—నావ్రాతయిట్లున్నది. నేనేమిచేయుదానను. నాకొఱకై నీ వేలదండింపఁబడవలయును. నడువుము. పోవుదము. (అని ఇద్దరు నిష్క్రమింతురు.)

చతుర్థాంకము.

రెండవరంగము.

స్థలము:—ఢిల్లీలో-వనజాక్షి గృహమందు పడకగది.
జడయల్లుకొనుచు వనజాక్షి కూర్చుండును.

వన—దుర్ముఖుఁడు నేఁటియుదయమునకే వచ్చెదనని యుత్తరమువ్రాసియున్నాఁడే! ఇంతవఱకు రాలేదు. ఎప్పుడువచ్చునో? ఈతనివలన ముట్టుధనము తక్కువేయయినను వచ్చువరికిచక్కఁగా నలంకరించుకొని, నీటుగా చక్కనిచుక్కలా కనబడవలెనఁట—అట్లుండకపోయిన దుడుకుఁదనమున నామీఁదనాగ్రహించి యేమిప్రాణములమీఁదకుదెచ్చునో యనిభయము. ఈతని గుణమునుగుర్తెఱిఁగి ప్రవర్తింపవలెను. ఆగ్రహముగల్గిన నీతాగ్రుబోతు వెనుకముందులాలోచింపఁడు. వీనితోఁ ప్రాణసంకటముగా నున్నది—ఈతఁడు పక్షమునకొకసారివచ్చినను ఇతఁడు నన్నాశ్రయించి నప్పటినుండియు నీతనికి జడిసినాయింటికొక్క రసికుఁడును రాఁడే—విటుఁడురానిదే వెలయాలికి విత్తములేదు. విటులువచ్చినదినమే వెలయాలికి పండుగదినము.

ఉ॥ ఏదినమందు నాకడకుఁ । నెక్కువమంది విటాళివత్తురో
యాదినమే మహాదినము । నయ్యదె పండువకానిచూడఁగా
నేదినమందురారో విటు । లెవ్వరదృష్టము లేమిచేతనో
ఆదినమందు వేశ్యకును । నన్నము లేదు ధనంబులేమిచే.

ఈతఁడు నన్నాశ్రయించి యారునెలలుకావచ్చినది. ఇప్పటికి వానివలన ముట్టినవి, పట్టుమని పదికాసులు లేవు—వదలివేసెద నన్న ప్రాణహానికరము. ఉంచుకొనిన తిండికి మొగము వాయుట. నాయవస్థ వెనుకకు బోయినగోయి. ముందునకేఁగిననూయి. ఏమిచేయుదును. (అనిజడయల్లుకొని అద్దములో చూచిదిద్దుకొనుచు (తెల్లవారువరికి ఏమిలేకపోయినను యిదిమాత్రము తప్పదు. (తలుపుతట్టినట్లగును వినుటనభినయించి) దుర్ముఖుఁడువచ్చినట్లున్నది. నేపోయి, గౌరవించి, లాలించితీసికొనివచ్చి కపటప్రేమ కనుపరచి యీదినమునైనను కొంతసొమ్ముగుంజుకొనవలెను. (అనితలుపువద్దకుఁబోయి తలుపుదీయ సుశర్మరసపుత్రు)

నివేషమునఁ బ్రవేశించును) అయ్యా! దయచేయుఁడు. ఈకుర్చీపై కూర్చుండుఁడు. ధఢీ! ధఢీ! మతిమాలినముండ యెక్కడకుపోయినదో? (అనిలోనికేఁగును.)

సుశర్మ—(కూర్చొని) నేనెన్నఁడు నిట్టివెలయాండ్రయిండ్లకువచ్చియెఱుఁగ. మఱియువారితో మోహాసంభాషణలాడిన వాఁడనుగాను. నాసంభాషణవిని తెలివిహీనునిఁగా పరిగణించిననేమి. కార్యసాఫల్యమైనచాలదా! ఆహా! గదియెంతరమణీయముగా నలంకరింపఁబడియున్నది.

వన—(చెంబుతో నీళ్ళు పట్టుకొనివచ్చి) అయ్యా! కాళ్ళుకడిగికొనుఁడు.

సుశర్మ—నీపేనా వనజాక్షివి.

వన—అయ్యా! నాపేరే వనజాక్షియందురు.

సుశర్మ—వనజాక్షీ! దీనినితీసికొనుము (అనిమిఠాయిపొట్లము నిచ్చును.

వన—(సిగ్గునభినయించుచు నందుకొని) మీరవతలకు దూరముగా పోనక్కరలేదు, ఈగుమ్మమవతల కడగికొనుఁడు (సుశర్మ చెంబుపుచ్చుకొని యవతల కేఁగును) ఈతఁడెవ్వఁడో భాగ్యవంతునివలెనున్నాఁడు. మఱియు రాజపుత్రుఁడు. మాయిండ్లకు రాజపుత్రులెవరును రానేరారు, వచ్చిరా నాభాగ్యముపండిన దన్నమాటయె—వానినెట్లయిన లోఁగదీసికొనవలయును. (సుశర్మవచ్చికుర్చీపైఁ గూర్చుండును) మీరలవ్యాజకృపాతిశయంబున నాగృహంబున కరుదెందుటం జేసి నాగృహము చాలపావనమైనది. నేనుధన్యురాలనైతిని. (ఆలోచననభినయించి) మిమ్ములనెచ్చటనో గాంచినట్లున్నది?

సుశర్మ—ఈపురమునందే—నేనుమానసింహుని మేనమామను. అక్బరు వద్ద నేనుగూడ సేనానాయకుఁడనుగానున్నాను.నివు పాదు

షా యాస్థానమునకు వచ్చినపుడు ఒకపర్యాయము చూచితిని. నేను నిన్ను బాగుగా నెఱుఁగుదు. కాని, నీవు నన్ను బాగుగా నెఱుఁగవు.

వన — నేటికీ దీనురాలిపై ననుగ్రహము కలిగెఁ గాఁబోలు?

సుశ — ఇదివఱకే రెండుమూఁడుసారులు మీయింటికి రాఁబ్రయత్నించితిఁగాని.

వన — ప్రయత్నించిన మీరేల రాకపోయితిరి. ఔను. మనస్సు పుట్టినతోడనే మావంటివాళ్ళ యిండ్లకేల వత్తురు. ఈవర్తకవీధియందు నివసించు నవరత్నము, పుష్పము, చంద్రభాగ, వీరలవలె నేనేమంత యందమైనదాననా? మాటనేర్పరినా? తెలివియైనదాననా? జాణనా?

సుశ — అదికాదే! నీవు దుర్ముఖుని విడచి నన్ను వరింపవని.

వన — మీవంటివారినా — ఆదరింపకపోవుటా — ఎంతమాటాడిరి. ఆదుర్ముఖుఁ డేమిధనమును గురిపించుచున్నాఁడా?

సుశ — నీవాతనిపై నిట్టి యయిష్టముతో నున్నావని రహస్యముగా తెలియుటచేతనే యిప్పుడు వచ్చితిని,

వన — మీకేనా, యింకెవరికేనా, ఈసంగతి తెలిసినదా? దుర్ముఖునికి తెలిసెనేని నాపనిమట్టమే.

సుశ — ఓసి వెఱ్ఱిదానా! అది నేను మాత్రమెఱుఁగనా, నీప్రాణము మీఁదికి తెప్పించుపని నేను చేయుదునా! నీకాభయ మేమియు నక్కఱలేదు. నాకొక్కరికే యీరహస్యము తెలిసినది.

వన — (తనలో) ఈతఁడు దృఢముగా నాయందు మరులుగొనియున్నాఁడు. కావున నామనోనిశ్చయము నెఱింగించిన ప్రమాదము కాదు. (ప్రకాశముగా) మీరువచ్చునట్లుగానే యిదేమిపాపమో దుర్ముఖుఁడు నేఁడువచ్చెదనని కబురుపంపియున్నాఁడు. అతఁడు బహుక్రూరకర్ముఁడు, ఎప్పుడువచ్చునో — ఇదియాతఁడు గాంచిన ప్రమాదకరము, ఈదిక్కుమాలిన శనిగ్రహము నన్ను వదలకున్నది.

సుశ — (తనలో) ఈమె నన్ను బాగుగా నమ్మినది. దీనికనుగుణముగా నేవర్తించి కార్యసాఫల్యమొనర్చుకొనవలెను. (ప్రకాశముగా) దుర్ముఖుని క్షణములో నీచుట్టుపట్ల నుండకుండ వెడలిపోవునట్లు చేసెద.

వన — ఎట్లు?

సుశ — నామేనల్లుఁడగు మానసింహునకును నీతనికి విరోధము పుట్టించి — కాని, నీవొక కార్యము చేయవలయును?

వన — నాకు సాధ్యమైనదే నా?

సుశ — ఆ — సాధ్యమైనదే.

వన — ఏది?

సుశ — నీవు వానిచేత మిగుల త్రాగించియో, ప్రియమాచరించియో లేక మరియేవిధముగానో నీ తెల్లకాగితముక్రింద వానిసంతకము చేయించవలయును. తరువాత నాశక్తి చూడవలయును. నీయొద్ద దారునకు ధనము లేకున్న నిదిగో తీసికొనుము (అని కొన్నిరూపాయలిచ్చును.)

వన — మీరీయనక్కఱలేదు. ఉదయముననే దుర్ముఖుఁడు దారును పంపించియున్నాఁడు. ధనమీయకపోయినను దారునకు లోటుండదు.

సుశ — ఈయఁబోయి చేయివెనుకకు లాగుకొనుట క్షత్రియలాంఛనము కాదు. కావున తీసికొని నీయొద్దనుంచుము.

(తలుపు తట్టినట్లగును)

సుశ — (వనజాక్షి చెవిలో నేదియో చెప్పిపోవును)

వన — (తలుపుతీసి) ప్రియా! వచ్చితివా? (యని భుజముమీఁద చేయివైచి తీసికొనివచ్చి) మీరెన్నాళ్ళకువచ్చితిరి. ఈదాసురాలిపై నిప్పటికి మనస్సుగల్గినదా? మీరెప్పుడు వత్తురాయని కళ్లు కాయలు కాయ నెదురుచూచుచున్నాను.

దుర్మ—సఖీ! నీతో ముచ్చటదీర ముచ్చటించి పంచశరకేళి దేలి చాలకాలమైనది. దానికి నామనము పురికొల్పుచున్నది. నా కాల విళంబనకారణము దెలుప మొదలుపెట్టిన నీవగలు నీరాత్రియుఁ జాలదు. రేపల్లుండి చెప్పెదను—దానికేమి. నాకు దాహమగుచున్నది.

వన—దారును తెమ్మనెదరా?

దుర్మ—(సంతోషమున) దారు, ప్యారీ వుంటే వేరే స్వర్గం కోరవలెనా? తెమ్ము.

వన—(సారాసీసాను తెచ్చియిచ్చును.)

దుర్మ—మోహినీ! ఒక్కముద్దిమ్ము. (అనిముద్దుపెట్టుకొని) నీవుకూడా కొంచెము త్రాగుము. (అనిమూతికందిచ్చును.)

వన—నేనిప్పుడే త్రాగితిని. మీరు త్రాగుఁడు.

దుర్మ—ఎట్లయినను నీవు త్రాగకతప్పదు. (అనినోటిలో పోయఁబోవును.)

వన—నేనే త్రాగెద లెండు (అనిసారాకాయతీసికొనఁబోవును.)

దుర్మ—(చేయివదల్చుకొని) అట్లు కాదు. (అనినోటిలో పోయును.)

వన—(కొంచెము త్రాగి) చాలు (అనినోరుతీసికొని వెళ్ళిపోవును.)

దుర్మ—వనజాక్షీ—ఎక్కడకు బోయెదవు రమ్ము.

వన—ఇక్కడనే! (అని రెండవబుడ్డి తెచ్చియిచ్చును)

దుర్మ—(త్రాగుచు) సఖీ! నీపాటవిని చాలాదినములైనది. ఒకసారిపాడి నా చెవులత్రుప్పుపోఁగొట్టుము.

వన—శ్రుతిలేనిగానము. మతిలేనిమనుష్యునివలె ఆదరణమునకు పాత్రముకాదు. కావున ఆనక శ్రుతివేసి పాడెదను లెండు.

దుర్మ—ఆనక కాదు. నాకిప్పుడు పాడవలయును.

వన—నన్నిప్పుడు శ్రమపెట్టకుఁడు—ఆనక పాడెదను,

దుర్మ—నీకుశ్రమమైనను సరియే; నాకు పాడవలయును. పాడెదవా? లేదా? ఏదోయొకమాట చెప్పుము?

వన—ఈతని కాగ్రహము వచ్చుచున్నది. పాడకతప్పదు.

సుశర్మ(ప్రవేశించి) జనాంతికముగా వెలవెలందులయిండ్లకుఁబోవు విటులవిధంబులిట్టివే! (అనినిష్క్రమించును)

వన—ఏమి పాడమనెదరు?

దుర్మ—ఒకజావళీని పాడుము. (తూలుచుండును)

వన—(పాట మొదలుపెట్టి పాడుచుండును.)

దుర్మ—హా, హా, హాహాహా, హాయి. హాయి, (అనివనజాక్షినితీసికొనివచ్చి తొడపైఁగూర్చుండఁబెట్టుకొని) పాడు? ఏమిజావళీ—ఏమిరాగము—ఏమికంఠము—యింకా—యింకా— (అనిముద్దుపెట్టుకొనును) —నాకు—నాకుచాలా—(అనితూలును) హుషార్—హుషారుగా—ఉన్నది.

వన—తప్పించుకొని, నేనుతినుబండము లమర్చియుంచునునే; రవంత యుదయమున నిట్లువచ్చెదనని కబురుపంపగూడదా?

దుర్మ—పంపిం—చా—నీకు—అం—ద—లేదా—(అని తూలుచు) వాడుఉత్తరము—నీ—కీ—యా—లేదా?

వన—ఆయుత్తరము మీరు వ్రాసినట్లు లేదే—ఆ సంతకము మీదిగా లేదే?

దుర్మ—నా—దే—నా—దే.

వన—(బల్లమీఁదనుంచి తెల్ల కాగితమును తీసికొనివచ్చి) ఏదీ చూతము, ఇదిగో యిక్కడ చేయుఁడు (అనిముందుపెట్టి సిరాలోముంచి కలముచేతికిచ్చును—సంతకముచేయుతావుచూపును.)

దుర్ము—ఓసి—నీ—కింత—అ—ను—మానమే—ల—ఇదిగో—చూ—డు (అనినటనము చేయును) (తూలుచు లేచి మంచముపైఁ గూరుచుండును.)

వన—నేనేపొరఁబడితిని. సరిగానేయున్నది.

దుర్ము—(దోమతెరను దించుచు) దుర్గా—వ—తి— ని—బ—ట్టి— తెచ్చి—తిని-ఇ-ఇ-ఇ (ఉలికిపడి లేచి) ఏడ్చిన-ని-న్ను వదలెదనా దుర్గా-వతీ-వి-న-వను-(బల్లదగ్గఱ కేఁగుచు)

వన—(తనలో) ఈతనికి దిట్టముగా కైపెక్కినది. దీనినిపట్టు కొనిపోయి పెరటిలోనున్న యూతనికిచ్చి వంపెదను. నేఁటితో దుర్ముఖుని బాపి) ఈశని వదలగలను. (అని కాగితముతో నిష్క్రమించును)

దుర్ము—అరే-రేరే-రే-గోండు-ని-న్ను-నరి-కెదను-చంపె-దను-చం-పె-దను. (అని బల్లతో దెబ్బలాడఁబోయి ముఖమునకు దెబ్బ తగిలి తెలివిరాగా) అహ్హా-హ్హా-హ్హా- ఎంత తెలివిగలవాఁడను. బల్లగోండు రాజని దెబ్బలాడుచున్నాను, ఏదీ మోహినీ?

వన—ఇదిగోవచ్చుచున్నాను(అనివచ్చును)

దుర్ము—ఇంకను మనస్సునకానందము లేదు. మఱియొకసీసాను తెమ్ము. (వనజాక్షి తెచ్చియిచ్చును. దుర్ముఖుఁడు త్రాగి) ఇప్పుడు నాకానందము.-ఏ-మిది-నా-తల-గిర్-గిర్-గిర్-ర్ ర్ ర్ తిరుగు-చు-న్నదే! (అని తూలుచు క్రిందఁబడిపొరలును) ఓరీ-గోండు-రాజా-ఆ-ఆ-ఆ-(కన్నులు మూసికొని కూరుచుండి) నిన్ను-న-లిపి-రాచి-వేసె-ద-ను- (ప్రక్కనున్న వనజాక్షి నికౌఁగిలించుకొని) నిన్ను-వద-లను-రమ్ము-ఎక్కడకు-పారి-పో-యెద-వురమ్ము-(అని లాగికొనిపోవును.)

చతుర్థాంకము. 3రంగము.

స్థలము, మానసింహునిగది.

సమయము.

వ్రివేళము, దుర్ముఖుఁడు. మానసింహుఁడు, ఫకీరు వేషముననున్న సుశర్మ కూర్చుని ఫలహారము చేయుచుందురు.

దుర్ము—మానసింహా! ఎందుకింత యోచన. ఆమెను మెప్పించుటకన్ని మాత్రములు లేవు?

మాన—దుర్ముఖా! నాకాతురము తక్క-తక్కిన మాత్రము కొక్కటియు పాలుపోవుట లేదు. అది యేవి. అందొకదానిని వివరింపుము,

దుర్ము—మాత్రము బలాత్కారమే, ఈమాత్రపుమాత్రము నేను చెప్పవలెనా? సర్వజ్ఞులగు మీకే తెలియును.

సుశర్మ—అదేమన్న మాట! అందువలన మాత్రము కార్యసాఫల్యమగునని యేమి నిర్ధారణము?

మాన—ఫకీర్జీ మీరన్న మాట సత్యము. అయాశయు తీరినది.

దుర్ము—అది యెట్లు?

మాన—ఎట్లైననేమి? ఆయాశయుపాయ మేదియైన నున్నదా?

ఫకీ—(వుండ్లుకొటికి ఆలోచించుచు) మానసింహా! యిప్పుడు నాకొకటి తోచుచున్నది.

మాన—అది యేది?

ఫకీ—గోండునృపతిని యిక్కడకు రావించి-

మాన—రావించుట యెందులకు?

దుర్మ్మ—(కోపముతో) సరకించుటకు.

మాన—అందులమనకు గలుగులాభమేమి?

ఫకీ—ఇదివఱకు దుర్గావతికి నాగోండున్నపతి పెట్టుమనను తప్పించుకొనివచ్చి తన్నురక్షించు ననునాశకలదేమో!

దుర్మ్మ—అట్టియాసను గలిగియుండుట నిజమేల కాకుండును?

ఫకీ—అదియేయుండరాదు. అందుచేతనే యామె మనకు లొంగకున్నది. దీనితో నాయాశయునుగూడ నామెకుతీరఁగలదు.

దుర్మ్మ—అటుపైఁ జేయునదిలేక నీకుచిక్కఁగలదు.

మాన—సరే, ఇదియును ననుకూలముగనే యున్నది. దీని వలన నాకోర్కె ఫలింపవచ్చును.

ఫకీ—ఈపనిచే నీకోర్కెఫలించుటయే కాదు. వేఱొకవిషయమున నీకుసాహాయ్యకారియును కాఁగలదు.

మాన—ఏవిషయమున? (ఆతురమున) ఎట్లు?

ఫకీ—అక్బరుపాదుషావారి మనము కడుమెత్తనిదని నీవెఱుంగుదువు కాదు?

మాన—అవును.

ఫకీ—ఈగోండున్నపాలునియందు ఆయనకు సదుద్దేశము గలుగుటయు నీవెఱుంగుదువుగదా?

మాన—ఎఱుంగుదును.

ఫ—అట్టియెడ నక్బాదైన ఇందెను పరిశీలించుటకు పోయినపుడు గోండురా జేమైనఁ గాళ్లబైఁబడి వేడుకొనిన జాలివహించి వదలి పెట్టఁగలఁడు.

దుర్మ్మ—అదియు నిజమే. ఆ అక్బరుపాదుషా పట్టపనికిమాలిన జాలిగుండెగలవాఁడు.

మాన—నాకుగలిగినశంక నేఁటికి తొలఁగినది. నీయూహ యెంతయు సమంజసముగానున్నది. మనమిఁక తడయరాదు. ముందు కర్తవ్యమాలోచింపుఁడు. ఆభారమంతయు మీదే.

సుశర్మ—అట్లైన మేమేపోయి తెత్తుము.

మాన—సత్వరమున సేయవలయును.

దుర్మ్మ—అట్లైన ఫకీర్జీ పోవుదమురండు. అయ్యా; సెలవు!

ఫకీ—సెలవు. (నిష్క్రమింతురు.)

మాన—ఫలించినచో మంచిదెరవిది.—యేమంటిని—ఫలించినచో—యేలఫలింపకుండును. వరించిన మనోహరుఁడు మరణించిన తరువాతకూడా నట్టిపట్టుదల వహించునా? ఈ యత్నించుకార్యమున నష్టమల్పము. లాభము హెచ్చు. దుర్గావతిలభించుట నిర్ధారితము. కోర్కె యీడేరుటనిజము. ఇఁక కొద్దికాలములో మారుకొలింకలేద. ఇదికదా నాపౌరుషము. (అని నిష్క్రమించును.)

శ్రీ

దుర్గావతి

పంచమాంకము. మొదటిరంగము.

స్థలము. మార్గమధ్యమున అరణ్యము.

కాలము. తెల్లవారుజామున,

ప్రవేశము. చేతులకు కాళ్లకు సంకెళ్లతో గోండునృపతియు, వానిచుట్టుకొందఱు సైనికులు నిద్రించుచుండ ఫకీరు దుర్ముఖుఁడు మాటాడుకొనుచుందురు.

గోండు—హావిధీ!

సీ॥ అకటా! నీవిటు మందభాగ్యవయి యెట్లల్లాడు ఘోరంపుపా
ట్లకునై చింతిలవా? ప్రజావళికి చాఁ గలఁగ కష్టముల్ గల్గఁగా
నీకవైనంచు విచారమందుదువె? నా కిఁకపాటు గల్గెఁ విపు
త్తికి మార్గంబును దోచఁ జేయను మకిఁ కెక్కెంబాసి దుఃఖింతునా?

అయ్యో! దుర్గావతీ! నీకును నాకుఁబట్టినదురవస్థయే పట్టవలెనా? నీవే పాపము చేసితివి. ఈ కలుషాత్ముని వరించినమాత్రమున నాకలుషము నీకంటెనా? అక్కటికరక్కసులనడుమ నెట్టిబాధలు పడుచుంటివో కదా? నన్ను నేనే విడిపించుకొనలేనిస్థితిలోనుండ నిన్ను నేమి రక్షింపఁగలను? నీకెట్టి యిక్కట్టులు గలిగినవి?

శా॥ ఓరామామణి! సాధురాజములలో నెప్పారు పూసెజ్జలన్
సారంగేక్షణ లెందఱో గొలువఁగా సౌఖ్యాంబుధి న్దేలు నీ
వీరీతి న్గడు మానసింహహతకుం డెంతే నికృష్టాత్ముఁడై
కారాగారమునందునుంచి యిడుమల్ గల్గింప నెట్లుంటివో?

ఫకీ—(కోపమున) లోన నేమియో గొణుగుకొనుచున్నావేమి? నీకిష్టమైన దుర్గావతిపై మోహము కలిగినదా? ఫలించునులే!

దుర్ము—నీమోహము ఫలించుటకాదు. రేపు నీవధముగ ఫలించును.

ఫకీ—చాలు, చాలు, నీగొణుగుకొనుట కట్టిపెట్టుము. ఈరాత్రియైన సుఖముగ నిద్రింపుము.

దుర్ము—గోండురాజా! ఈరాత్రి కడచిన మరల దీర్ఘమైన గాఢనిద్ర నొందెదవులే.

గోండు—ఓరీ, రాజద్రోహీ! వాచాటా! సిగ్గులేక యీయాధమునిఁ జేరుటచాలక తగుదునని నాకు బుద్ధిగఱపఁ జూచెదవా?

దుర్ము—(నవ్వుచు నిరసనభావముతో) ఓరి మతిభ్రంశకా! యిక్కడ నీబెదరింపులకు జడియువారు లేరు. నోరుమూయుము.

గోండు—ఓరీ నీచా! త్రాగుబోతా! నీనాలుక ముక్కలుగ గోసినను పాపమున్నదిరా? (ఉద్రేకమున లేవఁబోయి) హావిధీ! (అని కూలఁబడును.)

ఫకీ—నీవు చాలక్రిమపడక నోరుమూసికొని కూర్చుండుము, లేనియెడల నేను మూయింతును.

దుర్ము—(కునికిపాట్లుపడుచు) అయ్యో! నాకు నిద్రవచ్చుచున్నది. మీరు కొంచెము జాగరూకతతోఁ జూచుచుండుఁడు. (అని నిద్రించును.)

గోండు—అయ్యో! వీరిద్దరు నాకెక్కడదాపురించిరి. ఒకపిశాచము నిదురించినది. కాని రెండవపిశాచము యింకనుమేల్కొనియేయున్నది. అయ్యో! రేపునన్ను వధింతురుకదా? నేనేనాఁడు నెట్టిఘోరపాపమును జేసితినో? కాని యీనాఁడీవిధముగఁ బడరానియిడుములు గుడువవలసివచ్చెఁగా? హా! హా! యింతటికష్టములకు గురియయ్యెఁగదా? నాదేహము. కట్టా యేమిచేయుదును, నేనిప్పుడు యేమియాలోచించిన యేమిలాభము, కేవలమొక వ్యాఘ్రంబువాతంజిక్కి విదారించుమృగంబువిధంబుననున్న దీనావిధంబంతయు? కాలనిర్ణయమునకు కట్టువడకతీరునా? లలాటలిఖితమెట్లున్నదో యట్లేజరగనిమ్ము. ఓజగదీశ్వరా! నీవాడించునాటకమును నాతోఁబరిసమాప్తి జేయుదువా? విషాదాంతమే నీకిష్టమాయెనా? నీలీలల నెవ్వరు తెలియగలరు? (ఫకీరుసమీపించును) ఇదుగో వీఁడుసమీపించుచున్నాఁడు. ఎందులకోగదా?

ఫకి—మాటాడకుము (సమీపించి జేబులోనుండికత్తి దీసి, కరపాదబంధములకోసి యివతలకు తీసికొనివచ్చి చెవిలోనేదియో చెప్పి పంపివేసి రాజపండుకొనుపక్క పోగుచేసి మనిషియాకారములో చేర్చి గుడ్డకప్పివచ్చి) దుర్ముఖా! దుర్ముఖా! (అని లేపును)

దుర్ము—అబ్బా!—ఆఁ—ఆఁ—నాకునిద్రవచ్చుచున్నది. లేవకుము.

ఫకీ—దుర్ముఖా! నాకుశిరోబాధగానున్నది. నేను మేలకువగానుండఁజాలను. నీవుజాగరూకతతో చూచుచుండుము.

దుర్ము—అబ్బా! చంపుచున్నావు. అలాగే (అని విసుపునలేచి కూర్చుండును) అబ్బా! కళ్ళుమూతలుపడుచున్నవి (అనినెమ్మదిగనిద్రించును)

సిద్ధిఖాన్—(లేచి) హారే—హారే—మీహాంతా నిద్రపోతార్, తెల్లవారిపోయింది, జయూర్కే హెల్లీపోవాల. హుటో, హుటో, (అని

దుర్ముఖునిలేపును (దుర్ముఖుఁడు కండ్లునలుపుకొనుచు లేచును) తెల్లవారిపోయింది జయూర్కే జయపురాకీపోవాల.

దుర్ము—ఫకీర్జీ! (అని ఫకీరును తట్టిలేపును.) లెమ్ము. తెల్లవారవచ్చినది. మనము బయలుదేరవలెను.

ఫకీ—(లేచి) సైనికులనుకూడా లేపుము?

దుర్ము—సిద్దీఖాన్! ఆదురదృష్టవంతునికూడ లేపి కాలిబంధనములను విప్పివేయుము.

ఫకీ—సైనికులారా! లెండు లెండు తెల్లవారినది.

సిద్దీఖాన్—(లేచి బట్టకప్పినపరుపును సమీపించి) అరేహుతోరే, హుతోరే, హుతోరే, (కదిపి హుతోరే అరేసువర్, పందీనిద్ర) (విసుగుతో) హుతోరే(అనిముసుఁగునుతీయ పరుపుచుట్ట కాన్పించును. కంగారుతో హారేరాజుకాదు, ఫరుపూరే, హెంతామోషం హెంతామోషం!

ఫకీ—ఏమిటిరా, అది?

సిద్దీ—రాజులేదూ, రాజులేదూ, హెంతామోషం హెంతామోషం!

ఫకీ—రాజులేడా, లేడా, (అనికంగారుతో తిరుగును.)

(అందఱునులేచి కంగారుతో రాజును వెతుకుదురు.)

దుర్ము—(ఆతురతతో) ఆదుర్మార్గుఁడు పాఱిపోయెనా, పాఱిపోయెనా (కంగారుతో తిరిగి ఒకచోటచతికిలఁబడి) అహా! ఎంతమోసము జరిగినది. నోటికిజిక్కిన మృగమును జారవిడచిన శార్దూలముకరణి చేతులారా విడచిపెట్టితినే!

ఫకీరు—(దుర్ముఖుని చెంతకువచ్చి) దుర్ముఖా! ఎంతమోసము

జరిగినదోయీ, నీవుమేల్కొని యుండఁగనే యాతఁడు యెట్లుతప్పించు కొని పోఁగలిగెను?

దుర్ము—నాగ్రహచార మేమోకాని నాకునొంచెము కునుకు పట్టినది, అప్పుడేతప్పించుకొని పాఱిపోయియుండును.

ఫకీ—ఎట్లు పాఱిపోఁగలఁడు, కాళ్లుచేతులకు సంకెళ్లు వేయఁబడి యున్నవే ?

దుర్ము—అదియేనాకును పాలుపోవుటలేదు.

ఫకీ—పరులెవరైనవచ్చి సాహాయ్యము చేసిరేమో?

దుర్ము—ఇంతలో పరులెట్లు రాఁగలిగిరి?

ఫకీ—అదివట్టి పొరపాటు. వచ్చిన రాఁగూడదా! వచ్చుటకెన్ని మార్గములు లేవు?

దుర్ము—అయిన మనమిప్పుడు చేయవలసినదేమి? మనమిప్పు డాతనికై వెతకుదమా?

ఫకీ—మనమిప్పుడు వెతకుటనిష్ఫలము. ప్రస్తుతము జయపురము నకుఁ బోవుటయే సమంజసము.

దుర్ము—నిష్ఫలమా! రాజునువిడచి యెట్లు మానసింహునిమో ము చూడఁగలను. ఎట్లైనను యీరాజునుపట్టి నారాజునకిచ్చినఁగాని నే ను జయపురమునకుఁ బోవుదునా? రాజునుబట్టకుండయూరకవిడతునా? ఓరీ! సైనికులారా! మీరునావెంటరండు. ఫకీర్జీ! మీరుపోయి మానసిం హునకీవార్త యెఱింగింపుఁడు. (అనిసైనికులతో నిష్క్రమించును.)

ఫకీ—అమ్మయ్యా ! ఇప్పటికియ్యది నిర్విఘ్నముగకొనసాగినది. అక్కడ దుర్గావతికూడ బంధవిముక్తురాలయ్యెనా, నాయత్నము సాం గముగఁ గొనసాగినట్లె. నేనుజయపురము చేరులోపుగ నామెయురక్షిం పఁబడఁ గలదు. (యోచనముచేసి) దీనిమూలమున మానసిం

హదుర్ముఖులకు విరోధము పుట్టించెద. పుట్టించి మానసింహదుర్ముఖుల నెడి విషవృక్షముల నిర్మూలము గావించెద. (అని నిష్క్రమించును.)

పంచమాంకము—రెండవరంగము.

స్థలము—చెరసాల

కాలము—ప్రాతఃకాలము.

ప్రవేశము—విచారముతో దుర్గావతి.

దుర్గావతి—కటకటా! నేఁడెట్టిదుర్దినము ప్రాప్తించె. అయ్యో మనోహరా! నేఁడు నాకారణమున నకారణముగా నాదుర్మార్గునిచేతఁ జావనుంటివా? విశేష బాహుబలముండియుఁ గడుంగడు నిర్భాగ్యురా లగు నీమారిమూలమున దేహమువీడనుంటివా? అయ్యో! యేమిచేయు దును. మానసింహా! నీతోనీకిదితగదని బోధించుపుణ్యాత్ముఁ డొకఁ డును గాన్పింపఁడే? ఇప్పుడేదిదిక్కు. (అనిఆలోచించి విచారమున) కట కటా! నాప్రాణనాథుఁడు, నాజీవితేశ్వరుఁడు, నామనోవల్లభుఁడు, ఈ దుష్టులచేఁ జావనుండెనుగదా? అయ్యో! అయ్యో! నానాథుని నేనెట్లు కాపాడుకొనఁగలను. ఓకాత్యాయనీ! నీకును నాపై నిర్దయకలిఁగెనా? నీవైన నాహృదయేశుని రక్షింపుమా? (దుఃఖముతోనిటునటుపరికించి) అయ్యో! తెల్లవారుచున్నది. నేఁడెట్టివార్త నాచెవులఁబడునోకదా! (ఏ డ్చుచు) అయ్యో! దయాస్వరూపుఁడవే! ఈమొగలాయి ప్రభుత్వమును మానసింహాదిమాతృద్రోహులు మతధ్వంసకుల పాలమూర్చెదనని ప్రతినఁబూనిన వాఁడవే? అక్కటకటా! నిరపరాధముగ నిష్కారణ ముగ. భాగ్యవిహీనసగు నామూలమున మానసింహునకుఁజిక్కి ఖండిం పఁబడుచుంటివా? అయ్యో! నాయెదుట నానాథుని ఖండించిన నాతని

వరింతునని తలంచినాఁడట. పాపము. మానవతుల మనోనిశ్చలత్వ మెఱుంగఁడు. నా మనోహరుని, నా ప్రియకాంతుని, నా ప్రాణనాథుని నా కనుల యెదుట కటారిపాలు చేయుచుండఁగాఁ జూచి యోర్చికొనఁగలనా? అసువుల ధరింపఁగలనా? ఆతండు లేని యీ నా ప్రాణము లుండ నేమి? పోండ నేమి? నాథవునికి గలిగిన కష్టములకన్నిటికిని కారణము నేను, నేను, నేను, ఓ కాలపిశాచమా! మ్రింగివేయుము. ఓ పంచభూతములారా! మీ లోనన్నుఁ గలఁపికొనుఁడు.

సీ॥ దేహమా! నేఁటితో దీరెనీ ఋణమెల్ల
మఱియొక్క ప్రాణిని నరగఁ జేరు
హృదయమా! నీయాస లెల్లను నడుగంటె
వేరొక దేహంబు జేరఁబొమ్ము
మోహమా! నీకింత మొండితనం బేల
పరలోకమున నైనఁ బడయఁగలవు
అనురాగమా! కాల మనుకూలముగ లేదు
అనుకూలమగు కాల మరసికొనుము
గీ॥ సౌఖ్యమా! నీకు నాకును జాలదవ్వు
లోకమా! నీవునికపైన నాకు పాడు
ప్రమోదమా! నా మది నుండఁబోకు
ప్రాణమా! యింక నీవునన్ వదలిపొమ్ము.

(ఒలనుండి కత్తిదీసి పొడుచుకొనఁబోవును.)

గోండు—(తురక వేషమున వచ్చి) చేయిపట్టుకొని తగదు, దుర్గావతీ! నీకిట్టి సాహసము తగదు.

దుర్గా—అయ్యో! ఇఁక నేమిగతి? (రోషముతో) తుచ్ఛా! మ్లేచ్ఛా! దూరముగాపొమ్ము. నన్నంటకము, పోకున్న నిన్నీ కరవాలమునకు

మొదట బలినిచ్చి తరువాత నా పనిఁ జూచుకొనియెద. (అని చేయి విదలించుకొని పొడువఁబోవును.)

గోండు—సుదతీ! నేను మ్లేచ్ఛుఁడనుగాను. నేను గోండు నృపతిని. (అని తురక వేషమును దీసివేసి నిజరూపమునుఁ జూపును.)

దుర్గా—(చపున కత్తి క్రింద పారవైచి) ఎన్నాళ్లకు నాథా? నిన్నుఁగంటిని. (అని కౌఁగిలించుకొని) మీకు నేను ఘోరమైన యపచారమొనర్చితిని. నన్ను క్షమింపుఁడు. నా యవజ్ఞత సైరింపుఁడు.

గోండు—ప్రియసీ! పాపము. నీవేమి చేసితివి. ఇప్పుడు మనకు వచ్చిన ప్రమాదమేమియు లేదు. నీచిత్తము స్వస్థపరచికొనుము.

దుర్గా—వైరులమధ్యనున్న మనకు ప్రమాదము లేదందురేమి? మీరెట్లు తప్పించుకొని రాగల్గితిరి?

గోండు—తెల్లవారవచ్చుచున్నది. తెల్లవారులోపుగా మనమూరు దాటి పోవలయును. నీవిట్టి వేషమున నున్న చేటు వాటిల్లఁగలదు. కాన నీవాగదిలోనికిఁ బోయి యీ తురకదుస్తులను ధరించిరమ్ము. (అని తాను తెచ్చిన దుస్తులిచ్చును.) నా సంగతులన్నియు నవతలకుఁ బోయిన తరువాత చెప్పెదను.

దుర్గా—చిత్తము. (అని పుచ్చుకొని లోనికేఁగును)

గోండు—(తన దుస్తులు తాను ధరించికొని)

సీ॥ పరపుష్పశయ్యల పవ్వళించెడు కాంత
పాషాణచయముల పవ్వళించె
మృగమదఘనసార మిళితమా నెమ్మేను
బూదిపూతలతోడఁ బొల్పుమీఱె
అగరుతైలంబుల నలరారు కేశముల్
అట్టిటువీడి జ రాలుచుండె
శిబికావతంసరా జితపదాబ్జంబులు
కర్కశశిలలపై కందియుండె

గీ॥ విమలయానందబాష్పముల్ విడుచుకనులు
వేడికన్నీరు సతతంబు విడుచుచుండె
భాగ్యభోగ్యంబులను గల్గి వరలునింతి
భూరికష్టంబులీవిధి బొందనయ్యె.

అట్టి ఈమె ప్రాణహత్య జేసికొనుటకుకూడ సిద్ధమయ్యెనుగదా? నే నించుక తాళితినేని ప్రమాదము వాటిల్లియుండును. కాని, ఇప్పటికి కష్టములనుండి గట్టెక్కితిమి. తరువాత దేవునిచిత్తము. నా కాఫకీరు చేసిన యుపకారమిది. అతఁ డెవఁడో! ఇట్లుపకారము చేయుటకుఁ గతమేమియో తెలియదయ్యెను. ఆదుర్గాదాసునకును వాఁడును తెలుపఁడాయెను.

దుర్గ—(తురక వేషమున ప్రవేశించి) నాథా! పోవుదమా?

గోండు—సఖీ! పరులెవ్వరును నిన్నీ వేషమున గుర్తింపలేరనుమీ? రమ్మా? పోవుదము. (అని ఇర్వురు నిష్క్రమింతురు.)

పంచమాంకము—౩ వ రంగము.

స్థలము—కాళికాలయప్రాంతము.

కాలము—ఉదయము.

ప్రవేశము—గోండుభూవిభుఁడు. దుర్గావతి.

దుర్గా—నాథా! అనుశర్మ మొందటికండ్లలో దుమ్ముకొట్టెను ఏపనికైనను బ్రాహ్మణులే తగుదురు.

గోండు—చెలీ! అతనితో నెవ్వఁడును పోలఁడు నేనే యాతని నానవాలు పట్టలేనప్పు డన్యులెట్లెఱుంగఁ గలరు?

దుర్గా—నిజముగా నాతనిఋణము వేయిజన్మంబులకైనఁ దీర్పఁ గలమా?

గోండు—సర్వసౌఖ్యములను వదలి యాహారమునకు, నీరమునకు, సేవింపరాని నీచులసేవించి పలుకరాని దుర్భాషలపలికి మెట్టుగరానిగృహంబులమెట్టి యెండయనక వానయనక పలిదుములనొంది మనలను రక్షించె. ఇట్లు రక్షించుట మనలనుండి ప్రత్యుపకారముఁ గోరియా! కాదు.

దుర్గా—అతఁడు "మనలను తెల్లవారుసరికి దేవ్యాలయమునకలసికొనియెద నందువారినాపు"మని దుర్గాదాసుతో చెప్పెనఁట. ఇంకను రాలే దేమికారణమో తెలియదు. బుడ్డవాఁడైనప్పటికిని నానుశర్మకు బాగుగా నుపకరించినాఁడు.

గోండు—ఆవిప్రవతంసుని బోధనయే యాబాలునకిట్టిబుద్ధిచాకచక్యముగలిగించినది. అట్టివారియొద్ద నొకక్షణంబుండిన నెట్టిమందబుద్ధులకుగాని యచిరకాలంబులో సూక్ష్మబుద్ధి గలుగునుగాదె?

దుర్గా—(అటునిటుపరికించి) అదిగో! దుర్గాదాసు పూలఁగోసికొని వచ్చుచున్నాఁడు.

గోండు—పూలకుఁబోయి రెండుగడియలైనఁ గాలేదు. అప్పుడే యెన్నిపూవులను గోసికొని వచ్చుచుండెను.

దుర్గాదాసు—(పూలతోఁ బ్రవేశించును) తండ్రీ! ఇవిగో పుష్పములు.

దుర్గా—కుమారా! మాలికలుగా గ్రుచ్చెద నిటు తెమ్ము?

దుర్గాదా—(పూల నొకయాకులోఁ బోయును. తాను కొన్ని పూలను సరులుగా గ్రుచ్చుచుండును.)

దుర్గా(పూలను దండగా గ్రుచ్చుచుండును.)

గోండు—సఖీ! నేను పూలను బాగుచేసి యందిచ్చెదను. (అని యందిచ్చును.)

సుశర్మ—(ప్రవేశించును.)

దుర్గా—దుర్గాదా-గోండు-(నిలువఁబడి యెదురేగి) విప్రవతంసమా! నమస్కారము (అని నమస్కరింతురు.)

సుశర్మ—దీర్ఘాయుష్యమస్తు. శీఘ్రమేవ వివాహమహోత్సవప్రాప్తిరస్తు.

గోండు—(సుశర్మ చేతులు కట్టుకొని) మహాత్మా! మీ రెన్ని శ్రమలందితిరి? నాయభ్యుదయమునకు కారకులు మీరే?

సీ। వస్త్రరత్నాన్నార్థ । వరదానములచే జ
గతి వాసిఁగంటి మీ । కారణమున
దీనజనావన । దీక్షాపరుఁడనంచు
పేరుఁగాంచితి మీదు । కారణమున
అసమబలపరాక్ర । మాఢ్యుండనని కీర్తి
గడియించినాఁడ మీ । కారణమున
హైందవస్వాతంత్ర్య । సాభిలాషి నటంచు
గణ్యతఁగంటి మీ । కారణమున

గీ। శత్రువర్గంబు నెల్లను । క్షణములోన
సమరతలమందు నిర్జించి । జగతిలోన
నిట్టిసామ్రాజ్యమును నేను । నట్టిచేర్ప
గలిగినాఁడఁగదా! మీదు । కారణమున.

సుశర్మ—నావిధి నేనొనర్చితిని, దీనికింత మీరు నన్ను పొగడఁజెల్లునా? మిమ్ము కష్టములనుండి తప్పించినవాఁడను నేనుగాను. దీనజనరక్షకుఁడైన యాశ్రీమన్నారాయణుఁడు, మనకులదేవతయగు నీకాత్యాయని మనల దొసగులనుండి రక్షించినది.

దుర్గా—
దుర్గాదా— } పూలను గుప్పుచుందురు.
గోండు—

మ. ఘనశస్త్రంబులలో యమాయుధావళులలో నం । గ్రామధుర్యాత్మవీరులో
ధనమాగల్గి స్వకార్యనిర్వహణమే । ధాత్రిస్థలిన్ జేయఁగా
ననువై యుండును గాని వానిదగునా । యంబింతయున్ లేక నీ
పనిసాధించితిరిట్లు నేరుపున వెం । పారంగ విప్రోత్తమా.

సుశర్మ—దీనికేమి? పూజాకాలమతిక్రమించుచున్నది. కావున పోయి దేవీపూజ సేయుదము రండు. బాలకా! నీవు పట్టణములోనికిఁ బోయి మేము వచ్చుచుంటిమని వర్తమానము సేయుము?

దుర్గా—చిత్తము. (అని నిష్క్రమించును.)

(తెర యెత్తఁగా దుర్గాలయము కానిపించును.)

అందఱు—(చేరి యొక దండను తీసికొని దుర్గమెడయందుంచి నమస్కరింతురు.)

సుశర్మ—తల్లీ! కాత్యాయనీ?

చం. అలఘుభుజాబలంబున దు । రాగ్రహచిత్తమునన్ మదాంధులై
యిలను నలంచు రక్కసుల । నెల్లను నాశమునంద జేసి భ
క్తులకగు కష్టముల్ తొలఁగ । ద్రోసెడి తల్లివటంచు నెప్పుడున్
గొలుచుచునుంటి మింక యుముఁ । గూర్మినిఁగావఁగదమ్మ శాంకరీ?

గోండు—ఓజగన్మాతా! శాంకరీ!

మ. దయఁబూర్ణంబుగ నావయిన్ నిలిపి నీ । దాసుండనా నన్ను ని
ర్భయుఁగాఁజేసి సమస్తమైన యిడుముల్ । బాయంగ రక్షించియున్
జయమున్ గల్గఁజేసి యత్నములలో । సంతోషమున్ గల్గఁజే
సి యనన్యాదృశధీబలంబొసఁగితే । శ్రీభైరవీ దేవిరో.

దుర్గా—మహాశక్తిస్వరూపిణీ! కాత్యాయనీ!

శా. ఈవేలోకములన్ సృజింపఁ దయతో ౹ పెంచింపఁ బాలింపఁ బే
గావింపంగ సమర్థురాలవగుచున్ ౹ గాంచున్మహాసౌఖ్యాలీ
లాక్లిష్టాత్మునొనర్తువంచు నిగమ ౹ వ్యాఖ్యోక్తి నే వింటి నీ
ప్రావీణ్యంబును నెన్నఁగాఁదరమె దు ౹ ర్గా భైరవీ మాతరో?

అందఱు—(దుర్గనుకలసి ప్రార్థింతురు.)

(తెఱవ్రాలును.)

పంచమాంకము 4 వ రంగము.

స్థలము—అంతఃపురమందలి చావడి.

కాలము—ఉదయము.

ప్రవేశము—దుర్గాదాసు చందేలునృపుఁడు పద్మరాణి-కూర్చునియుందురు.

పద్మ—కుమారా?—గోండునృపాలు నిమంత్రి సుశర్మరక్షించెనా? ఎట్లురక్షింపఁగల్గెను తండ్రి?

రా-కు—(దుర్గా) అతఁడు ఫకీరనుప్రచ్ఛన్నరూపమున మానసింహునితో చెలిమిఁజేసి ఢిల్లీలోనుండి గోండునృపాలుని జయపురమునకు తెప్పించుచు మార్గమధ్యమునందఱు నిద్రించుచుండగా రాత్రివిడిపించి యాతనికి దుర్ముఖుఁడు వ్రాసినట్లు చెరసాలాధికారికిమ్మని యొక యుత్తరమిచ్చి సాగనంపెను. నేనప్పటికే యాతనిపనుపున రెండుగుఱ్ఱముల నాయత్తపరచియుంటిని. వానిపై మేమిర్వురమెక్కి తెల్లవారకమునుపే జయపురమున వ్రాలితిమి, అంతకమునుపే నేను తెచ్చినపతురకదుస్తుల రెండుజతలలో నొకదానినిధరించి మరియొకదానిని చంగకు

ట్టుకొనిపోయి చెరసాలాధికారి కాయుత్తరమునుజూపి వానియాజ్ఞఁగొని చెరసాలకుఁబోయి యచ్చటి కావలివానిని పంపివేసి నిర్భయముగా దుర్గాదేవిగారిని విడిపించిరి.

చందే—ఆసుశర్మ బుద్ధిబలమెంతయు కొనియాడఁదగినది.

ఉ॥ తొల్లి మహమ్మదీయులు మ ౹ దోద్ధతిచేతఁ బ్రతాపరుద్రును
త్ఫుల్లసరోజనేత్రుఁ గొని ౹ పోవ యుగంధరమంత్రిసత్తముం
డుల్లమునన్మహాగ్రహము ౹ మానివికేపము బాధలందియున్
వల్లభుఁగాచినట్లుగ నృ ౹ పాగ్రణిఁబ్రోచె సుశర్మనేర్పునన్.

అయినవారేరీ? వారిపురమునకుపోయిరా?

రా-కు—లేదు. వారిక్కడకే వచ్చుచున్నారు.

చందే—వారికాలస్యమేలయయ్యెను?

రా-కు—ఈపురమునకు వెలుపలనున్న కాళికాలయమును సమీపించునరికి పూజాకాలమగుటచే మేము పూజఁజేసికొని వత్తుము. నీవుపోయి చందేలునృపాలునకీయ్యది తెల్పుమని నన్ను ముందు పంపినారు,

పద్మ—మాకిట్టి సంతోషవార్త తెచ్చిన నీకేమిబహుమానము చేయఁగలము? అయిన నీరత్నాలహారమును బహుమానముగ నిచ్చుచున్నాను. గైకొనుము. (అని రత్నహారమును బహుమానము నిచ్చును.)

రా-కు—అమ్మా! నేను గోండునృపాలునిచేతరక్షింపఁబడియాతనియింటనే పెరుగుచున్నాను గాన నాగోండునృపాలుఁడు తండ్రి—తండ్రియాజ్ఞ నెఱవేర్చుట పుత్రునకు విధికదా—నావిధి నేనొనర్చితిని, అదియునుఁగాక (చందేలునృపాలునిజూపి) ఈమహాత్ముఁడు నన్ను మృత్యుముఖమునుండి తప్పించినాఁడు. కానీతఁడును నాకు పితృసమానుఁడే నాకీపారితోషికమేల? వలదు.

పద్మ—కుమారా? తలిదండ్రులు ప్రేమతో నొసంగినది స్వీకరించుట పుత్రసద్ధర్మముగా? ఇదిగో చేకొనుము.

రా-కు—అమ్మా! నీమాటకు కట్టుపడితిని (అని చేకొనును)

పద్మ—మాదుర్గను తీసికొని యెవరు వచ్చుచున్నారు?

రా-కు—గోండుప్రభువును సుశర్మయు వచ్చుచున్నారు. తల్లీ! ఆ బ్రాహ్మణునిశక్తి యత్యద్భుతము. వర్ణనాతీతము.

ఉ॥ క్రూరుఁడు మానసింహహాత । కుండటు తేనినిఁ గొంచుఁబోవదు
ర్వారమహోగ్రకోపము ప । రాక్రమముంగలుగంగ నేఁడెనా
భూరమణీశుఁ డెత్తునని । భూరిప్రతిజ్ఞను బూని బుద్ధియున్
నేరుపుమీర సాప్రతిన । నేటికినిమ్మయి నిర్వహించెఁగా॥

నృపకులతిలకా? ఆగోండునృపుఁడనార్యుఁడే యగుఁగాక? ఏమి మేధాశక్తి. ఏమి సుగుణసంపత్తి—ఆహిందూమతాభిమానమేమి? ఆదేశభక్తి, ఆదీనజనావనము మరియొకరికి గల్గుట దుర్లభము.

పద్మ—నాథా! దుర్గావతీ గోండునృపులు పరస్పరము ప్రేమించి వరించి బద్ధానురాగులై యున్నారు. నేఁడే శుభదినంబే యగుట పరిణయంబు చేయుదమా?

చందే—సఖీ! నా కాతఁ డొకయనార్యుఁ డనియే సంశయము. కాని వేరుసంశయము నాకు లేదు.

పద్మ—అభిజాత్యసంపన్నుఁడై దుర్మార్గప్రవర్తకుఁడైన వానికిచ్చుటకంటె నియ్యది మేలుగాదె—

చందే—అట్లయిన నవశ్యము చేసెదను. కూటమియందనురాగమే ప్రధానముగదా? అట్టియనురాగముగలిగిన దాంపత్యము కండ్లారఁగని సంతోషించు భాగ్యమెంతటివారికి గల్గును?

(దుర్గావతి, గోండునృపతి సుశర్మలు ప్రవేశింతురు).

పద్మ—(దుర్గావతిని కౌఁగిలించుకొని) తల్లీ! నిన్ను మరలఁజూడఁగంటిని. (అని దుఃఖించును.)

చందే—విప్రసత్తమా! నమస్కారము (అని నమస్కరించును)

సుశర్మ—మనోవాంఛాఫలసిద్ధిరస్తు.

చందే—

సీ॥ క్రూరాత్ముఁడైన యా । భైరవుఁడటు మమ్ము
బాధించుతరిని కా । పాడినావు
వరదయాపరుఁడవై । బాలునిమృత్యుము
ఖంబునను౦డి వే । కాచినావు
మాయచేఁగొనిపోవ । మానసింహునిమాయ
జేసిమీ తేసి ర । క్షించినావు
చెఱసాలలోఁ జిక్కి । చింతించుదుర్గను
విడిపించినుతభిక్ష । పెట్టినావు
సర్వసౌఖ్యములను మది । సరకుఁగొనక
దీనజనరక్షణంబను । దీక్షఁబూని
హైందవప్రజాస్వాతంత్ర్య । పావనినిల్పు
శక్తిధారనుబోయు నీ । సమముగలదె.

సుశర్మ—మనమేమిచేయఁగలము? దైవసంకల్పమట్లున్నది.

చందే—గోండుసార్వభౌమా! నాకుమార్తెకొఱకై మీరుసుమిగుల కష్టములందితిరిగదా? మీయుపకారవిశేషంబుననే కదా? మేమందఱమిట్లు కూడఁగల్గితిమి—మీయవ్యాజకరుణాతిరేకమునఁగదా? లోకులకెల్ల నానందము ప్రభవిల్లె. మీసత్యదీక్షయే మిమ్ము సమస్తదోషంబుల నుండి రక్షించినది. మీమతాభిమానమే మీకు చేదోడై సహాయమొనర్చినది. మీస్వాతంత్ర్యాభిలాషయే మిమ్ము బంధవిముక్తునిఁ జేసి

నది. మాజీవములనిల్పితిరి. మీయుపకారబుద్ధి నేమని కొనియాడుదును? దీనికి మేమేమి ప్రత్యుపకారము చేయఁగలము?

అయినను యథాశక్తి నాకుమార్తె నిచ్చుచున్నాను. గైకొనుము—సేవకా! సేవకా!

సేవకుఁడు—(ప్రవేశించి) చిత్తము. ఏమిసెలవు.

చండే—నీవు సత్వరముగఁబోయి మనపురోహితునిఁ గొనిరమ్ము.

సేవకు—చిత్తము.

(అనినిష్క్రమించి పురోహితునితోఁ బ్రవేశించును)

చండే—(గోండురాజునకు దుర్గకును చెరియొకపూలదండ నిచ్చి ఒకరిమెడలో నొకరిచే వేయించుచు) దుర్గావతిచేయి గోండురాజుచేతిలో వేయించి) దీర్ఘాయుష్యమస్తు.

అందఱు—తథాస్తు.

సుశర్మ—బహుపుత్రధనకనకవస్తువాహనసిద్ధిరస్తు.

అందఱు—తథాస్తు.

సుశర్మ—అయ్యా! మనమందఱమొక్కసారి మంగళగానము గావింతము!

భరతవాక్యము.

సీ॥ పరిపాలకులువారి ప్రజలబిడ్డలఁబోల్చి
సదయత ప్రోవఁ బ్రజాళి చెదరుగాత
పెద్దపన్నులవేసి బీదలనెల్లర
నదయులై నలుపకుం డెదరుగాత
ప్రజలయిడుమలెల్ల బహుశ్రద్ధఁ దోఁగాంచి
కడిసికష్టములమాన్పెదరుగాత
స్త్రీజనంబెల్లను చిక్కులు లేకుండ
ముదమునందుచు మెలంగెదరుగాత

గీ॥ ఆత్మనికహిందువులునుమహమ్మదీయు
లవిధంబులైన విరోధభావములను
లేక స్నేహభావములఁ బ్రబలింతురుగాత
ధరణి పాడిపంటలుగల్గి వరలుగాత.

సమాప్తము.

END OF TITLE